Pubilshed from Kakinada
PRGI NO : APTEL/25/A1471

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 277 Issue No :277 | శనివారం Saturday | నవంబర్ 22, 2025 22 November 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



సంజీవని ప్రాజెక్టు పేదల సంజీవిని


## ఇది దేశానికే ఓ దిక్సూచి

- 2026 ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి వచ్చేలా కార్యాచరణ
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలతో ప్రజలకు ప్రయోజనం...త్వరగా అందుబాటులోకి తేవాలి
- వైద్య కళాశాలలు పూర్తయితే గ్రామీణ ప్రాంతాలకూ ఆధునిక వైద్యం
- వైద్యారోగ్యశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

2 పేజీలో..

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:** మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిన చేపడుతున్నా... పర్యవేక్షణ, అజమాయిషీ మాత్రం ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు.

# శభాష్ శీనా నాయక్



- అమ్మ వారి నిజమైన సేవకుడు మీరే..
- అమ్మ ప్రతిష్ఠ కు ఆటంకాలు లేకుండా చూస్తున్నారు
- ఆడవారి కి అండ దండా అవుతున్నారు..
- తప్పు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవడం సూపర్
- ఆలయ పవిత్రతకు కొండంత అండవై..
- అందుకొంటున్నారు అమ్మవారి ఆశీస్సులు..
- కనక దుర్గమ్మ శీనా నాయక్ కు సంపూర్ణ ఆరోగ్యానివ్వమ్మా...

(రామమోహన్ రెడ్డి)

పరమం పవిత్రం ఆ కనక దుర్గమ్మ ఆలయం.నవ్యాంధ్రప్రదేశ్ లో తిరుమల తరువాత అతిపెద్ద ఆలయంగా శక్తి పీఠాలలో ఒకటైన శ్రీ కనక దుర్గమ్మ ఆలయం ఒకటి. అసలు కనకదుర్గమ్మ ఇంద్రకీలాద్రిపై ఉండటంతో తోనే బెజవాడ అనే పేరు రావడం అనేది వేదాలలో చెప్పబడుతుంది.అంతటి పవిత్రమైన అమ్మవారి ఆలయ అభివృద్ధి పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తో ఉన్నారు.అలాగే ఆలయ ప్రతిష్ట ఎక్కడా దెబ్బతినకుండా ఎన్నో పటిష్ఠ చర్యలు చేపట్టడం కూడా జరిగింది. జరుగుతూ ఉంది.



గతంలో పనిచేసిన ఆలయ ఈవో లలో చాలా వరకు ఏదో ఒక అపవాదు మూటగట్టుకుని వెలి పోయే వారు కూటమి ప్రభుత్వం లో ఆలయ ఈవో గా బాధ్యతలు స్వీకరించిన శీనా నాయక్ అన్నవారి సేవలో నిరంతరం ఉంటూ ఆలయ ధర్మ పరిరక్షణ లో అనునిత్యం అకుంఠిత దీక్ష ఆత్యంత పవిత్రతతో ఉన్నారు.ఏ ఉత్సవాలు జరిగిన ఎలాంటి లోటుపాట్లులేకుండా విమర్శలకు తావివ్వకుండా ఎక్కడ ఏ చిన్న పొరపాటు తప్పిదాలు జరిగినా తక్షణ స్పందిస్తూ కఠినంగా ఉంటున్నారు. అందుకె ఆలయ పవిత్ర ఉత్సవాలలో అపవిత్రమైన పనులు చేయబోయి అమ్మవారి కి స్వరూపమైన తోటి మహిళా సిబ్బంది తో అమర్యాదగా ప్రవర్తించబోయి అటెండెన్సు రిజిస్ట్రర్ విషయంలో అవకతవకలు కు పాల్పడి అమ్మ ఆలయానికి చెడ్డ పేరు తెచ్చే కార్యక్రమం చేసిన వారిపై చర్యలు తీసుకోవడం పట్ల అమ్మ ఆశీస్సులతో ఆలయ ఈవో శీనా నాయక్ ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని అమ్మ వారి భజేతులు6,ఆలయ సిబ్బంది లో కొందరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాభూమి ఏఫెక్ట్

## సెక్యూరిటీ సిబ్బంది తొలగింపు

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి :

శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం లో ఏజెల్ సెక్యూరిటీ ఏజెన్సీ తరపున విధులు నిర్వర్తిస్తున్న నలుగురు సెక్యూరిటీ సిబ్బందిని విధులు నుండి తొలగించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె. శీనానాయక్ తెలిపారు.ఏజెల్ సెక్యూరిటీ సంస్థ సెక్యూరిటీ ఆఫీసర్ ఎ.సాయికుమార్, సెక్యూరిటీ సూపర్వైజర్స్ రాజేష్ నాయక్, శ్రీధర్, రమేష్ నాయక్ లను దేవస్థానం విధులు నుండి తొలగించాలని సెక్యూరిటీ ఏజెన్సీ,దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లను ఈవో ఆదేశించారు. శుక్రవారం ఏజెల్ సెక్యూరిటీ ప్రతినిధులు దేవస్థానం ఈవోని కలసి,ఈ నలుగురు సెక్యూరిటీ సిబ్బంది దేవస్థానం భద్రతాచర్యల్లో నిర్లక్ష్యం వహిస్తూ, వారి మధ్యగల వ్యక్తిగత విబేధాలతో సెక్యూరిటీ సంస్థకు చెడ్డ పేరు తీసుకువస్తున్నారనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

- మిగతా 2లో..

## గుడిసె లేని రాష్ట్రంగా మారాలి

### కూడు గూడు కల్పనే కూటమి లక్ష్యం


- వచ్చే ఉగాదికి 5 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు
- ఇళ్ల లబ్ధిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి
- గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిచిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులు వచ్చేలా కేంద్రంతో సంప్రదించండి
- టిడ్కో, గృహనిర్మాణ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ఈ రాష్ట్రం గుడిసెలేని రాష్ట్రం గా రూపురేఖలు మారిపోవాలని ప్రతి పేదవాడికి కూడు గూడు కల్పనే కూటమి ప్రభుత్వ లక్షమని ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లను పూర్తి చేసి... సామూహిక గృహప్రవేశాలు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు...రానున్న మూడేళ్లలోనూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. రానున్న మూడేళ్ల కాలంలో 17 లక్షలకుపైగా ఇళ్లను నిర్మించేలా కార్యాచరణ చేపట్టాలని టిడ్కో గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఇకపై ప్రతి మూడు నెలలకోసారి లక్ష్యానికి అనుగుణంగా సామూహిక గృహప్రవేశాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టిడ్కో, గృహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."హసింగ్ ఫర్ ఆల్ అంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఈ హామీని నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించాం.

2 పేజీలో..





సీఎం చంద్రబాబుకు

## వైఎస్ జగన్ లేఖ

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** సిఎం చంద్రబాబుకు మాజీ సిఎం వైఎస్ జగన్ తొమ్మిది పేజీలతో కూడిన లేఖ రాశారు. కృష్ణా జలాల పరిరక్షణలో కూటమి ప్రభుత్వ వైఫల్యాన్ని జగన్ తన లేఖలో ఎత్తిచూపారు.

'రాయలసీమ ప్రాజెక్టులపై టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. 1996లో చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అల్మట్టి ప్రాజెక్టు ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు ప్రారంభమయ్యాయి.

2 లో

## రెండేళ్లలో డోలీ రహిత గ్రామాలు

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :రెండేళ్లలో డోలీ రహిత గ్రామాలు టార్గెట్‌గా పెట్టుకున్నాం.. పార్వతీపురం మన్యం జిల్లాలో రహదారులు లేని గ్రామాలు పూర్తిగా తొలగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. నేడు మన్యం జిల్లాలో కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

- మిగతా 2లో..





రాష్ట్రం చల్లగా ఉండటమే చంద్రుడి

## ధ్యేయం..

### అందుకే అపరభగీరథుడయ్యాడు..

- మీ అందరి ఆశీస్సులు అందిస్తే అంతా సస్యశ్యామలం
- కరువు రహిత రాష్ట్రమే సీఎం చంద్రబాబు లక్ష్యం
- కృష్ణా జలాలు తెచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారు
- కుప్పానికి పరిశ్రమల రాకతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి
- ఉపాధి పొందడం కాదు..ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలి
- 3వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి

2 పేజీలో..





ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం:

రాష్ట్రం చల్లగా చక్కని పాడి పంటల తో ఉండాలని అందరి చంద్రుడు అపర భగీరథుడు అయ్యాడని మీ అందరి చల్లని ఆశీస్సులు ఉంటే ఆయన అన్నపూర్ణ రాష్ట్రం గా మార్చి ఆంధ్రప్రదేశ్ ను కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు.



# సంపాదకీయం

## నక్సల్స్ ఏరివేతే కాదు..గిరిజనుల అభివృద్ధి ముఖ్యం !



కార్పొరేట్ల కన్ను అటవీ ప్రాంతాలపైన, కొండల కింద ఉన్న గనుల పైన పడటంతో గిరిజనులను అక్కడి నుండి వెళ్లగొట్టడానికి వివిధ పేర్లతో కుట్రలు జరుగుతున్నాయన్నది లెఫ్ట్ పార్టీల వాదనగా ఉంది. ఇది ఎంత వరకు నిజయమో తెలియాలి. ఇదే నిజమైతే దీనికి ప్రజాస్వామ్య పద్ధతిలో లెఫ్ట్ నేతలు కూడా పోరాటం చేపట్టాలి. ప్రజలను సమీకరించాలి. అడవులను నాశనం చేసేవారు ఎంతటి వారైనా నిలదీయాల్సిందే. అటవీ హక్కులను తిరస్కరిస్తున్నట్లుగా గుర్తిస్తే అం దుకు ప్రజా ఉద్యమాలను నిర్వహించాలి. గిరి జనులతో నామమాత్రంగా కూడా చర్చించకుం డానే పలు ప్రాజెక్టులను వారి నివాస ప్రాంతాల్లో చేపడుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. చట్ట ప్రకారం తప్పనిసరైన గ్రామసభలనుసైతం దాట వేస్తున్నారు. ఈ తరహా సర్కారీ దమనకాండపై అసంతృప్తిని, నిరసనను వ్యక్తం చేయడానికి కూడా అవకాశం ఇవ్వకుండా ఉక్కుపాదం మోపుతున్నారని అంటున్నారు. లెఫ్ట్ పార్టీలకు ఉద్యమాలు, పోరాటాలు కొత్త కాదు. ఇవే నిజమైతే ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగానే తీవ్ర నిర్బంధ చర్యల ద్వారా మావోయిస్టులపై పై చేయి సాధించవచ్చు. కానీ, అణచివేతకు గురవుతున్న ప్రజానీకపు జీవన పరిస్థితుల్లో మార్పు రాకుంటే వారిలోని అసంతృప్తి మరోరూపం తీసుకోవచ్చు. ఇది ఒక సామాజిక ఆర్థిక సమస్య. క్షేత్రస్థాయిలో అసమానతలు రూపుమాపడమే దీనికి పరిష్కారం కావాలి. అలాగే గిరిజనులను పాలనలో భాగస్వాములను చేయాలి. వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో నిర్ణయాధికారం వారిదే కావాలి. విద్య, వైద్య సౌకర్యాలతో పాటు, ఉపాధిని పెద్ద ఎత్తున కల్పించాలి. దీంతో అడవుల్లో అన్నల అవసరం రాకపోవచ్చు. మావోయిస్టుల పేరుతోనో, వారి సానుభూతిపరుల పేరుతోనో గిరిజనులపై పోలీసుల వేధింపులను, నిర్బంధాన్ని తక్షణం నిలిపివేయాలి. ఇకపోత నక్సల్స్ ఏరివేత వెనక ఇదే పరమార్థం అని అంటున్నారు. నక్సల్స్ ఏరివేతతో అటవీ సంపద వినాశనాన్ని ముడిపెట్టరాదు. ఇవి రెండు కూడా వేర్వేరు అంశాలు. అందువల్ల మావోయిస్టులు ఏరివేతను అడవుల సంరక్షణతో పోల్చరాదు. అడవులను కార్పోరేట్లకు కట్టిపెడుతున్నారని ఖచ్చితమైన సమచారం ఉంటే ఎవ్వరైనా పోరాడవచ్చు. ఇకపోతే లొంగిపోవడానికి వచ్చిన నక్సల్స్ నేత హిడ్మాను, ఆన భార్య, ఇతర అనుచరులను మట్టుపెట్టారని, క్రెడిట్ దక్కించు కోవడానికే పోలీసులు ఈ పనిచేశారని వస్తున్న వార్తలపై పోలీసులే నిజాలు వెల్లడిస్తారని అనుకుంటే పోరపాటే. ఎందుకంటే ఖాకీ దుస్తులు వేసుకున్న తరవాత వారికి మానవత్వం అన్నది ఉండదు. నక్సలైట్ ఉద్యమంలో ఎందరో పోలీసులు అసువులు బాసారు. ఎందరో క్రూరంగా హత్యకు గురయ్యారు. మందు పాతరలకు బలయ్యారు. ఇవన్నీ వారు తప్పకుం డా పరిగణలోకి తీసుకుంటారు. దీనికితోడు ప్రభుత్వం వారికి టార్గెట్లు విధించింది. అందువల్ల చిక్కిన అవకాశాన్ని వదులుకోరు. అందులోనూ నక్సల్స్ విషయంలో అస్సలు ఉండదు. మనం ఇక్కడ రెండు వైపులా ఆలోచన చేయాలి. నక్సల్స్ కూడా తమ ఉద్యమంలో కిరాతకంగా వ్యవహరించారు. చంపడంలో ఆరితేరారు. ఖతం చేయడమే వారి ఉద్యమంగా సాగింది. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. మొత్తంగా నక్సల్స్ ఉద్యమంలో రెండువైపులా ప్రాణనష్టం జరిగింది. అమాయకులను ఎందరినో వారు పొట్టన పెట్టుకున్నారు. నేతలను బలితీసుకున్నారు. దీంతో వారు సాధించిందేమీ లేకపోగా, ఉద్యమం వల్ల దేశానికి తీవ్ర నష్టమే జరిగింది. అందుకే హిడ్మా లొంగిపోవడానికి వచ్చినా పట్టుకుని కాల్చేశారని అంటున్నారు. పోలీసులు అవకాశం కోసం చూస్తారు. అదను చూసి దెబ్బ తీస్తారు. ఇదంతా ఎలా ఉన్నా ఇరువైపులా హింస సరికాదు. నక్సల్స్ కూడా ప్రజల పక్షాన పోరాడడం మాని కేవలం అడవుల్లోనే ఉంటూ హింసాత్మక ఘటనలతో భీతావాహ పరిస్థితుల ను సృష్టించారు. నిజంగానే ఇప్పటికైనా నక్సల్స్ ఉంటే వారంతా జనజీవన స్రవంతిలోకి రావాలి. ప్రజల పక్షాన సమస్యలపై పోరాడాలి. ఇకపోతే అసలు ఆపరేషన్ కగార్ చేపట్టిందే హిడ్మా కోస మని, ఆయన కోసం డెడ్‌లైన్ కూడా పెట్టారని, ఆ గడువులోపలే పనిపూర్తయిందని మీడియాలో వస్తున్న కథనాలను చూస్తూనే ఉన్నాం. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా పదేపదే మార్చి అంటూ టార్గెట్ పెడుతూనే ఉన్నారు. అందుకే తాజా రెండు ఎన్‌కౌంటర్లతో ఏం జరిగిందో అర్థం చేసుకోవచ్చు. భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా జరిగే పోలీసు కనుసన్నల్లో జరిగే ఈ తరహా సంఘటనలు ఎంతమాత్రం సమర్థనీయం కాదని కొందరు అంటున్నారు. నక్స్‌కు మద్దతుగా నిలిచిన వారికి ఇది మారణహోమంగానే ఉంటుంది. అదే సందర్భంలో రాజకీయ నేతలను, పోలీసులను నక్సల్స్ అత్యంత కిరాతకంగా హత్య చేసిన పలు సందర్భాల్లో ఇప్పుడు విమర్శలు చేస్తున్నవారు ఏనాడూ స్పందించలేదు. నక్సల్స్‌కు భయపడి వీరంతా మిన్నకున్నారు. నిజానికి ఇటువంటి అప్రజాస్వామిక, హింసాత్మక విధానాలను ఎవరు అవలంబించినా ఖండించాల్సిందే. ఇకపోతే మరో నక్సల్ నాయకుడు తిప్పిరి తిరుపతి పోలీసుల అదుపులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే నిజమైతే పోలీసులు అదుపులోకి తీసుకున్న వారందరినీ తక్షణం న్యాయస్థానాల ముందు హాజరుపర్చాలి. ఇకపోతే రెండు రోజులుగా రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా జరుగుతున్న మావోయిస్టుల ఎన్‌కౌంటర్లు, అరెస్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక కుదుపు కుదిపాయి. ఎందుకంటే ఇటీవలి కాలంలో ఏపిలో నక్సల్స్‌ఉన్న జాడలేదు. అందుకే ఈ ఎన్‌కౌంటర్లపై సహజంగానే అనుమానాలు రవాడం సహజం. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన పోలీసు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా, ఆయన భార్య రాజక్కతో సహా ఆరుగురు మరణించారు. ఈ సంఘటన రేపిన కలకలం చల్లారకముందే, 24 గంటలలోపే బుధవారం ఉదయం దాదాపు అదే ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో ఏడుగురు మావో యిస్టులు ప్రాణాలు నేలకొరిగారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వమే మావోయిస్టుల నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయుధాలతో సహా బేషరతుగా లొంగిపోవడం తప్ప మరో మార్గంలేదని సాక్షాత్తు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పదేపదే ప్రకటించారు. ఆ హెచ్చరికల నేపథ్యంలోనే ఇవన్నీ సాగుతున్నాయని భావించాల్సిందే. ఆపరేషన్ కగార్ చేపట్టినతరువాత అంతా అయిపోయిం దనుకుంటే పొరపాటు. అక్కడ నివసిస్తున్న గిరిజనుల సమస్యలు పరిష్కరించకుండా ముందుకు సాగితే పరిస్థితుల్లో మార్పు రాదని ప్రభుత్వాలు గుర్తించాలి.

### ప్రజాభూమి ఏపెక్ట్

## 'సెక్యూరిటీ సిబ్బంది తొలగింపు '

ఎవరి వ్యక్తిగత వ్యవహారాలకు దేవస్థానంలో తావు లేదని, భక్తుల భద్రత, దేవస్థానం ప్రతిష్టకు నష్టం కలిగే చర్యలను ఉపేక్షించేది లేదని ఈవో స్పష్టం చేశారు. తొలగించిన వీరి స్థానంలో తక్షణమే వేరొక సిబ్బందిని సెక్యూరిటీ ఏజెన్సీ నుండి ఏర్పాటు చేయాలని ఈవో ఆదేశించారు. దేవస్థానంలో గల ప్రవేట్ సెక్యూరిటీ వ్యవస్థను పర్యవేక్షణ కొరకు దేవస్థానం తరపున టెంపుల్ సెక్యూరిటీఆఫీసర్ ఏర్పాటు ఆవశ్యకత గురించి ధర్మకర్తల మండలి చైర్మన్, దేవదాయశాఖ కమిషనర్ వార్ల దృష్టిలోకి తీసుకువెళ్తామని ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు.

# సంజీవని ప్రాజెక్టు పేదల సంజీవిని

# ఇది దేశానికే ఓ దిక్సూచి


మొదటి పేజీ తరువాయి

వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా మెడికల్ కాలేజీల నిర్మాణం, కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్శల్ హెల్త్ స్కీంపై అధికారులతో సమీక్షించారు. పీపీపీ కింద తొలి విడతలో చేపట్టనున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రక్రియ ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో భాగంగా నాలుగు దశలు దాటామని..వచ్చే నెలాఖరు నాటికి టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు. మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పీపీపీ విధానంలో చేపడుతున్న వైద్య కళాశాలల ద్వారా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే అందే ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలకూ అందుతాయని సీఎం అన్నారు. ప్రజలకు, విద్యార్థులకు అంతిమంగా మొత్తం సమాజానికి ఈ మెడికల్ కాలేజీలతో ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఒక్కో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 50 ఎకరాలు కేటాయించాం. ఈ 50 ఎకరాల్లో 25 ఎకరాలు మెడికల్ కాలేజీ, ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలి. మిగిలిన 25 ఎకరాల్లో నర్సింగ్, పారామెడికల్, డెంటల్ లాంటి ఆయుర్వేద, వెల్ నెస్ సెంటర్, యోగా కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి ఇంటిగ్రేట్ చేయాలి. ఆస్పత్రుల్లో 70 శాతం మేర పడకలు పేదలకు ఉచితంగా కేటాయిస్తున్నాం. అలాగే వైద్య సేవలు కూడా ఉచితంగానే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వివిధ మోడళ్లల్లో నిర్వహిస్తున్న ఆస్పత్రులు ఉన్నాయి. వాటిని ఆధ్యయనం చేయండి. రోగుల మెరుగైన, నాణ్యమైన సేవలు సులభంగా అందాలి. ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ఈ వైద్య కళాశాలలు పనిచేసేలా చూడాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ చేస్తున్న ఆస్పత్రులకు రేటింగ్ ఇవ్వాలి. నీతి ఆయోగ్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగానే ప్రమాణాలు, నిబంధనలు ఉండాలి". అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**దేశానికే దిక్సూచి సంజీవని ప్రాజెక్టు :** కుప్పంలో పైలట్ గా అమలు చేస్తున్న డిజినెర్వ్ సెంటర్ సంజీవని ప్రాజెక్టు రాష్ట్రానికి ఓ గేమ్ చేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగంలో దేశం మొత్తానికి ఓ దిక్సూచిగా ఈ ప్రాజెక్టు నిలిచే అవకాశం ఉంటుందని అన్నారు. డిజిటల్ హెల్త్ రికార్డులను ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. ప్రస్తుతం కుప్పంలో పైలట్ గా చేస్తున్న సంజీవని ద్వారా 3.38 లక్షల మందికి సంబంధించిన ఆరోగ్య వివరాలను సేకరించాలని సూచించారు. కుప్పంలో రిజిస్టర్ అయిన ప్రజలకు పరీక్షలు నిర్వహించి వ్యాధుల ప్రొఫైల్స్ ను సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి డిజిట్ హెల్త్ రికార్డులు సిద్ధం చేశామని తెలిపారు. 49 వేల మంది రోగులకు సంబంధించిన డేటాను సేకరించామని అధికారులు తెలిపారు. బ్లడ్ ప్రొఫైల్, అనీమియా, కార్డియాక్ ప్రొఫైల్, కిడ్నీ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్, డయాబెటీస్ లాంటి వాటిని గుర్తించి డేటా రూపొందించామని వివరించారు. 2026 జనవరి 1 తేదీ నుంచి చిత్తూరు జిల్లా మొత్తానికి ఈ సంజీవని ప్రాజెక్టును ప్రారంభించనున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రానికి కూడా ఈ ప్రాజెక్టును విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సంజీవిని ప్రాజెక్టు సమర్థంగా అమలుచేస్తే వైద్యారోగ్యంలో ప్రభుత్వం చేసే వ్యయం గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని అన్నారు. టాటా- బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి పనిచేస్తున్న ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శం కావాలని సీఎం ఆకాంక్షించారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రత్యేకంగా నేచురోపతి ఆస్పత్రితో పాటు యోగా కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**ప్రజారోగ్యంలో ప్రివెంటివ్, క్యురేటివ్ విధానం :** రాష్ట్రప్రభుత్వం అమలు చేయనున్న యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్సు విధానాన్ని 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 12 లక్షల క్లెయిమ్ లు ఆస్పత్రుల నుంచి ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టుకు వస్తున్నాయని తద్వారా ఒక నెలకు రూ.330 కోట్ల వ్యయం చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో .. ఏ వ్యాధికి ఎంత వ్యయం చేస్తున్నామో విశ్లేషించాలని సిఎం సూచించారు. ప్రత్యేకించి ప్రజారోగ్యంలో ప్రివెంటివ్ , క్యురేటివ్ విధానం ద్వారా వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వం చేస్తున్న వ్యయంతో పాటు ప్రజల వ్యక్తిగత వ్యయం కూడా తగ్గేలా చూడాలని స్పష్టం చేశారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించేందుకు ఓ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ముఖ్యమంత్రి వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షకు వీడియో కాన్ఫరెన్సు ద్వారా వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరయ్యారు. సమీక్ష లో వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సౌరబ్ గౌర్, వీరపాండియన్ తదితరులు పాల్గొన్నారు

# గుడిసె లేని రాష్ట్రంగా మారాలి



ఇది ఇక్కడితో ఆగకూడదు... మరింత వేగంగా వెళ్లాలి. ఇప్పటి నుంచే లక్ష్యాలు పెట్టుకుని హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని 2029 జనవరి నాటికి పూర్తి చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారుగా 20 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందులో ఇప్పటికే 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తై గృహప్రవేశాలు చేసుకున్నాం. ఇక మిగిలిన 17 లక్షల ఇళ్లు వచ్చే మూడేళ్లల్లో పూర్తి అవ్వాలి. ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం చేపట్టాలి. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. హౌసింగ్ ఫర్ ఆల్ అనే కార్యక్రమాన్ని ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి ఉద్యోగులు అందరూ బాధ్యతగా తీసుకోవాలి. త్వరలో టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఉద్యోగులందరితోనూ సమీక్ష చేస్తాను" అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ప్రజల తృప్తి చెందితేనే నాకు సంతృప్తి**

"ప్రభుత్వం నెరవేర్చాల్సిన హామీ హౌసింగ్ ఫర్ ఆల్. ఈ కార్యక్రమం అమలులో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు... జాప్యం చేయకూడదు. ప్రస్తుతం గుర్తించిన లబ్దిదారులే కాకుండా...ఇంకా అర్హులైన వారిని గుర్తించి లబ్దిదారుల జాబితాలో చేర్చేందుకు సర్వే చేస్తున్నాం. ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలి. అర్హులైన లబ్దిదారుల జాబితా సిద్ధం చేయాలి.. ఇలా రూపొందించిన జాబితాను గ్రామాల వారీగా ప్రదర్శించాలి. ప్రజలు తృప్తి చెందితేనే నాకు సంతృప్తి. గృహ నిర్మాణాల్లో భాగంగా ఎవరైనా స్థలం కావాలని అడిగితే స్థలం ఇవ్వండి. అలాగే తమకు స్థలాలు ఉన్నాయని లబ్దిదారులు చెబితే... వాళ్లకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి అప్డేట్ ఆన్ లైన్లో ఉండేలా చూడాలి. ఇక ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించే విధంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టేలా చూడాలి. పీఎంఏవై 1.0 హౌసింగ్ స్కీములోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీవీటీజీ వంటి సామాజిక వర్గాలకు అదనంగా చెల్లిపులు జరుపుతున్నాం. ఇప్పుడు ముస్లిం మైనార్టీలకూ అదనంగా రూ. 50 వేలు చెల్లిస్తాం. దీని కోసం 18 వేల ముస్లిం మైనార్టీల లబ్దిదారులకు రూ.90 కోట్లు అవసరమవుతాయి. మనం ఆయా వర్గాలకు చేకూరుస్తోన్న అదనపు సాయాన్ని వారికి వివరించాలి" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**నరేగా తరహాలో...**"గత ప్రభుత్వ కక్ష సాధింపులో భాగంగా 2014-2019 మధ్య చేపట్టిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించిన కొందరు లబ్దిదారులకు బిల్లులు రాకుండా చేసింది. దీని వల్ల రూ.920 కోట్ల మేర బిల్లులు పెండింగులో పడ్డాయి. ఈ బిల్లులను మళ్లీ రప్పించేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపండి. ఆ బిల్లుల్ని గత ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకుందో వివరించండి. 2014-19 మధ్య కాలంలో జరిగిన నరేగా పనులకు సంబంధించిన బిల్లులను గత ప్రభుత్వం ఇదే తరహాలో ఆపేసింది. అయితే ఆ బిల్లులను మళ్లీ స్ట్రీమ్ లైనులో పెట్టి బిల్లుల వచ్చేలా చేశాం. అదే తరహాలో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించి పెండింగు బిల్లులను రప్పించేలా కృషి చేయండి" అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో 2014-19 మధ్య 8 లక్షల గృహాలు, 2019-24 మధ్య 5.80 లక్షల ఇళ్లను నాటి ప్రభుత్వం నిర్మించినట్టు అధికారులు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారధి, టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మామిడి రైతులను కూటమి ప్రభుత్వం మోసం చేసింది: రోజా

- కూటమి ప్రభుత్వం, మోసం కవల పిల్లలని ఎద్దేవా చేసిన రోజా
- మామిడి రైతులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపణ
- ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన రూ.360 కోట్లను ఇప్పించడంలో సర్కారు విఫలమైందని మండిపాటు



కూటమి ప్రభుత్వం, మోసం రెండూ కవల పిల్లల్లా మారిపోయాయని, అన్నం పెట్టే రైతులను చంద్రబాబు సర్కారు దారుణంగా మోసం చేస్తోందని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శించారు. మామిడి రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, దీనివల్ల సుమారు 45 వేల మంది రైతులు రూ.180 కోట్లు నష్టపోయారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మామిడి రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మాజీ సీఎం జగన్ వారిని ఆదుకునేందుకు పర్యటనకు సిద్ధమయ్యారని రోజా గుర్తుచేశారు. దీంతో భయపడిన కూటమి ప్రభుత్వం, హడావుడిగా 4.50 లక్షల టన్నుల తోతాపురి మామిడిని ఫ్యాక్టరీలకు తరలించిందని పేర్కొన్నారు. అప్పుడు కిలో మామిడికి ప్రభుత్వం రూ.4, ఫ్యాక్టరీలు రూ.8 కలిపి మొత్తం రూ.12 చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

నెలలు గడిచాక, రైతు సంఘాలు ఆందోళన చేయడంతో ప్రభుత్వం తన వాటా రూ.180 కోట్లు విడుదల చేసిందని, కానీ ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన రూ.360 కోట్లు మాత్రం ఇప్పటికీ చెల్లించలేదని రోజా విమర్శించారు. పైగా, ఫ్యాక్టరీ యాజమాన్యాలు హామీ ఇచ్చినట్లు కిలోకు రూ.8 బదులుగా, కేవలం రూ.3 నుంచి రూ.4 మాత్రమే చెల్లిస్తున్నాయని రైతులు తన వద్ద ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, ఫ్యాక్టరీల నుంచి రైతులకు కిలోకు రూ.8 చొప్పున రావాల్సిన రూ.360 కోట్లను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. రైతుల న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని రోజా స్పష్టం చేశారు.

## సీఎం చంద్రబాబుకు వైఎస్ జగన్ లేఖ

ఆ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపక్షాలు, రైతులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు వలన ఏపీ హక్కులకు ముప్పు ఏర్పడుతుంది. దీనిపై అప్పట్లో ఎన్ని ఆందోళనలు చేసినా చంద్రబాబు పట్టించుకోలేదు. ప్రజాభిప్రాయాన్ని రైతుల ఆందోళనలను ఖాతరు చేయలేదు. టిడిపి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఆల్మట్టి ఎత్తు పెంపునకు అనుమతి ఇచ్చింది. అంతేకాదు 2014లో ఏర్పడిన టిడిపి ప్రభుత్వం కృష్ణా నదిపై ఏపీ హక్కులను తెలంగాణకు పూర్తిగా వదిలేసింది. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు సీఎంగా ఉన్న తరుణంలోనే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్లిష్ట పరిస్థితిలో టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర హక్కులను సమర్థంగా కాపాడాలి. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర నీటిలో ఒక్క టీఎంసీ తగ్గినా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. దీనికి చంద్రబాబు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి' అని వైఎస్ జగన్ లేఖలో రాసుకొచ్చారు.

## రెండేళ్లలో డోలీ రహిత గ్రామాలు

ఈ సమావేశానికి రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు బోనెల విజయచంద్ర, నిమ్మక జయకృష్ణ, జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 200 కి పైగా రహదారులు లేని గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేశాం. మిగిలిన 284 గ్రామాల్లో రాబోయే రెండేళ్లలో రోడ్లు పూర్తి చేయాలి అని పీఆర్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఇంజినీర్లను ఆయన ఆదేశించారు. రహదారి నిర్మాణంలో అటవీ శాఖతో సమన్వయం తప్పనిసరి అన్నారు. ప్రతి గ్రామానికి ఆటో, అంబులెన్స్ చేరుకునేలా రహదారి సౌకర్యం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయం %-% పశు సంవర్ధకంపై దృష్టి పెట్టాం.. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి.. రైతులకు లాభసాటి వాణిజ్య పంటలపై అవగాహన కల్పించాలి.. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు మరింత పెంచేలా చర్యలు చేపట్టాలి. సూక్ష్మ నీటి పారుదలతో ఉద్యానవన, వ్యవసాయ పంటలకు నీటి సదుపాయం కల్పించాలి. చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలి. జిల్లాలోని అన్ని చెరువుల్లో చేపల పెంపకం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వసతి గృహాల అభివృద్ధి, రహదారి సౌకర్యం లేని 78 గిరిజన సంక్షేమ హాస్టళ్లకు రహదారులు ఏర్పాటు చేయాలని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. అన్ని హాస్టళ్లలో సరిపడా టాయిలెట్లు ఉండాలన్న ఆయన.. అదనంగా అవసరమైన 294 టాయిలెట్స్‌ను సంక్రాంతికల్లా పూర్తి చేయాలన్నారు. ఇక, రానున్న వారం నుంచి సోమవారం నుండి శనివారం వరకు రైతులతో సమావేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో, అధికారులు హాజరై రైతులకు మార్గదర్శకత్వం ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

# రాష్ట్రం చల్లగా ఉండటమే చంద్రుడి ధ్యేయం..

కృష్ణా జలాలు తీసుకొచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారని అన్నారు. మహిళలకు ఆర్థిక భద్రత అవసరమని, స్వయం ఉపాధి ద్వారా వారికి మరింత ఆదాయం లభిస్తుందని అన్నారు. 3వ రోజు కుప్పం నియజకవర్గం పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి పాల్గొన్నారు.

**మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత**

నడింపల్లి గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి ముందుగా గంగమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. వారితో కలిసి కోలాటం ఆడారు. ఆపై వారిని ఉద్దేశించి మాట్లాడుతూ...మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో చంద్రబాబు గారు డ్వాక్రా స్థాపించారు. నేడు డ్వాక్రా మహిళలు బ్యాంకుల నుంచి వేల కోట్ల రుణాలు తీసుకుని సకాలంలో చెల్లిస్తూ పారిశ్రామికవేత్తల స్థాయికి ఎదిగారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా చేయగలరు. మన వల్ల ఏమీ కాదు అనే భావన నుంచి ముందు బయటకు రావాలి. ఎదురుదెబ్బలు తగులుతుంటాయి. వాటి నుంచి నేర్చుకుని ముందుకు నడవాలి. మహిళల్లో ప్రతిభను వెలికితీసి వారికి సరైన శిక్షణ ఇవ్వడం ద్వారా పారిశ్రామిక వేత్తలుగా తయారుచేయడంలో ఎలీప్ చేస్తున్న కృషి అభినందనీయం. రమాదేవి ఆమె టీం సభ్యులంతా ఎలీప్ ద్వారా అనేకమంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామివేత్తలుగా తీర్చిదిద్దారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కూడా మహిళల ఆర్థిక ప్రగతికి పాటుపడుతున్నాం. వారి స్వయం ఉపాధికి చేయూత అందిస్తున్నాం. టైలరింగ్, మగ్గం, చికెన్ కారీ వర్క్ లో శిక్షణ ఇస్తున్నాం. నడింపల్లిలో 198 మందికి పింఛను అందుతోంది. టిడ్కో కింద 62 గృహాలు, రూ.1.30 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించారు. తల్లికి వందనం పథకం కింద 155 మంది లబ్ధి పొందుతున్నారు. 147 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం అందింది.

**దేశంలో ఏపీ నెంబర్ వన్ గా నిలవాలి**

రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశారు.



చంద్రబాబు గారి దూరదృష్టితో కుప్పానికి నీటి కష్టాలు తీరాయి. కుప్పంలో ప్రతి గ్రామం పచ్చగా ఉండాలన్నదే ఆయన కోరిక. ఇటీవల కుప్పానికి 7 పరిశ్రమలు వచ్చాయి. త్వరలో మరో 8 సంస్థలు రాబోతున్నాయి. గత ఐదేళ్లలో ప్రజలు భయం గుప్పిట్లో బ్రతికారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. గంజాయిపై ఉక్కుపాదం మోపారు. మహిళల రక్షణ కల్పించడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మేము ఎంత చేసినా కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేము. నేను నిజం గెలవాలి యాత్ర చేసినప్పుడు టీడీపీ కార్యకర్తలు, కుప్పం ప్రజల ఎంతో సహకరించారు. అలాగే...2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు గారి తరపున నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు మీరు నాపై చూపిన అభిమానాన్ని మర్చిపోలేను.

**కృష్ణమ్మకు జలహారతి**

తుమ్మిసి పెద్ద చెరువు దగ్గర జల హారతి కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అంతకుముందు శాంతిపురం నుంచి తుమ్మిసి వరకూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మహిళా ప్రయాణికులతో ముచ్చటించారు. భువనేశ్వరి గారు ఆర్టీసీ బస్సు ఎక్కగానే ఆధార్ తప్పనిసరి అని మహిళా కండెక్టర్ చెప్పింది. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్నావని మహిళా కండెక్టర్ ను భువనేశ్వరి గారు అభినందించారు.

# ఆర్‌టీఐహెచ్ ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ




## హబ్ స్ఫూర్తికి అనుగుణంగా సమష్టి కృషి
## - యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు వినూత్న కార్యాచరణ
## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిది,విజయవాడ:
రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)కు సంబంధించి ఎనికేపాడులోని స్పోక్ ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ ఉంటోందని.. హబ్ స్ఫూర్తికి అనుగుణంగా కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఎనికేపాడులోని ఆర్‌టీఐహెచ్-స్పోక్ కార్యాలయాన్ని సందర్శించారు. ఫిఫ్త్ ఏఐ టెక్నాలజీస్ స్టార్టప్‌నకు సంబంధించిన కోవర్కింగ్ స్పేస్‌ను ప్రారంభించారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమక్షంలో ఆర్‌టీఐహెచ్.. ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాల మధ్య ఎంవో యూ కుదిరింది. అనంతరం ఆర్‌టీఐహెచ్ బృందం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా స్పోక్ ఇప్పటివరకు సాధించిన ప్రగతితో పాటు భవిష్యత్తు కార్యాచరణను వివరించారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఇప్పటికే ఎనిమిది ప్రముఖ విద్యా సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. అదే విధంగా తొమ్మిది అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలతోనూ సమన్వయం చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు స్టార్టప్‌లు, ఆంత్రప్రెన్యూర్స్ నుంచి 264 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే 100కు పైగా స్టార్టప్‌లను వివిధ కార్యక్రమాలతో అనుసంధానించామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఓ మంచి ఆలోచనను ఆచరణలో పెట్టి ఆ ఆలోచన పరిశ్రమ ఏర్పాటుకు దోహదపడేలా ఆర్‌టీఐహెచ్ చేయిపట్టి నడిపిస్తోందన్నారు. తొలిదశ పెట్టుబడులకు ఇబ్బందిలేకుండా వివిధ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. బ్యాంకులతోనూ అనుసంధానమవుతున్నట్లు తెలిపారు.

యువతలో ప్రస్తుత మార్కెట్‌కు అనుగుణంగా ఆంత్రప్రెన్యూర్‌షిప్ దృక్పథాన్ని పెంపొందించేందుకు కళాశాల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. హ్యాకథాన్‌ల నిర్వహణకు కూడా స్పోక్ ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నాయని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. సమావేశంలో సీఈవో జి.కృష్ణన్, ఇంక్యుబేషన్ హెడ్ డి.రవితేజ, ఫైనాన్స్ హెడ్ హిమబిందు, స్పోక్ సిబ్బంది పాల్గొన్నారు.



# 500 క్వింటాళ్ల కొనుగోలు నిబంధనను సడలించి పత్తి రైతులను ఆదుకోవాలి

## జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
సీసీఐ కేంద్రాలు ద్వారారోజుకు 500 క్వింటాళ్లు పత్తి కొనుగోలు నిబంధన సదరించి నియోజకవర్గంలోని పత్తి రైతులను ఆదుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం మక్కపేటలో నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కనగాల రమేష్ ఆధ్వర్యంలో పత్తి రైతులు పడుతున్న బాధలను నేతలు పరిశీలించారు. పత్తి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూజగ్గయ్యపేట నియోజకవర్గంలో రైతులు సుమారుగా 19 వేల ఎకరాల్లో ఈ ఖరీఫ్ పత్తి పంటను సాగు చేశారు. కాని ఈ సంవత్సరం జులై నుండి ఎడతెరిపి లేని వర్షాలు తరువాత వచ్చిన వరదలు మరియు ముఖ్యంగా అక్టోబరు నెల చివరలో వచ్చిన మొంథా తుఫాను వర్షాలు వరుసగా మూడు రోజులు పడిన కారణంగా చేతికి అందొచ్చిన పత్తి పంట పూత రాలి, కాయ కుళ్ళు వచ్చి దిగుబడి గణనీయంగా తగ్గింది. ఎకరాకు కనీసం 12 క్వింటాళ్ళకు పైగా రావలసిన పంట కేవలం 5,6 క్వింటాళ్ళు రావటం కూడా కష్టమైంది. పండిన కొద్దిపాటి పంటను సి.సి.ఐ ద్వారా అమ్ముకుందామంటే తేమ శాతం నిబంధనలు, ఆన్లైన్, కపాస్ యాప్ లేదా రోజుకు 500 క్వింటాళ్ళు మాత్రమే కొంటాం అనే నిబంధనలతో పత్తి రైతులు తీవ్ర మానసిక సంఘర్షణతో ఇబ్బందులు పడుతున్నారు. ఎకరాకు పెట్టుబడి సుమారుగా రూ.50 వేలు ఖర్చు అవుతుండగా, ప్రస్తుత ధర ప్రకారం సగం పెట్టుబడి కూడా రాని పరిస్థితి. కావున వై.యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ తరపున రైతుల పక్షాన పరిష్కరించ వలసినదిగా కోరారు.ఈ సందర్భంగా పత్తి రైతుల తరపున పలు డిమాండ్లను తన్నీరు ప్రభుత్వము ముందు ఉంచారు. 1. 12 శాతంగా ఉన్న తేమ నిబంధలను సడలించి కనీసం 20 శాతం ఉన్నాకూడా రైతుల వద్దనుండి కొనుగోలు చేయాలి.2. రోజుకు 500 క్వింటాళ్ళు మాత్రమే కొనుగోలు చేస్తాం అనే నిబంధనను సడలించాలి.3. రైతు తెచ్చిన పత్తిని గతంలో లాగా మార్కెట్ యార్డు తెచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలి. ఎందుకంటే అక్కడ ఆరబెట్టాలి అంటే షెడ్లు, సిమెంటు ప్లాట్ఫారం అనుకూలంగా ఉంటాయి.4. రైతులకు ఆన్లైన్ విధానాలను సడలించి, గతంలో మాదిరిగా ఏరోజైనా పత్తిని రైతు యార్డుకు తెచ్చి అమ్ముకొనే విధానాన్ని పునః ప్రారంభించాలి.5. మొంథా తుఫాను వలన నష్టపోయిన రైతులను గుర్తించి, ఎకరాకు రూ.20 వేల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం పత్తి రైతులకు ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు_ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శులు మాతంగి నాగబాబు, ధరావత్ రూప్ల నాయక్, సీనియర్ నాయకులు లహోరి బద్దు నాయక్, జిల్లా రైతు విభాగ కార్యవర్గ సభ్యులు మోరే దుర్గాప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గొర్రెపాటి బుల్లియ్య, జిల్లా బూత్ కమిటీ విభాగ ప్రధాన కార్యదర్శి గంగిపోగు రమేష్, జడ్పిటిసి సభ్యులు యేసుపోగు దేవమణి-శ్రీనివాసరావు, డబ్బాకుపల్లి సర్పంచ్, కొట్టే నగేష్, జగ్గయ్యపేట మండలం బీసీ సెల్ అధ్యక్షులు గుడి కందుల సత్యనారాయణ, మండల పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు అంబోజి జీవరత్నం, మండల రైతు విభాగ కార్యదర్శి గొళ్ళ రామకృష్ణ, వత్సవాయి మక్కపేట చిల్లకల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు మెట్టుకోలు నరేష్, మామిళ్ళపల్లి మురళి, దొంగల సింహాద్రి -రాంబాబు, మాజీ ఎంపీటీసీ షేక్ నాగుల్ మీరా, షేక్ బాజీ, సయ్యద్ అల్లావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.




# గౌరవరం లో సోలార్ ప్యానల్స్ ను ప్రారంభించిన నెట్టెం రఘురాం, శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం "ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన" కింద గృహాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆర్థిక సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తూ, గ్రామీణ ప్రజలకు తక్కువ ఖర్చుతో నిరంతర విద్యుత్ సదుపాయం కల్పించడమే లక్ష్యంగా ముందుకు తీసుకువచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ , జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) లు రిబ్బన్ కటింగ్ చేసి సోలార్ ప్యానెల్స్‌ను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నెట్టెం శ్రీ రఘురామ్ మాట్లా డుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పథకానికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సౌర శక్తి విస్తరణ ద్వారా రైతులు, పేదలు మరియు మధ్యతరగతి కుటుంబాలకు భారీగా లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. విద్యుత్ బిల్లుల భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది దోహదపడుతుందని వెల్లడించారు. ప్రతి గ్రామంలో ఇలాంటి హరిత శక్తి ప్రాజెక్టులను అమలు చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా నెట్టెం శ్రీ రఘురామ్ సహకార బ్యాంకింగ్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల గడపకు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.

ముఖ్యంగా సౌర విద్యుత్ రంగంలో గ్రామీణ గృహా లకు మద్దతుగా బ్యాంక్ ద్వారా నిధులు సమకూర్చడం అభినందనీయమని ప్రశంసించారు.గౌరవరం సొసైటీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు మాట్లాడుతూ, సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ చర్యల వల్ల గౌరవరం గ్రామం అభివృద్ధి దిశగా మరింత ముందుకు సాగుతుందని తెలిపారు.గౌరవరం గ్రామానికి చెందిన కరణం శ్రీనివాసరావు, కట్ట గోపీ ల నివాసాలపై ట్రూజోన్ సోలార్ / సన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ద్వారా, ఎంటర్‌ప్రైజెస్ ప్రొప్రైటర్ కట్టా బుచ్చిబాబు ఆధ్వ ర్యంలో నాణ్యమైన ప్రమాణాలతో సోలార్ ప్యానెల్స్‌ను విజయవంతంగా అమర్చారు.ఈ కార్య క్రమంలో కేడీసీసీ బ్యాంక్ సహకారంతో గౌరవరం గ్రామ సొసైటీ తరఫున:రైతు నేస్తం కింద ఇద్దరు రైతులకు,కౌలు రైతుల కింద మరో ఇద్దరికి,3 ఎస్ ఏ జి డ్వాక్రా సంఘాలకు మొత్తం రూ.68 లక్షల రుణాన్ని లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవరం సొసైటీ చైర్మన్, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, పోచంపల్లి సొసైటీ చైర్మన్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ ముత్తవరపు పావని వెంకటేష్, కేడీసీసీ బ్యాంక్ జనరల్ మేనేజర్ నన్నపనేని రంగబాబు, సాధినీడి శేషగిరి, బండిపాలెం గ్రామ సొసైటీ చైర్మన్ బొల్లినీడి అప్పారావు, మల్కాపురం సొసై టీ చైర్మన్ ఘనపనేని



పిచ్చయ్య, జగ్గయ్యపేట కేడీసీసీబ్యాంక్ మేనేజర్ రమేష్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు..

## కపిలేశ్వరపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,కృష్ణా (కపిలేశ్వరపురం ,పమిడిముక్కల)
రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం గ్రామంలో పర్యటించి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అందుబాటులో ఉన్న గోనె సంచుల వివరాలపై సాంకేతిక సిబ్బందిని ఆరా తీసి సంచుల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం పరిమాణం, రవాణా వాహనాల వివరాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం, మిల్లులో పరీక్షిస్తున్న ధాన్యం తేమశాతంలో ఏమైనా వ్యత్యాసాలు ఉంటున్నాయా అని ఆయన సిబ్బందిని ప్రశ్నించగా, తేడాలు ఉండటం లేదని అంతా సవ్యంగానే ఉంటుందని సమాధానం ఇచ్చారు. చేలు పడిపోయి ఉండటం వల్ల ప్రస్తుతం కొంత మంది రైతులు యంత్రాలతో కాకుండా కూలీలతో కోతకోయించి కుప్పలు వేసుకుంటున్నట్లు కలెక్టర్ కు వివరించారు. ఈ క్రమంలో కలెక్టర్ రైతులతో ముచ్చటిస్తూ ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు పంటను కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచిస్తూ నేరుగా మిల్లుకు తరలించి ఇబ్బందులు పడవద్దు అని సూచించారు. అదేవిధంగా వరి కోత యంత్రం మరల తమ వద్దకు రాదనే ఆందోళనలో పూర్తి పక్వానికి రాని పంటను కోత కోయించవద్దని, అవసరమైనప్పుడు యంత్రం అందుబాటులో లేకపోతే అధికారులను సంప్రదిస్తే సమకూరుస్తారని జిల్లా కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు.కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ నవీన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి గణేష్, వీఆర్వో నాగేశ్వరరావు, ధాన్యం కొనుగోలు సాంకేతిక సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

చోరగుడి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్..

శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ మండలంలోని చోరగుడి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. నాబార్డు నిధులు రూ. 2.05 కోట్ల వ్యయంతో చోరగుడి నుంచి గూడపాడు వరకు దాదాపు 3.45 కిలోమీటర్ల మేర పునర్నిర్మిస్తున్న రహదారి నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. సంబంధిత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కాంట్రాక్టర్ కు సూచించారు.పంచాయతీరాజ్ ఎస్ఈ ఎన్వి రమణ రావు, డిప్యూటీ డిఈఈ మోజెస్, ఏ డబ్ల్యు ఈ భరద్వాజ్, కాంట్రాక్టర్ కిలారపు శ్రీనివాస రావు, గ్రామ సర్పంచ్ కందిమళ్ళ పూర్ణ కుమారి తదితరులు కలెక్టర్ తో పాటు ఉన్నారు.

# ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం




## జగ్గయ్యపేటలో జాబ్ మేళాను ప్రారంభించిన శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్

జగ్గయ్యపేట,ప్రజాభూమి ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలోని జే ఆర్ సి జూనియర్ కాలేజీలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నేతలుమాట్లాడుతూప్రతి యువకుడికి, ప్రతి యువతికి ఉద్యోగావకాశాలు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ కలలుగంటున్న 20 లక్షల ఉద్యోగాల లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ సంస్థలతో కలిసి యువతకు ఉన్నత ప్రమాణాలతో శిక్షణ అందించి నైపుణ్యాలను పెంపొందిస్తున్నదని చెప్పారు.అలాగే, అనుభవం ఉన్న అభ్యర్థులకు నేరుగా ఉద్యోగాలు కల్పించే విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు జగ్గయ్యపేట నియోజకవర్గంలోనే 32 కంపెనీలు పాల్గొనడం ఎంతో గర్వకారణమని, యువత శ్రద్ధ, కృషితో క్రింది స్థాయి నుండి ఉన్నత స్థాయిలకు చేరుకోవచ్చని నేతలు సూచించారు.కార్యక్రమంలో ప్రముఖులుకొత్తమాసు మల్లికార్జున రావు , జే ఆర్ సి విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు , 10వ వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి , జేఆర్సి విద్యాసంస్థల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.




# మఠం శివాలయంలో వైభవంగా గౌరీ పాద్యమి వేడుకలు



## అనుగ్రహ భాషణ చేసిన చిట్టా లక్ష్మీనర సింహ శాస్త్రి
## పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి ఒడ్డున పెంచేసియున్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం మఠం శివాలయంలో గౌరీ పాద్యమి వేడుకలు వైభవంగా



నిర్వహించారు. కార్తీకమాసం నెల రోజులు వైభవంగా కార్తీక మాస ఉత్సవాలను మఠం శివాలయంలో వైభవంగా నిర్వహించారు. కార్తీక మాస ఉత్సవాల ముగింపు గౌరీ పాద్యమి సందర్భంగా శుక్రవారంఉదయం ఏడు గంటలకు మహా వైభవంగా చండీ హోమాన్ని నర్వహించారు. అనం త రం స్వామి వారికి 1008 కేజీల నల్ల నువ్వులతో స్వామిని అభిషేకించారు. మధ్యాహ్నం మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం పూజాదాతలకు వే దపండితులు వే ద ఆశీర్వచనాలను అందించారు. అనంతరం తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్తీకమాస వైభవాన్ని గౌరీ పాద్యమి అని యొక్క విశిష్టతను గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి అనుగ్రహ భాషణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మఠం శివాలయం ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.



## దేశ ఘనత తీసుకొస్తున్న లక్కవరం విద్యార్థులు

-జాతీయ చిత్రలేఖన పోటీలకు లక్కవరం విద్యార్థి జాహ్నవి




ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) ఆధ్వర్యంలో ఉత్తమ విద్యుత్తు సామర్థ్యం అనే అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కాసరపు జాహ్నవి ద్వితీయ బహుమతిని గెలుచుకుని ఢిల్లీలో జరుగుతున్న జాతీయస్థాయి డ్రాయింగ్ పోటీలకు ఎంపికైందని డీఈవో వెంకటలక్ష్మమ్మ జిల్లా సైన్స్ ఆఫీసర్ సోమయోజులు ఓ ప్రకటనలో తెలిపారు విజేతను తీర్చిదిద్దిచ్చిన లక్కవరం జడ్పీ హైస్కూల్ డ్రాయింగ్ టీచర్ మనోహర్ ను స్థానిక ఎంఈఓ బి రాముడు. జి రాములు స్కూల్ హెచ్ఎం దుర్గారావు ఎస్ఎంసి చైర్మన్ దుర్గారెడ్డి ఉపాధ్యాయ బృందం అభినందించారు జాహ్నవికి ఎన్టీపీసీ సింహాద్రి యూనిట్ ఉన్నత అధికారులు రూ 30 వేల రూపాయలు నగదు బహుమతి అందించారు. ఇంతటి ఘనత సాధిస్తున్న విద్యార్థిని గ్రామస్తులు అభినందించారు.

### ముగిసిన కార్తీక మాసం

## నేడు పోలి స్వర్గం విశేషమైన దినం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



హిందూ మతంలో అత్యంత పవిత్రమైన మాసం కార్తీక మాసం. ఇక కార్తీక మాసం నవంబర్ 20 గురువారం రోజున కార్తీక అమావాస్య తిథితో కార్తీక మాసం ముగిసింది.30 రోజులపాటు భక్తిశ్రద్ధలతో సాగిన కార్తీకమాసం గురువారంతో ముగిసింది రోజు వారిగా శివునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నంది అభిషేకాలు దీపోత్సవం రాత్రివేళ ఆకాశ జ్యోతి దర్శనంతో భక్తులు శివయ్య అనుగ్రహాన్ని అందుకున్నారు.దేశంలోని పంచరామాల యంతో సహా వివిధ పుణ్యక్షేత్రాలకు భక్తులు వెళ్లి నది స్థానాలు ప్రత్యేక అర్చనలు చేపట్టిన భక్తులు కఠిన నియమాలతో 30 రోజుల పాటు పూజలు నిర్వహించారు. కార్తీకమాసం ముగిసిన మరుసటి రోజు శుక్రవారం పోలిస్వర్గం పర్వదినాన్ని భక్తులు ప్రత్యే కంగా జరుపుకుంటారు. తెల్లవారుజామునే నదీ ప్రవాహంలో కోలనులలో కాలువలలో తదితర ప్రాంతాలలో భక్తులు దీపాలను వదలడం ఆనవాయితీ వీలుకాని భక్తులు ఆలయాల్లో వెలిగిస్తారు నెలరోజులపాటు నియ మాలు పాటించకపోయినా పోలీ పౌండ్యమి రోజున కనీసం 30 వత్తులు వెలిగిస్తే విశేష పుణ్యము లభిస్తుం దని భక్తుల విశ్వాసం కార్తీక పర్వదినంలో ప్రారంభమైన భక్తి దీపార్చన పోలి స్వర్గం రోజున మరింత భక్తిశ్రద్ధల తో దీపారాధన చేస్తారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై ఏలూరు జనసేన సమాయత్తం




ప్రజా భూమి ప్రతినిధి -ఏలూరు

స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన శ్రేణులు దృష్టి సారించాలని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం జనసేన శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. రాబోయే రోజుల్లో సంస్థాగత నిర్మాణం, స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయిలో సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయాన్ని సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది. ఏలూరులోని 50 డివిజన్ లలోను కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాల్సిందిగా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఇప్పటికే పలు డివిజన్ కమిటీలను ఏర్పాటు చేశామని, డివిజన్ కమిటీల నియామకం తో బూత్ స్థాయిలో పార్టీ బలం పెరిగిందని, ఏలూరులో త్వరలోనే నగర కమిటీతో సహా పలు కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నగర అధ్యక్షులు వీరంకి పండు, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, పాల్గొన్నారు.

### బెయెర్షెబా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో

## 23వ తేదీన జగన్నాధపురంలో ఉచిత వైద్య శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

బెయెర్షెబా మినిస్ట్రీస్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 26వ తారీకు నుంచి 30వ తారీకు వరకు సిల్వర్ జూబ్లీ వేడుకలు జరగబోతున్నాయని బెయెర్షెబా మినిస్ట్రీస్ సంస్థల అధినేత, ప్రముఖ దైవజనులు పాస్టర్ సాల్మన్ రాజు తెలిపారు.ఈ వేడుకలను పురస్కరించుకుని 23 వ తారీఖున ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పెదవేగి మండలం జగన్నాధపురం గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బెయేర్షెబా మినిస్ట్రీస్ అధినేత సాల్మన్ రాజు తెలిపారు. ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు బెయెర్షెబా క్రిస్టియన్ సంస్థలను ఏర్పాటు చేసి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు పలు సేవా కార్యక్రమాలు విద్య, వైద్య తదితర సేవా కార్యక్రమాలను సైతం నిర్వహిస్తున్నామని బెయెర్షెబా మినిస్ట్రీస్ సంస్థల అధినేత సాల్మన్ రాజు తెలిపారు.

### ఏపీలో ఇంటర్ విద్యార్థులకు బిగ్ అప్డేట్

# ఈ సారి పరీక్షలు, పాస్ మార్కులు ఇలా



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏపీ ఇంటర్మీడియట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రథమ సంవత్సరంలో ప్రశ్న పత్రాల మోడల్ మార్పుతో పేజీల పెంచింది. విద్యార్థులకు 32 పేజీల సమాధాన పత్రాల బుక్‌లెట్ ఇవ్వనున్నారు. తొలిసారి ఒకమార్కు ప్రశ్నలను ప్రవేశపెట్టారు. రెండు సబ్జెక్టుల్లో 29 మార్కులకే ఉత్తీర్ణత గా ఖరారు చేసారు. 2026-27 విద్యాసంవత్సరం నుంచి సెకండియర్‌లో ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమల్లోకి వస్తుంది. అప్పుడు రెండో ఏడాది ప్రశ్నపత్రాల్లోనూ మార్పులు చేస్తారు.ఏపీ ఇంటర్ బోర్డు ఈ ఏడాది ఫస్టియర్‌లో జాతీయ విద్య పరిశోధన, శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్టీ) సిలబస్‌ను అమలుచేయడంతో పాటు ప్రశ్నపత్రాలను మార్చారు. తొలిసారి ఒకమార్కు ప్రశ్నలను ప్రవేశపెట్టారు. ఫలితంగా ప్రశ్నల సంఖ్య పెరిగింది. గణితంలో గతంలో 150 మార్కులకు రెండు పేపర్లు ఉండగా ఈసారి వంద మార్కులకు ఒకటే పేపర్‌ను తీసుకొచ్చారు. దీంతో.. 32 పేజీల సమాధాన పత్రాల బుక్‌లెట్ ఇవ్వనున్నారు. భౌతిక, రసాయనశాస్త్రాల సబ్జెక్టుల్లో 85 మార్కులకు పరీక్ష ఉంటుంది. దీంతో సమాధానాల బుక్‌లెట్ పేజీలను పెంచారు. ఇప్పటివరకు 24 పేజీల బుక్‌లెట్ ఉండగా ఇకనుంచి 32 పేజీలది ఇస్తారు. గణితం, భౌతిక, రసాయనశాస్త్రాలు, చరిత్ర, ఆర్థికశాస్త్రం, రాజనీతిశాస్త్రం, కామర్స్ లకు 32 పేజీల బుక్‌లెట్ ఉంటుంది. జీవశాస్త్రంలో వృక్షశాస్త్రానికి 24 పేజీలు, జంతుశాస్త్రానికి 24 పేజీల చొప్పున రెండు బుక్‌లెట్‌లిస్తారు. ప్రశ్నపత్రంలో ఏ, బీ సెక్షన్లుగా విడిగా వృక్ష, జంతుశాస్త్రాల ప్రశ్నలుంటాయి. విద్యా ర్థులు జవాబులను విడివిడిగా బుక్‌లెట్‌లలో రాయాలి. మిగతా సబ్జెక్టులకు గతంలో మాదిరిగానే 24 పేజీల బుక్‌లెట్ ఇస్తారు. భౌతిక, రసాయన, జీవశాస్త్రం సబ్జెక్టులకు మొదటి ఏడాదిలో 85 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది. ఉత్తీర్ణతకు 35% లెక్కన 29.75 మార్కులు రావాల్సి ఉండగా దీన్ని 29కి తగ్గించారు. ద్వితీయ సంవత్సరంలో 85 మార్కులకు 30 మార్కులు తెచ్చుకోవాలనే నిబంధన పెట్టారు.రెండు సంవత్సరాలకు కలిపి 35% కింద 59.5 మార్కులు సాధించాల్సి ఉండగా 59 మార్కులనే ఉత్తీర్ణతగా నిర్ణయించారు. అందులో భాగంగా ఈ అరమార్కును సర్దుబాటు చేసి, రెండో ఏడాదిలో ప్రాక్టికల్స్ 30 మార్కులకు ఉత్తీర్ణత మార్కులను 10.5 నుంచి 11కు పెంచారు.ఇక..తొలి ఏడాదిలో కొన్ని సబ్జెక్టుల్లో 30% మార్కులొచ్చినా ఉత్తీర్ణులే. మొత్తమ్మీద 35% రావాలి. ఏదైనా ఒక సబ్జెక్టులో అత్యధిక మార్కులు వచ్చి, మిగతా వాటిల్లో 30% చొప్పున వచ్చినా ఉత్తీర్ణు లు అయినట్లుగా పరిగణిస్తారు. జాగ్రఫీ పరీక్షను గతంలోలాగే 75 మార్కులకు నిర్వహించి, 85 మార్కులకు లెక్కిస్తారు. మొదటి ఏడాది 15, రెండో ఏడాది 15 కలిపి ద్వితీయ సంవత్సరంలో 30 మార్కులకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. ఒక మార్కు, రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు. వృక్షశాస్త్రం 43, జంతుశాస్త్రం 42 మార్కులకు ఉంటాయి. గ్రూపు ఐదు సబ్జెక్టులు కాకుండా ఆరో సబ్జెక్టుగా ఎంపిక చేసుకున్న దానిలో ఉత్తీర్ణత తప్పనిసరి కాదు.ఆరో సబ్జెక్టులో ఫెయిల్ అయినా ఐదు సబ్జెక్టుల మార్కులతో మెమో ఇస్తారు. ఒకవేళ ఉత్తీర్ణులైతే వేరేగా ప్రత్యేక మార్కుల మెమో ఇవ్వాలని నిర్ణయించారు.

## టిడిపి ఆధ్వర్యంలో" గ్రీవెన్స్" డే కార్యక్రమం నిర్వహణ

- సత్వర పరిష్కారం కోసం అధికారులకు నివేదించం
- నియోజవర్గ ఇన్చార్జి శ్రీనివాస్



ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ప్రజల సమస్యలు పరిష్కారం కోసం టిడిపి ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే నిర్వహించినట్లు టిడిపి పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి బి శ్రీనివాసరావు అన్నారు.జీలుగుమిల్లి మండలం జీలుగుమిల్లిలో "గ్రీవెన్స్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి సమస్యలను యాకరువు పెట్టారు.వారి సమస్యలను వెంటనే అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించడం జరిగింది.చెరువు పై పనులు మరమ్మతులు చేపట్టాలి, సీసీ , రోడ్డులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, గ్రావెల్ రోడ్డు, పెన్షన్ సమస్యలు గురుంచి వివరించారు మరియు ర్ సమస్యలు గురించి వివరించారు. ఈ సమస్యలను ఉన్నదని గారితో మాట్లాడే త్వరలో పూర్తిగా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన బొరగం శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండలం పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి, మాజీ మండలం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి సోమసుందరం, పొట్ట రామారావు,ఎంపీటీసీ నాలి శ్రీను,చాప రవి, లక్ష్మీనారాయణ,గద్దె సుబ్రహ్మణ్యం, గరపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మందుల సహాయం అందజేత




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణం శంభునిపేటకు చెందిన సువ్వాడ శారద ఇటీవల ఇంటి దగ్గర ప్రమాదానికి గురవడం వల్ల తలకు తీవ్ర గాయం అయి ఆపరేషన్ అనంతరం ఇంటిదగ్గర చికిత్స పొందుతుంది. మందులు సాయం చేయమని తెలిసినవారు వాకర్స్ క్లబ్ పాలకొల్లు ను సంప్రదించడంతో స్పందించిన క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు క్లబ్ తరపున 12 వేల రూపాయలు విలువైన మందులను శుక్రవారం ఆమెకు అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, జవ్వాజి కల్యాణ్, గుడాల హరిబాబు, సోమంచి శ్రీనివాసశాస్త్రి, మానెం వాసు తదితరులు పాల్గొన్నారు.

## కాత్రేనికోనలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి -కాత్రేనికోన

మండల కేంద్రమైన కాత్రేనికోనలో శుక్రవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. 16 పంచాయతీల కార్యదర్శిలు, 70 మంది స్వీపర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్వీపర్లకు ట్రైనింగ్ ఇచ్చే నిమిత్తం మండల కేంద్రమైన కాత్రేనికోన గ్రామాన్ని ఎన్నుకుని చెత్తాచెదారం లేకుండా క్లీన్ చేస్తారని ఎంపీడీవో ఎస్ వి చలం తెలిపారు.

## చలి తీవ్రత పెరుగుతున్న వేళ తీసుకోవాల్సిన జాగ్రత్తలు

### చిన్నారులపై ముఖ్యంగా జాగ్రత్త వహించండి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

శీతాకాలంలో ఫ్లూ వల్ల న్యుమోనియా వంటి తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, గుండె జబ్బులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.ఫ్లూ లక్షణాలు సాధారణ జలుబు కంటే ఎక్కువగా ఉండి జ్వరం, ఒళ్ళు నొప్పులు, దగ్గు, విపరీతమైన అలసటతో వస్తాయి. కాబట్టి, శీతాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి**

చల్లని గాలి ముక్కు, ఊపిరితిత్తులకు నేరుగా చేరుతుంది, కాబట్టి బయటకు వెళ్ళేటప్పుడు మఫ్లర్ లేదా మాస్క్ ధరించండి.ఈ సీజన్‌లో వైరస్‌లు త్వరగా వ్యాపిస్తాయి, కాబట్టి మీ చేతులను తరచుగా కడుక్కోండి లేదా హ్యాండ్ శానిటైజర్‌ను ఉపయోగించండి.

**ఇంట్లోకి తాజా గాలి..**

ఇంట్లోకి తాజా గాలి ప్రవహించనివ్వండి. గదిలోకి వెలుపల గాలి ప్రవహించేలా కిటికీలను కాసేపు తెరవండి.నీరు ఎక్కువగా తాగండి. చలికాలంలో చాలా మంది తక్కువగా నీరు తాగుతారు, దీని వలన నిర్జలీకరణం జరుగుతుంది.రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినండి. పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు, డ్రై ఫ్రూట్స్, విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి.

**ధూమపానం నుండి దూరంగా ఉండండి..**

సిగరెట్లు ఊపిరితిత్తులను బలహీనపరుస్తాయి. న్యుమోనియా ప్రమాదాన్ని అనేక రెట్లు పెంచుతాయి.ఫ్లూ, న్యుమోనియా టీకాలు వేయించుకోండి. పిల్లలు, వృద్ధులు ఇప్పటికే ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ముఖ్యంగా ఫ్లూ, న్యుమోనియా టీకాలు వేయించుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ టీకాలు వారిని తీవ్రమైన ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

శీతాకాలంలో అంటువ్యాధులు చాలా వేగంగా వ్యాపిస్తాయి. కాబట్టి జబ్బుపడిన వ్యక్తుల నుండి కొంత దూరం పాటించండి.

# నియోజకవర్గంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి -ఏలూరు జిల్లా





దెందులూరు నియోజకవర్గంలో వెల్లువెత్తిన స్వచ్ఛత స్ఫూర్తి - దుగ్గిరాల, వట్లూరు, దెందులూరు, చాటపర్రు గ్రామాల్లో ఉత్సాహంగా సాగిన క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమం - ముఖ్య అతిథులుగా పాల్గొని స్వయంగా వీధులను శుభ్రం చేస్తూ, మొక్కలు నాటుతూ, పారిశుధ్య కార్మికులను సత్కరిస్తూ, ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో స్వచ్ఛత స్ఫూర్తిని ప్రజల్లో నింపిన రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వీ, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, జిల్లా పంచాయతీ అధికారి అనురాధ , సహా పలువురు ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది..పెదపాడు మండలం వట్లూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రూ.30 లక్షల రూపాయల స్వచ భారత్ నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ (40 బాలికల టాయిలెట్స్) ను ప్రారంభం - దెందులూరులో వేస్ట్ మేనేజ్మెంట్ కోసం అవసరమైన షెడ్స్ నిర్మాణానికి చర్యలు - కొబ్బరి వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణకు మరో షెడ్ ఏర్పాటుకు చర్యలు - గత టిడిపి ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చెత్త సేకరణలో భాగస్వామ్యం అయ్యి వైసీపీ ప్రభుత్వ హయాం నుంచి ఏలూరు మార్కెట్ యార్డ్ లో నిరుపయోగంగా మూలన పడేసి ఉన్న 80 కెనటిక్ వాహనాలను స్వచ్ఛంద కార్పొరేషన్ కొమ్మారెడ్డి పట్టాభితో కలిసి పరిశీలించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గ్రామాల్లో చెత్త సేకరణ తరలింపునకు సదరు యంత్రాలను మరమ్మత్తులు చేసి తిరిగి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలని స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిని కోరిన దెందు లూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర."క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పిలుపు మేరకు దెందులూరు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలలో ఉత్సాహంగా సాగుతున్న గ్రామ పరిశుభ్రత కార్యక్రమా లు దెందులూరు నియోజకవర్గంలో జరుగుతు న్న క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వీ, జిల్లా పంచా యతీ అధికారి అనురాధ సహా పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొని క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు..దెందులూరు నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల వారీగా పెద వేగి మండలానికి చెంది దుగ్గిరాల గ్రామంలో, పెదపాడు మండలానికి చెంది వట్లూరు గ్రామంలో, దెందులూరు మండలానికి చెందిన దెందులూరు గ్రామంలో, ఏలూరు రూరల్ మండలానికి సంబంధించి చాటపర్రు గ్రామంలో శుక్రవారం తెల్లవారు జాము నుంచే ఉత్సా హంగా జరుగుతున్న క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా గ్రామా ల్లోని వీధులను శుభ్రం చేయడం, చెత్తను ఏరీవేయడం, మొక్కలు నాటడం, వేస్ట్ మేనేజ్మెంట్ పై ప్రజలకు అవగాహన కల్పించడం, పారిశుద్ధ్య కార్మికులను సత్కరించడం, స్వచ్ఛతపై ర్యాలీలు నిర్వహిస్తూ, గ్రామస్తులకు కార్యక్రమం ఆవశ్యకతను వివరించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను భూమిలో కలవకుండా చెత్త సేకరించే అంశాలపై , గ్రామాలను శుభ్రత పరిశుభ్రతగా ఉంచడంతో పాటు మరింత పచ్చదనంగా ఉంచే అంశాలను ప్రజలకు వివరించారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

శనివారం 22, నవంబర్ 2025


## మాక్ అసెంబ్లీకి ఎంపికైన కాజులూరు విద్యార్థిని సహస్ర



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26 న అమరావతి శాసనసభలో పాఠశాల విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మాక్ అసెంబ్లీకి రామచంద్రాపురం నియోజకవర్గం నుండి కాజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని యాళ్ళ సహర్ష ఎంపిక అయినట్టు ప్రధానోపా ధ్యాయులు మార్ని విష్ణుమూర్తి తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో ఈవిషయాన్ని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు భారత దేశ రాజ్యాంగ గొప్పదనం తెలియజేయడం కోసం ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఒక స్టూడెంట్ ను వారి సహపాఠ్య కార్యక్రమాల లో ప్రతిభ ,విద్యా ప్రగతి ఆధారంగా ఎన్నిక చేయడం జరిగిందని పేర్కొన్నారు. వాటన్నింటిలో ముందు ఉన్న సహర్ష మాక్ అసెంబ్లీకి ఎన్నిక కావడం నియోజ కవర్గానికే గర్వకారణం అని ఆయన అన్నారు.. నవంబర్ 26 న అమరావతి శాసనసభలో మన నియోజకవర్గ ఎమ్. ఎల్. ఏ పాత్ర పోషించి వివిధ ప్రజా సమస్యలు మీద, రాజ్యాంగ విధి విధానాలు, శాసనసభ కార్యకలాపాలు వంటి అంశాలు మీద మాట్లాడే అవకాశం రాష్ట్ర ప్రభు త్వం కల్పించడం చాలా మంచి సాంప్రదాయం అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా మాక్ అసెంబ్లీ కి ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంట పాటి పద్దరాజు, మండల విద్యా శాఖాధికారులు ఎస్. డేవిడ్, పి.జాన్ లు, ఫస్ట్ అసిస్టెంట్ చిం తా నారాయణ మూర్తి, పాఠశాల విద్యాదాత అన్యం శ్రీ రామ చంద్ర మూర్తి, స్టాఫ్ సెక్రటరీ కె.హరనాథ్, టీచర్స్ బాషా,కె.సత్య ప్రసాద్, లక్ష్మీ కామేశ్వరీ,గుత్తుల విజయ లక్ష్మి, బుజ్జి బాబు, సుబ్రహ్మణ్యం తదితరులు అభినందించారు.

## నవంబర్ 26న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేశనపల్లి పర్యటన

### కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్




అమలాపురం

నవంబర్ 26వ తేదీ బుధవారం రాజోలు నియోజకవర్గంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పా ట్లపై జిల్లా స్థాయిలో స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ మరియు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాహుల్ మీనాలు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ బుధవారం ఉదయం 10.30 గంటలకు ఉపముఖ్య మంత్రి రాజో లు పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నదన్నారు. 26వ తేదీ రాజమండ్రి నుండి ప్రత్యేక హెలి కాప్టర్లో శివకోడు హెలిప్యాడ్ చేరుకుంటారని అక్కడి నుంచి కేసనపల్లి శంకర్ గుప్తం డ్రయి న్ ఆనుకుని ఉన్న 12 గ్రామాల పర్యటించి దారి పొడవునా కొబ్బరి చెట్లు చనిపోయిన బాధిత రైతు లతో మాట్లాడతారన్నారు. తదుపరి శివకోడు చేరుకుని జాతీయ రహ దారిని ఆనుకుని ఉన్న కాపు కళ్యాణ మండ పం వద్ద పల్లె పండుగ 2.0 రాష్ట్రస్థాయి మీటింగ్లో పాల్గొంటారన్నారు. ప్రస్తుతం రెండో సంవత్సరం రోడ్డు పనులకు శంకుస్థాపన శిలాఫలకాలు ఆవిష్కరిస్తా రన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గానికి సంబంధించి ములికిపల్లి కాట్రేనిపాడు లంకమధ్య 4.5 కిలోమీటర్లు రోడ్డు 3.21 కోట్లతో శంకుస్థా పన చేస్తారన్నారు జాతీయ హరిత ట్రిబ్యునల్ నిధులైన 5 కోట్లతో గుడిమెల్లంక మంచినీటి పథకం రాపిడ్ సాండ్ ఫిల్టర్ శంకుస్థాపన ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులు కింద 7:50 కోట్ల తో రాజోలు నియోజకవర్గంలో ఓహెచ్ ఎస్ ఆర్లు శంకుస్థాపన చేసి సామాజిక ఆరోగ్య కేంద్రం రాజోలుకు ఎక్విప్మెంట్లు పంపిణీ చేస్తారన్నారు. మరియు నరేగా అనుసంధానంతో రూ.11.451 కోట్లతో 177 రోడ్లకు శంకు స్థాపన శిలాఫలకాలను ఆవిష్కరిస్తారన్నారు. స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ కేసనపల్లి శివకోడులలో హెలిప్యాడ్లు సిద్ధం చేయా లన్నారు. మొత్తం పర్యటన సమయం సుమారు రెండున్నర గంటలు ఉంటుంద న్నారు జిల్లా యంత్రాంగం పోలీస్ అధికారు లు పర్యటన సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి పర్యటన విజయవంతం చేయా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా జాయింట్ కలెక్టర్ నిశాంతి, డిఆర్ఓ మాధవి జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పరిశుభ్రత మనందరి బాధ్యత.

### క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్. వెంకటరామన్.



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆత్రేయ పురం మండలంలోని లొల్ల గ్రామ పంచాయతీ ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు పరిసరాల్లో గ్రీన్ అంబా సిడర్లు, గ్రీన్ గార్డులు సమన్వయంతో చెత్త కుప్పలను తొలగించి పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పర్యావరణాన్ని శు భ్రంగా, ఆరోగ్యకరంగా మార్చేందుకు ఈ చర్యను భాగస్వామ్య ఉద్యమంగా విజయవం తంగా నిర్వహించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్. వెంకటరామన్ ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులకు ప్రత్యేక శిక్ష ణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మములో ఎంపీడీవో వెంకట రామన్ మాట్లా డుతూ గ్రామ పరిశుభ్రత మనందరి బాధ్యత అని, కుటుంబాలన్నీ, గ్రామస్థులంతా అవగాహనతో ముందుకు వచ్చినపుడే ప్లాస్టిక్ రహిత గ్రామ లక్ష్యం సాధ్యమవుతుందని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వా మ్యం ఎంతో ముఖ్యమని, మనమందరం కలసికట్టుగా కృషి చేస్తే మన గ్రామాన్ని పరిశు భ్రమైన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లొల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాధం, డిప్యూటీ ఎంపీడీవో పి.వి.ఆర్.కె. రాజు, పరిపాలనా అధికారి వి. రామస్వరూప్, పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు పాల్గొన్నారు.

## ఆర్నమెంటల్ ఫిష్ ఫార్మింగ్‌కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాం

### జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి–ఐ. పోలవరం

ఆర్నమెంటల్ ఫిష్ ఫార్మింగ్ కు అన్ని విధాలుగా సహా య సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆర్న మెంటల్ ఫిష్ ఫార్మింగ్ రైతు డి. ఎస్ వి వర్మకు హామీ ఇచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని పెదమడి గ్రామంలో ఆర్నమెంటల్ చేపల పెంపక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్వేరియంలో రంగురంగుల ఆర్నమెంటల్ చేపల పెంపకానికి అనువైన రెండు వేల రకాల జాతులలో స్థానికంగా 22 రకాల జాతులు పెంచుతున్నట్లు తెలిపారు. ఈ చేప పిల్లలను ఆల్ ఓవర్ ఇండియా ఎగుమతి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఏపీలో ఆర్నమెంటల్ రంగురంగుల చేప పిల్లలను విక్రయించేందుకు 200 షాపులను ఏర్పాటు చేశారన్నారు. ఏడాదికి సరాసరిన రెండు కోట్ల టర్న్ ఎవరితో ఈ యొక్క ఆర్నమెంటల్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం పనిచేస్తుందన్నారు. ఇటీవల ఆర్నమెంటల్ చేపల కేంద్రం వ్యవస్థాపకుడు డిఎస్వి వర్మ తండ్రి ఎన్ ఎఫ్ టీ బి నుండి కోటి రూపాయలు ఈ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రానికి రుణంగా మంజూరు చేయాలని తను వద్దకు వచ్చారని ఈ పరిశ్ర మ పరిశీలించిన అనంతరం తగు చర్యలను తీసుకునే దిశగా పరిశ్రమ తనిఖీకి రావడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఆర్నమెంటల్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తొలుత జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ వ్యక్తులు 12 యూనిట్లకు సంబంధించిన డ్వాక్రా మహిళలకు సము ద్రపు నాచు పరిశ్రమకు సంబంధించి మంజూరు ఉత్తర్వులను చిరయానం నందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి పివి శ్రీనివాసరావు ఎఫ్డిఓ కే చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి–మామిడికుదురు

మామిడికుదురు మండలం గోగన్నమఠం గ్రామంలో అగ్నికుల చిత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గోదావరి నదిలో మూడు కిలోమీటర్ల బోట్ల పోటీలు జరిగాయి. ఈ పోటీలో సుమారు 70 బోట్లు పాల్గొనడం జరిగినది. ఈ బోట్లు మూడు కిలోమీటర్లు ప్రయాణం చేసి ఎవరైతే ముందు వెళతారు వాళ్లకి ప్రైజ్ మనీ సెలెక్ట్ చేయడం జరిగింది. మొదటి బహుమతి ప్రెస్సింగ్ భైరవ స్వామి రెండవ బహుమతి కాలాడి సాహెబ్ మూడో బహుమతి కాలాడి సత్తిబాబు గెలుచుకున్నారు. వీళ్ళకి ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో అగ్నికుల చిత్ర సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి చింతా శ్రీనివాస్, పట్ట నరసింహామూర్తి. అరదాని శ్రీనివాస్ జగతాని సత్యనారాయణ, పట్టా వెగ్రియా మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## జగ్గంపేటలో ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

### ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రజా దర్బార్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజాభూమి ప్రతినిధి–జగ్గంపేట

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులువ్యాఖ్యానించారు. శుక్రవారం జగ్గంపేట క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు హాజరై వినతులు, పిర్యాదులు అందజేశారు. అందరి సమస్యలు ఓపికగా వింటూ ఎమ్మెల్యే వారి వద్ద నుంచి వినతులు స్వీకరిం చారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందుంటానన్నారు. ప్రజా దర్బార్ వేది కను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాల న్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 20 వినతులు ప్రజల నుంచి అందగా పలు సమస్య లను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట కార్యాలయంలో ప్రతి శుక్రవారం ప్రజ సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలందరికీ తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర టీం ద్వారా నియమించి ఎప్పటికప్పుడు జగ్గంపేట నియోజవర్గ సమస్యలు ప్రభుత్వా నికి నివేద ఇస్తారని అన్నారుఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, కన్నబాబు, జనపరెడ్డి బాబు, బుర్రి సత్తిబాబు, నీలం శ్రీను, సుం కవిల్లి రాజు, పాండ్రంకి రాంబాబు, అనుకుల శ్రీకాంత్, చింతల రవికాంత్, కంచుమర్తి రాఘవ, చిట్యాల బాబ్జి, కందుల జమ్మి, మారిశెట్టి రాధా, తదితరులు పాల్గొన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్ స్పెషల్ డ్రైవ్



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా థీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ ప్రగతి సాధించే దిశగా పంచాయతీరాజ్ కమిషనర్ వి ఆర్ కె కృష్ణ తేజ ఆదేశాల మేరకు విఆర్ పురం మండలంలో వడ్డీగూడెం గ్రామపంచాయతీ పరిధిలోనీ విఆర్ పురం గ్రామంలో అన్ని వీధులలో పరిశుభ్రత కార్యక్రమాన్ని, మండల పరిధిలోని అన్ని పంచాయతీల గ్రీన్ గార్డ్స్ ద్వారా శిక్షణలో భాగంగా శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్ర మమును మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి ఇమ్మానుయేల్ పర్యవేక్షణలో వడ్డిగూడెం పంచాయతీ సర్పంచ్ సోడే. నర్సమ్మ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం పారిశు ధ్య కార్మికులను స్తానిక నాయకులు, అధికారులు టవల్లు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో స్థానిక జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, కూటమి నాయకులు టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు ములకల సాయికృష్ణ, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, బీజేపీ మండల అధ్యక్షుడు ముత్యాల రాంబాబు, టీడీపీ ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, బీరక ప్రకాష్ రావు, సత్యనా రాయణ, రాజు, అన్ని పంచాయతీల సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## దొంతికుర్రు లో దింపు కార్మికుడు మృతి

ప్రజా భూమి ప్రతినిధి–కాట్రేనికోన



కాట్రేనికోన మండలం దొంతి కుర్రు గ్రామంలో శుక్రవారం దింపు కార్మికుడు మృతి చెందాడు. దొంతికుర్రు మెయిన్ రోడ్డు పక్కన కొబ్బరి చెట్టు ఎక్కి దింపు తీస్తుండగా మోకు అదుపుతప్పింది. వేలాడుతుండగా మరొక దింపు కార్మికుడు చెట్టు ఎక్కే లోపు కర్రీ అప్పలరాజు అనే దింపు కార్మికుడు కింద పడి మృతి చెందాడు. స్థానికులు 108కి సమాచారం ఇచ్చారు. 108 అక్కడికి చేరుకునే లోపు అతడు మరణించినట్లు స్థానికులు తెలుపుతున్నారు. విశాఖపట్నం నుండి వచ్చి గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో అప్పలరాజు దింపులు తీస్తుంటాడని వారు తెలిపారు. బంధువులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## చిర్రయాణంలో ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవం

### సముద్రపు నాచు సాగు యూనిట్లను ప్రారంభించిన కలెక్టర్ మహేష్ కుమార్, ఎమ్మెల్యే బుచ్చిబాబు



ప్రజా భూమి ప్రతినిధి –కాట్రేనికోన

సముద్రపు తీర ప్రాంత మ త్స్యకారులు డ్వాక్రా మహిళలు సముద్ర నాచు పీతలు ఆర్న మెంట్ చేపలు పెంపకంపై ప్రత్యేక ఫోకస్ పెట్టి అధిక ఆదాయాన్ని ఆర్జించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. శుక్రవారం చిర్రయానం తీర ప్రాంతం లో తొలిదశలో 12 యూనిట్లుకు సంబంధించి ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సముద్రపు నాచు సాగు యూనిట్లను ఆయన ప్రారంభిం చారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సముద్రపు నాచు తయారీ ప్రత్యా మ్నా య జీవనోపాధిగా నిలుస్తుంద న్నారు తదుపరి దశలో పది యూనిట్లు పీతలు పెంపకానికి చర్యలు తీసుకుంటామని తదుపరి 7 యూని ట్లు రంగు (ఆర్న మెంట్) చేపల పెంపకానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు మొత్తం 29 యూనిట్లు రూ 11 లక్షల 10 వేల అంచనా వ్య యంతో చేపట్టినట్లు తెలిపారు. సముద్రపు నాచు సాగు యూ నిట్కు రూ18,000 పెట్టుబ డి వ్యయంగా నిర్ధారించగా దీనిలో గ్రీన్ క్లైమేట్ ఫండ్ సబ్సిడీగా రూ 11,662 లు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద సబ్సిడీ గా రూ 6,338 లు అందించనున్నారు దీనికి అదనంగా డ్వాక్రా రుణం కూడా అందిస్తారని తెలిపారు. పీతల యూనిట్కు పెట్టుబడి వ్యయం రూ 19,404 కాగా దీనిలో గ్రీన్ క్లైమేట్ ఫండ్ సబ్సిడీ రూ 19, 404లు లభిస్తుందన్నారు. రంగు చేపల పెంపకం యూనిట్కు లక్ష పెట్టుబడి వ్యయం కాగా, దీనిలో గ్రీన్ క్లైమేట్ సబ్సిడీ రూ 45,948 లు, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద 54,052 రాయితీగా లభిస్తుందన్నారు . తొలు త మత్స్యకార డ్వాక్రా లబ్ధిదారు మహిళలతో ముచ్చ టిస్తూ సముద్రపు నాచు పీతలు రంగు చేపలు తయారీ వల్ల కలిగే లాభాలను ప్రయోజనాలను ఆయన అడిగి తెలుసుకున్నా రు మత్స్య సంపద పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు అదేవి ధంగా స్థానికంగా ఏర్పా టు చేసిన ఎగ్జిబిషన్ తిలకించి పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం తుఫాన్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ సముద్రపు నాచు పర్యావరణానికి వ్యవసాయానికి రెండు కోణాల నుండి దీర్ఘకాలి క లాభాలను అందిస్తుందన్నా రు ఈ ప్రకృతి సహజమైన నాచు తయారీకి తక్కువ పెట్టుబ డితో అధిక లాభ దాయకతను అందించే తాజా వ్యవసాయ అవకాశంగా భావిం చాల న్నారు. తక్కువ పెట్టు బడితో కేవలం 45 రోజుల కాలవ్యవధిలో అధిక ఆదా యాన్ని పొందవచ్చునన్నా రు. పలువురు శాస్త్రవేత్తల అధ్య యనం తర్వాత అనువైన ప్రాంతాలను ఎంపిక చేసి సాగు చేప ట్టినట్లు తెలిపారు. ఈ సముద్రపు నాచు తయారీకి అనువైన ఉష్ణోగ్ర తలు, ఉప్పు శాతం ఉన్న నీటి పరిసరాలలో మంచి ఫలితాలు ఇస్తాయ న్నారు. స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ గంగ పుత్రుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక గా మత్స్య పరిశ్రమ నిలుస్తోందన్నా రు మత్స్య ఉత్పత్తులు పెంపు సాంకేతికత ప్రోత్సాహానికి ప్రభుత్వం కృషి చేస్తూ నీలి విప్లవం సాధించే దిశగా ముందడుగు వేస్తోంద న్నారు గంగపుత్రులందరికీ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు గంగపుత్రుల జీవనో పాధికి కుటుంబాల భద్రత కోసం ప్రభుత్వం అంచెలంచెల కట్టు బాటుతో కృషి చేస్తుంద న్నారు. ఆధునిక సాంకేతికతను అందుబాటు లో తేవడానికి కృషి జరుగుతుందన్నారు ఆక్వా రంగం మరింత పురోగమించేలా ప్రత్యేక ప్రణా ళికలు రూపుది ద్దుకుంటున్నాయన్నారు. చేపల వేట నిషేధిత సమయంలో జీవనభృతిని రూ 20000 లకు పెంచినట్లు తెలిపారు గంగ పుత్రులకు ఇంధన రాయితీలు ఇస్తున్నట్లు తెలి పారు గంగ పుత్రుల అభివృద్ధి, భద్రత ఆత్మ గౌరవం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలన్నారు ఈ సాగుకు ప్రభుత్వ పథకాల ద్వారా రాయితీలతో కూడిన ఆర్థిక మద్దతు ఇవ్వ బడుతుందని ఈ ఉత్పత్తు లను సేంద్రియ ఎరువుగా భూ సారాన్ని పెం చుతుందన్నారు. ఈ ఉత్పత్తుల వల్ల మొక్కలకు తెగుళ్లను తట్టుకునే శక్తి లభిస్తుందని పశు గ్రాసంగా చేపలకు కోళ్లకు మేతగా నాచు ఉపయోగపడుతుందన్నారు ఇందులో ఐరన్ మెగ్నీషి యం జింక్ వంటి ఖనిజాలు ఉంటా యని వీటితో ఔషధ పదార్థాలు పోషక పదా ర్థాలు తయారు చేయవచ్చునన్నారు. ఆర్డిఓ కే మాధవి ప్రసంగిస్తూ సముద్రపు నాచు కార్బన్ ఆకర్షించి నీటిని శుభ్రం చేయడంలో సహాయ పడి సముద్ర జీవులకు కార్బన్ ము ప్పును తగ్గిస్తుందన్నారు. తీర ప్రాంత మహిళలు మత్స్యకారి కుటుంబాలకు భరోసా ఇవ్వ డమే కాకుండా వేగంగా ఆదాయ వృద్ధికి అవకాశా లు మెండుగా ఉన్నాయన్నారు. డ్వాక్రా సంఘాలకు ఈ సాగుకై రుణాలు కూడా అం దించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్ర మంలో డి ఆర్ ఓ కే మాధవి, జిల్లా మత్స్య శాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు, డి ఆర్ డి ఎ పి డి జయచంద్ర గాంధీ మత్స్య శాఖ ఏడి వర్ధన్ ఎఫ్ డి ఓ. కె చలపతి, తహసీల్దార్ రవి కిరణ్, గుత్తుల సాయి, ఆక్వా బోర్డు డైరెక్టర్ లు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, విత్తనాల బుజ్జి, స్థానిక సర్పంచ్ ఓ మంగాదేవి, దండుప్రోలు సత్యం, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పచ్చదనం.. శుభ్రతకు శ్రీకారం

## - 'క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్' కార్యక్రమాలు ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

గ్రామపంచాయతీల్లో పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ కూటమి ప్రభుత్వం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పేరుతో 21 వ తేదీ గురువారం నుంచి నెలరోజులపాటు ఎంపిక చేసిన గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందుకు నియోజకవర్గంలో ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులకు ఇటీవల శిక్షణ ఇచ్చారు.

**మండలానికి ఓ పంచాయతీ నమూనా:** శిక్షణ పొందిన అధికారులు తమ పరిధిలోని ఒక గ్రామాన్ని ఎంచుకుని పచ్చదనం పరిశుభ్రత, ఇతర అంశాల్లో ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతారు. దాన్ని ఆదర్శంగా చూపి మిగిలిన గ్రామాలను తీర్చిదిద్దాలి. కార్యాచరణకు పంచాయతీల నుంచి ప్రత్యేక నిధులు కేటాయించేలా చర్యలు చేపట్టాల్సి ఉంది. అవసరమైన పంచాయతీల్లో తాత్కాలిక పద్ధతిపై పారిశుద్ధ సిబ్బందిని నియమించి పచ్చదనం మెరుగునకు చర్యలు తీసుకోవాలి. ప్రతి మండల స్థాయి అధికారి వారి పరిధిలో వారంలో ఒక గ్రామాన్ని పర్యవేక్షించాలి.

**గ్రామాలను అభివృద్ధి చేస్తాం:** ఎంపిక చేసిన ఆదర్శ పంచాయతీల్లో కార్యదర్శులకు శిక్షణ ఇచ్చామని గుంతకల్లు నియోజకవర్గ పరిధిలోని గుత్తి, గుంతకల్లు, పామిడి మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు(ఎంపీడీఓలు) ప్రభాకర్ నాయక్, దేవదాసు, తేజస్విని తెలిపారు. ఈ మేరకు గురువారం వారు 'ప్రజాభూమి' ప్రతినిధితో మాట్లాడారు. గుత్తి మండలంలో బసినేపల్లి,



గుంతకల్లు మండలంలో ఎన్. తిమ్మాపురం, పామిడి మండలంలో ఎద్దులపల్లి గ్రామాలను ఎంపిక చేశామన్నారు. హరిత రాయబారులంతా ఎంపిక చేసిన ఈ గ్రామాలకు చేరుకుని ప్రతి ఇంటికీ వెళ్లి తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తారు. సిబ్బందికి చెత్త నుంచి సంపద తయారీపై అవగాహన కల్పిస్తారన్నారు. దశలవారీగా అన్ని గ్రామాలకు కార్యక్రమాలు వర్తింప జేస్తామన్నారు.

## లేపాక్షి పీహెచ్సీలో గర్భవతులకు అన్నదానం

ప్రజా భూమి, లేపాక్షి:



మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భవతులకు లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకట చిరంజీవి 45 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా గర్భవతులకు మధ్యాహ్నం పౌష్టికాహారాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ, రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భవతులకు తన జీవితకాలం పౌష్టికాహారాన్ని అందచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎండిఎం ఏడి

ప్రజాభూమి, లేపాక్షి :



మండల కేంద్రంలోని పలు పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని జిల్లా మధ్యాహ్న భోజన అసిస్టెంట్ డైరెక్టర్ 2 వినయ్ మోహన్ ఆకస్మిక తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ఎన్ఎస్ఆర్వో ఓరియంటల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల, ఎంపీపీ మెయిన్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి రుచి చూచారు. మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉన్నదని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని ఎండిఎం ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఎండిఎం స్టాక్ రిజిస్టర్ లతోపాటు స్టాక్ లను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం పై ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా ఎండిఎంలపై వేటు తప్పదు అన్నారు. ఏడి వెంట ఎంఈఓ లు నాగరాజు, కుళ్లాయప్పలు ఉన్నారు.

## పోలీ పాడ్యమి దీపోత్సవం- భక్తిశ్రద్ధల మధ్య ముగింపు

ప్రజాభూమి, ముదిగుబ్బ



మార్గశిర శుక్ల పాడ్యమి పురస్కరించుకుని ముదిగుబ్బ చెరువులో ఆర్యవైశ్య సంఘం మహిళలు శుక్రవారం సాంప్రదాయబద్ధంగా పోలీ పాడ్యమి దీపోత్సవాన్ని నిర్వహించారు. కార్తీక మాసం పొడువునా దీపాలను వెలిగిస్తూ హరిహరారాధన చేసిన మహిళలు, అమావాస్య మరుసటి రోజున శుక్రవారం వేకువజామున ముదిగుబ్బ పాత ఊరు సమీపాన చెరువు స్నానం ఆచరించి పుణ్యదీపాలను జలంలో ప్రవహింపజేశారు. పోలీ పాడ్యమి సందర్భాన పోలేమ్మకు అంకితమైన దీపాలను స్వర్గస్తులైన పెద్దల ఆత్మశాంతి కోసం సమర్పించాంఅని మహిళలు భావోద్వేగంగా పేర్కొన్నారు. రంగురంగుల దీపాలతో చెరువుపరిసరం మరింత ఆహ్లాదకరంగా, ఆధ్యాత్మిక వెలుగులతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైస్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలు పోలేపల్లి సునీత లక్ష్మి, అలాగే శ్రీవల్లి, రాధా, సువర్ణ, స్వర్ణ, యశోద, మాధవి, లక్ష్మి, భాను తదితర మహిళలు పాల్గొన్నారు.

## మాతృభూమి కోసం అశువులు బాసిన మహా వీరుడు టిప్పు సుల్తాన్

### -జయంతి ఉత్సవాల్లో పట్టణ సిఐలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మాతృభూమి కోసం అశువులు బాసిన మహా వీరుడు షహీద్ టిప్పు సుల్తాన్ అని, అతన్ని ఆదర్శంగా తీసుకొని దేశ భద్రత కోసం యువకులు ముందుకు రావాలని పట్టణ సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీంలు పిలుపునిచ్చారు. టిప్పు సుల్తాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని గుడ్డం అటో స్టాండ్ లో టిప్పు సుల్తాన్ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐలతో పాటు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, జామీయ మసీదు ముతవల్లీ అస్లాం, ఎస్.డి.జి.ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర కుమార్, ప్రభుత్వ ఖాజీ అబ్దుల్ మాలిక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షత వహించారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ, మాతృభూమి కోసం చిట్టచివరి వరకు బ్రిటిష్ వారితో చివరి వరకు పోరాటం చేసిన గొప్ప వ్యక్తి టిప్పు అన్నారు. టిప్పుసుల్తాన్ 17 సంవత్సరాల వయసు నుండే పోరాట పటిమను ప్రదర్శించిన గొప్ప వీరుడన్నారు. శృంగేరి శారదా మాత పీఠాన్ని మరాఠాలు ధ్వంసం చేసి దోచుకొంటే టిప్పు సుల్తాన్ వారిని హతమార్చి హిందూ దేవాలయాలు రక్షించి, మత సామరస్య పాలకుడిగా పేరుగాంచారని కొనియాడారు. జమీందారు పట్టాలను రద్దు చేసి లక్షలాది ఎకరాల భూములను దళితులకు, పేద రైతులకు పంచిన సామ్యవాద పాలకుడని వివరించారు. పట్టు సాగును మొట్ట మొదట ప్రోత్సహించి, దీనిపై రైతులకు అవగాహన పెంచారన్నారు. నౌకాశ్రయం, నౌకాయాన పరిశ్రమ. మొదటి రాకెట్ పరిజ్ఞానం నిర్మాణం చేసిన మేధావి టిప్పు సుల్తాన్ అన్నారు. మ సీదు నుండి అజాన్ పిలుపు, రంగనాథ దేవాలయం నుండి గుడి గంటలు ఒకేసారి రెండు చెవుల్లో వినబడాలని కోరుకునే పరమత సహనం గల పాలకుడని, మూఢచారాల పేరిట దౌర్జన్యాలను చేస్తే కఠిన చట్టాలతో దుర్మార్గులను ఎదుర్కొన్న చైతన్యవాది టిప్పు సుల్తాన్ అని యువకులకు వివరించారు. అనంతరం అతిథులు ప్రసంగించారు. హిందూపురం సర్కిల్ ఇన్ స్పెక్టర్ రాజగోపాల్ నాయుడు యువకుల భవిష్యత్తు అభివృద్ధి పై చేసిన ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. అనంతరం వేదికపై ఉమర్ ఫారూఖ్ ఖాన్ కుల మతాలకు అతీతంగా దేశ భక్తి. జాతీయ సమైక్యత, దేశ సుస్థిరత, దేశ అభివృద్ధి. మత సామరస్యం పరమత సహనం, సోదరభావం. వసుధైక కుటుంబం షహీద్ టిప్పు సుల్తాన్ ఆశయాలు వర్ధిల్లాలి అని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరిని టిప్పుసుల్తాన్ అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ శ్రీరాములు, కొల్లకుంట అంజి, ఎరుకుల హక్కుల సంఘం వెంకటరమణ, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మూర్తి, టిప్పుసుల్తాన్ అభిమాన సంఘం నాయకులు అన్సార్, ఉమర్, సాఖీబ్, అల్లు, ఇమ్రాన్, కలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజానీకానికి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని.. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ మేరకు గురువారం గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ - వైద్య ఆరోగ్యశాఖ నూతనంగా మంజూరైన ప్రత్యేక నవజాత శిశు విభాగాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. వెనుకబడిన ప్రాంతాల జాబితాలో గుంతకల్లు నియోజకవర్గం కూడా ఉందన్నారు. ఈ కారణంగా సామాన్య ప్రజలు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత్యంతరం లేక కర్ణాటకలోని బళ్లారి లేదా బెంగుళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. అప్పుడే పుట్టిన చిన్నారులు అనారోగ్యానికి గురైతే దూరప్రాంతాలకు వెళ్లాలంటే సామాన్యులకు సాధ్యమయ్యే పని కాదన్నారు. వెనుకబడిన గుంతకల్లు నియోజకవర్గంలో మెరుగైన వైద్య సౌకర్యాలతో పాటు ఇతర అన్ని రంగాల అభివృద్ధికి చొరవ చూపాలని తాను పలుమార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆయా శాఖల మంత్రుల దృష్టికి తెచ్చానని గుర్తు చేశారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని పలు ప్రభుత్వ ఆసుపత్రులకు 8 ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాలను మంజూరు చేసిందన్నారు. ఇందులో గుంతకల్లు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి కూడా ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని గుంతకల్లు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఇక్కడి వైద్యులు, సిబ్బంది వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఏ.బి.వి.ఎస్. శ్రీనివాస్, తహశీల్దారు ఎస్. రమాదేవి, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జయ వర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు, గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి, గుంతకల్లు సింగిల్ విండో అధ్యక్షుడు తలారి మస్తానప్ప, గుంతకల్లు మండల టిడిపి కన్వీనర్ రామన్న చౌదరి, టిడిపి కౌన్సిలర్లు,ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ గ్రాఫ్ పాతాళానికి పడిపోయింది.. ఎమ్మెల్యే పరిటాల సునీత

### రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం - ప్రజల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సునీత

### విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి - ప్రజల్ని పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దన్న సునీత





ప్రజా భూమి, ధర్మవరం



ప్రజల్లో వైసీపీ గ్రాఫ్ పాతాళానికి పడిపోయింది కాబట్టే.. తమ గ్రాఫ్ పడిందని ప్రచారం చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ మండలానికి సంబంధించిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇందులో ముఖ్యంగా రోడ్లు, సాగునీరు, తాగునీరు, భూ సమస్యలు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు, పింఛన్లు, దారి సమస్యలపై ఆర్జీలు వచ్చాయి. ఎమ్మెల్యే సునీత ప్రతి ఒక్కరితో మాట్లాడి.. వారి సమస్యకు పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని సమస్యలకు అక్కడే పరిష్కారం చూపించారు. పీఏబీఆర్ కాలువ నుంచి చియ్యేడు చెరువుకు నీరు ఇవ్వాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. కక్కలపల్లి, రాచానపల్లి, ఇంద్రజిత్ నగర్, సోమలదొడ్డి, సదాశివ కాలనీలో 600 కుటుంబాల వారికి ఇళ్ల పట్టాల మంజూరు చేయాలని సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతపురం రూరల్ ఎంఆర్ఓ కార్యాలయాన్ని గతంలో టవర్ క్లాక్ సమీపంలో ఉన్న ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కళ్యాణదుర్గం రోడ్డు నుంచి బళ్లారి రోడ్డు మధ్యలో విద్యుత్ లైన్ లు చాలా క్రిందికి వేలాడుతున్నాయని.. దీనివల్ల స్కూల్ బస్సులకు, వాహనాలకు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. విద్యారణ్య నగర్ లో సుమారు 380 కుటుంబాలు నివసించే చోట ఇళ్ల పైభాగాన విద్యుత్తు లైన్లు ఉండడంతో ఇప్పటికే 15మంది వరకు మరణించారన్నారు. అయితే రూరల్ మండలంలో విద్యుత్ శాఖ ఏఈ పని తీరుపై ఎమ్మెల్యే సునీత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏసమస్య చెప్పిన సరిగా స్పందించడం లేదన్నారు. ఎస్.కె.యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మినిమం స్కేల్ ఉద్యోగులకు 4వేల రూపాయలు జీతం పెంచే విషయం పై విజ్ఞప్తి చేశారు. ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, బాలలపై వేధింపులు, అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లు వంటి కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజలను, రైతులను అధికారులు తమ చుట్టూ తిప్పుకోవద్దన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే ఎక్కువ శాతం సమస్యలు స్థానికంగానే పరిష్కారమవుతాయన్నారు. ఎక్కువ శాతం రెవెన్యూ సమస్యలున్నాయని.. వీటిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అన్నదమ్ములు, రహదారి సమస్యలు వంటి వాటి మీద గ్రామ పెద్దలు చొరవ తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాలపై ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చాయని.. ఇప్పటికే సర్వే కూడా పూర్తి చేశారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాల కారణంగానే కాస్త ఆలస్యమవుతోందన్నారు. ప్రతి నిత్యం తాము అధికారులకంటే ఎక్కువగా ప్రజల మధ్య ఉంటున్నామన్నారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామని..గతంలో వైసీపీ నాయకులు ఏ రోజైనా ఇలా ప్రజల మధ్యకు వచ్చారా అని నిలదీశారు. వారి గ్రాఫ్ ఇప్పటికే ప్రజలు తుడిపేశారని.. రానున్న రోజుల్లో ఆ పార్టీ మనుగడే కష్టమని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## విద్యార్థులు ఇష్టంతో చదవాలి -స్థాయికి అనుగుణంగా విద్యా బోధన ఉండాలి-ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అప్పుడే చదివిన చదువు గుర్తుంటుందని వైద్యులు పేర్కొన్నారు. అదే విధంగా ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల మానసిక స్థాయికి అనుగుణంగా, వారికి అర్థం అయ్యే విధంగా విద్యా బోధన ఉండాలని సూచించారు. మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో పదవ తరగతి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు శుక్రవారం పాంచజన్య పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ ఫిజిషియన్ డాక్టర్ జక్కా నరేంద్ర, సర్జన్ వైద్యురాలు రష్మీ, గైనకాలజిస్టు డాక్టర్ కరీష్మాలు పాల్గొని అందరికి వైద్య పరీక్షలను నిర్వహించారు. అవసరమైన వారికి మందులను పాఠశాల తరపున అందించారు. ఈ సందర్భంగా పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ, ఆరోగ్యానికి మించిన సంపద లేదనే నానుడితో ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులతో పాటు పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బందికి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని కన్నా ముందే అవసరమైన అన్ని పరీక్షలను నిర్వహించడంతో పాటు వైద్యులు సూచించిన మందులను అందరికి అందిస్తామన్నారు. ప్రధానంగా పబ్లిక్ పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యగంగా ఉంటే మంచి మార్కులు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వైద్యులు రష్మీ, కరీష్మాలు విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, సాత్వికమైన అహారాన్ని తీసుకొని, తగినంత విశ్రాంతి కూడా అవసరమని, కష్టపడి శ్రద్ధగా చదువుకున్నట్లయితే ఉన్నత స్థాయికి చేర కోవచ్చునని సూచించారు. అదే విధంగా విద్యార్థులు సమాజంలో ఏ విధంగా నడుచుకోవాలో, ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ వహించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనల ప్రకారం నడుచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి.ఎస్. నంద కుమార్, హెచ్ఎం గా యత్రి, ఎ.ఓ. భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర. ఏ హెచ్ఎంలు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు-హైకోర్టు న్యాయవాది బాలాజీ యలమంజుల

ప్రజాభూమి, హిందూపురం టౌన్



న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు తన వంతు కృషి చేస్తానని హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి బాలాజీ యలమంజుల పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ ఎన్నికల నేపథ్యంలో బరిలో ఉన్న బాలాజీ శుక్రవారం హిందూపురంలో న్యాయవాదులు కలిసి మద్దతు అభ్యర్థించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు సుదర్శన్, రాజశేఖర్, సిద్దు, శివశంకర్ తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. అంతరం బాలాజీ సీనియర్ న్యాయవాదులతో పాటు జూనియర్ న్యాయవాదులను కలిసి ఎన్నికల్లో తనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తాను ఎన్నికల్లో గెలిచిన తర్వాత న్యాయవాదుల సంక్షేమ కోసం కృషి చేస్తానన్నారు. త్వరలో జరిగే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రసాద్ రెడ్డి, కృష్ణమూర్తి, జగదీష్, సందీప్, పవిత్ర, భాగ్యలక్ష్మి, షాబాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాధవరంలో 'డ్రై డే ఫ్రైడే' - దోమల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపు

ప్రజాభూమి ఒంటిమిట్ట:

మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పార్వతీపురం గ్రామంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా దోమ పుట్టే నీటి నిల్వలు లేకుండా, ప్రతి ఒక్కరూ దోమతేరా వలలో నిద్రించే అలవాటు చేసుకోవాలని ఆయన కోరారు ఇకపోతే, కుష్ఠు వ్యాధి సర్వే లో భాగంగా వైద్య బృందం గ్రామమంతా పర్యటించి వ్యాధిగ్రస్తులను పరామర్శించింది. డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి కుష్ఠు లక్షణాలు ఉన్న వారిని గుర్తించాల్సిన బాధ్యత






ఆరోగ్య సిబ్బందిపై ఉందని చెప్పారు ఫిజియోథెరపిస్టు మనోహర్ మాట్లాడుతూ చేతులు, కాళ్లలో వంకరలు, వంగిన లక్షణాలు కనిపించే రోగులు తప్పనిసరిగా ఫిజియోథెరపీ తీసుకోవాలని సూచించారు. లెప్రసీ సర్వే సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు 'స్పర్శ ఉన్న పొడులు' మరియు 'స్పర్శ లేని పొడులు' గురించి అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి జి. వెంకట రెడ్డి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించడం ద్వారా దోమల పెంపకానికి అనువైన నీటి నిల్వలను తొలగించవచ్చని తెలియజేశారు. సిద్దవటం సబ్‌యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బారాయుడు మాట్లాడుతూ ప్రతి సోమవారం గ్రామాల్లో దోమల పెరుగుదలకు కారణమయ్యే నిల్వలను గుర్తించి ఏపీ హెల్త్ యాప్ ద్వారా సమస్యలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రై డేను తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, డిప్యూటీ డాక్టర్ రవిబాబు, ఫిజియోథెరపిస్ట్ మనోహర్, డాక్టర్ శివకుమార్, అమీ ఓ జి. వెంకట రెడ్డి, సబ్ యూనిట్ అధికారి సుబ్బారాయుడు, సురేశ్ కుమార్, రాఘవ, హెల్త్ సూపర్వైజర్లు డి. రమణయ్య, జ్యోతి, కల్యాణ్ కుమార్, పద్మ, ఆశా కార్యకర్తలు వెంకట సుబ్బమ్మ, అదిలక్ష్మమ్మ, ఇమామ్ బీ తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు ధోరణితో కూటమి ప్రభుత్వం

- జగనన్న హౌసింగ్ కాలనీలో పేదప్రజల ఇళ్ల నిర్మాణాలు ఆగిపోవడానికి చంద్రబాబు ప్రభుత్వమే కారణం
- నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి
- ఆర్డీవోకు వినతిపత్రం అందించిన వైకాపా నాయకులు





ప్రజాభూమి,పులివెందుల

పులివెందులపై కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కక్ష సాధింపు చర్యలు చేప ట్టాడని, జగనన్న హౌసింగ్ కాలనీలో పేద ప్రజల ఇళ్ల నిర్మాణం ఆగిపోవడానికి ప్రధాన కారణం చంద్రబాబు నాయుడు ప్రభుత్వమేనని, కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చి 18 నెలలు అవు తున్న ఇంతవరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉందని, నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణాల ను తొందరగా పూర్తి చేయాలని మున్సిప ల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిప ల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ అధ్యక్షు డు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ చైర్మన్ రసూల్ ,పట్టణ ఉపాధ్యక్షు లు కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్ లు అన్నా రు. శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ చిన్నయ్యను కలిసి వినత పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇల్లు లేని పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాలన్న సంకల్పంతో జగనన్న కాలనీ ఏర్పాటు చేయడం జరిగింది అన్నా రు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి కులం చూడలేదు, మతం చూడలేదు, పార్టీ చూడకుండా ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం పోయిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇండ్లు అలాగే నిలబడిపోయాయని కూటమి ప్రభు త్వం అధికా రంలోకి వచ్చే 18 నెలలు అవుతున్న ఇంతవరకు వాటి గురించికూటమి నాయకులు పట్టించుకో కపోవడం దారణమన్నారు. లబ్ధిదారుల నుండి 35000 డబ్బులు రాబట్టిన మాట వాస్తవ మే అన్నారు. లబ్ధిదారులు కట్టిన డబ్బులు 9 కోట్ల రూపాయలు మున్సిపల్ కమిషనర్ అకౌంట్లోనే ఉందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో టిట్కో ఇల్లు నిర్మిస్తామని కనీసం లబ్ధిదారులకు మట్టి గడ్డ కూడా చూపించలేదన్నారు. లబ్ధిదారుల నుండి 15000 నుండి 20వేల వరకు డబ్బులు రాబ ట్టడం కూడా జరిగిందన్నారు. ఇప్పుడు జగనన్న ఇండ్లు శాంక్షన్ అయిన వారికి వారు కట్టిన డబ్బులు మినహాయిం చి మిగతా డబ్బులు కట్టించుకోవడం జరిగిందన్నా రు. జగనన్న ప్రభుత్వంలో 140 కోట్లు ఖర్చు చేసి కరెంటు లైన్లు,రోడ్లు, డ్రైనేజీ, వాటర్ లైన్లు అన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. కేవలం 20 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే 8,000 ఇండ్లు పూర్తవు తాయన్నారు. గృహ నిర్మాణాలు వెంటనే ప్రారంభిం చక పోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో పోరాటం మరింత తీవ్రతరం చేస్తాం అన్నారు. గత వైకాపా ప్రభుత్వం లో పూర్తి అయిన 800 పై చిలుకు గృహాల్లో కూడా లబ్ధిదారులు గృహ ప్రవేశం చేయలేని పరిస్థితి ఉందన్నారు. జగనన్న ప్రభుత్వం లోనే దాదాపు 70 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. వైకాపా ప్రభుత్వం పోయిన వెంటనే కొంత మంది దుండగులు అక్కడ ఉన్న కడ్డీలు,సిమెంటు, ఇసుక, కంకర, ఇటుకలు, లాంటి వస్తువులను వేరే చోటికి తరలించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిలబడి పోయిన పేద ప్రజల ఇళ్ళను వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ సుధీకర్ రెడ్డి, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్,చంద్ర మౌళి, నాగరాజు, మస్తాన్ వల్లి, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, లక్ష్మీ ప్రసన్న, గుల్జార్, పాల్గొన్నారు

## ఆదినారాయణ రెడ్డిని విమర్శించే స్థాయి వరప్రసాద్ ది కాదు

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**



ప్రజాభూమి, వేముల

జమ్మలమడుగు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి ని విమర్శించే స్థాయి పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ది కాదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు వేంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడో కడపలో ఉన్న నిన్ను పులివెందులకు తీసుకొచ్చి కౌన్సిలర్ తోపాటు మున్సిపల్ చైర్మన్ గా చేసిన పార్టీకి వెన్నుపోటు రాజకీయాలు చేయడం నీకు అలవాటు అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో డబ్బులకు అమ్ముడుపోయి వివేకానంద రెడ్డికి వెన్నుపోటు పొడిచింది ఎవరన్నది పులివెందుల ప్రాంత ప్రజలకు తెలుసని అన్నారు. టిడిపి నాయకులతో చెట్టా పట్టాలు వేసుకొని తిరిగి వారివల్ల ఆర్థికలబ్ధి పొందింది నువ్వు కాదా అని అన్నారు. తాజాగా కేసుల భయంతో టిడిపి పార్టీలో చేరతానని వాళ్లతో మంతనాలు చేసింది నువ్వు కాదా అని అన్నారు. నువ్వు టిడిపి వాళ్ళతో చేసే వ్యాపారాల గుట్టు ఎంపీ అవినాష్ రెడ్డి కి తెలిసి నిన్ను మందలించింది వాస్తవం కాదా అని అన్నారు. భూపేష్ రెడ్డి ఆదినారాయణ రెడ్డికి ఎంత విలువ ఇచ్చేది ఆ నియోజకవర్గ ప్రజలకు తెలుసు కానీ మీ పార్టీలోని నాయకులు నీకు ఇచ్చిన విలువను నువ్వు ఎలా తాకట్టు పెడుతున్నావో పులివెందుల ప్రజలకు తెలుసని అన్నారు. దేశ వ్యాప్తంగా 1654 మంది ఎమ్మెల్యేలు కలిగిన భారతీయ జనతా పార్టీ ని విమర్శించే అర్హత నీకు ఉందా అని అన్నారు. మీ పార్టీ నాయకుల వద్ద మెప్పు కోసం మా నాయకులను, బిజెపి ని విమర్శిస్తే సహించేదిలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, బిజెపి సీనియర్ నాయకులు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యుడు ఎన్ సునీల్, సురేష్, దొంతు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆది నారాయణరెడ్డి ఇంటికి వెళ్లాలంటే ముందు బీటెక్ రవిని దాటి వెళ్లాలి

**రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**

**ఒక నాయకుని ఇంటికి వేరొక నాయకుడు వెళితే ఏ విధంగా ఉంటుందో తాడిపత్రిలో చూస్తున్నారు కదా : బీటెక్ రవి**




ప్రజాభూమి,పులివెందుల

వైకాపా నాయకులు ఆదినారాయణ రెడ్డి ఇంటికి వెళ్లాలంటే ముందు బీటెక్ రవిని దాటుకొని వెళ్లాలని, వైకాపా నాయకులు నోరు ఉంది కదాఅని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం మానుకోవాలని, లేదంటే తాడిపత్రి మాదిరి పులివెందుల రావణ కాష్టంలా మారుతుం దని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. శుక్రవా రం టిడిపి కార్యాల యంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం పద్ధతి కాదని, వారు మాట్లాడితే ఇక్కడ చూస్తూ ఊరుకునే వారు లేరని ఆయన అన్నారు. మీకు చేతనైతే పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రయత్నం చేయాలన్నారు. అంతేగాని లేనిపోని మాటలు మాట్లాడడం పద్ధతి కాదన్నారు. సతీష్ రెడ్డి 5 సార్లు పోటీ చేస్తే ఐదు సార్లు ఓడిపోయారని, ఆదినారా యణ రెడ్డి నాలుగు సార్లు పోటీ చేస్తే నాలుగు సార్లు గెలిచారని, ఆదినారాయణ రెడ్డిని విమర్శించే స్థాయి వైకాపా నాయకులకు లేదన్నారు. సంయమ నంతో ఉన్నామంటూ లేకుంటే అని బెదిరింపు ధోరణితో మాట్లాడుతుంటే ఇక్కడ భయపడే వారు ఎవరూ లేరన్నారు. వివేకానంద రెడ్డి మృతి విషయంలో చేయని నేరాన్ని మా మీద నిందారోపణలుచేయడం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. మీ గురించి నాకంటే పులివెందుల ప్రజలకు ఎక్కువగా తెలుసు అని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో పులివెందులలో టిడిపి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. చేత నైతే వైకాపా నాయకులు వారు గెలిచే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబాషా, తూగుట్లమధుసూదన్ రెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

ప్రజాభూమి,పులివెందుల



విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కరించ డమే లక్ష్యం అని చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి,ఆర్థిక సభ్యులు మధు కుమార్ , సాంకేతిక సభ్యులు శ్రీనివాస్ బాబు,విజయలక్ష్మిలు అన్నారు. శుక్రవారం స్థానిక డివిజన్ కార్యాలయం ఆవరణంలో విద్యుత్ ప్రజా కళా వేదిక వద్ద కార్యక్ర మాన్ని ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలను తమ సమస్యగా భావించి తప్పకుండా న్యాయం చేస్తాం అన్నారు.ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ వినియో గదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్నామని వారు తెలిపారు. నిరంతరం విద్యుత్ వినియోగదారులకు నాణ్యమై న విద్యుతు పంపిణీ చేస్తూ ఎక్కడ కూడా సమస్య లు లేకుండా విధులు నిర్వహిస్తున్నామని అలాగే నిత్యం రైతులు, కస్టమర్లతో కూడా సమావేషాలు నిర్వహిస్తూ వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని విద్యుత్తు వినియోగదారులు కూడా మాకు సహకరించి మీ సమస్యల పైన తెలిపితే తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపా రు. ఇంకా ఎవరైనా వినియోగదారులు దీర్ఘకాలిక సమస్యలు ఉంటే రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే వెంటనే సమస్యలను పరిష్కరించే విధంగా అడుగు లు వేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.బి.ఆర్.ఎస్ సంబంధించిన అధికారులు, డి ఈ ప్రసాద్ రెడ్డి, ఏడి ఈ గురు మోహన్ రెడ్డి, ఏడి సుధాకర్ రెడ్డి, ఏ ఏ ఓ ఆఫీసర్ విజయలక్ష్మి, టెక్నికల్ డిపార్ట్మెంట్ ఏఈ హరిణి, ఏఈ జగదీష్ రెడ్డి, రమేష్ రెడ్డి, సబ్ ఇంజనీర్ జాఫర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వాసుదేవాపురం గ్రామంలో విద్యార్థులు తల్లిదండ్రులు పలువురు ఉపాధ్యాయుల సమక్షంలో గత ఎనిమిది సంవత్సరములుగా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులైన చాటకొండు సత్యనారాయణ మరియు గత నాలుగు సంవత్సరముల నుంచి పాఠశాలలో సహ ఉపాధ్యాయులు అయినా కే పుల్లయ్య నాలుగు సంవత్సరాలు పని చేసి ఉన్నారు ఇటీవల బదిలీలలో చాటకొండు సత్యనారాయణ పోరుమామిళ్ల మండలం ఎంపీపీ పాఠశాల చిన్నాయ పల్లెకు బదిలీ అయినారు కే పుల్లయ్య, ప్రమోషన్ మీద సిద్దవరం వెళ్ళినారు వీరిద్దరికీ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటయ్య మరియు కొండి శెట్టి సమక్షంలో వీరి ఇరువురి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయినా గోవింద సహ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వంకమర్రి పాఠశాలకు గ్రంథాలయం వితరణ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కాశి నాయన మండలంలోని వంకమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణిరాజ కుమార్ గ్రంథాలయాన్ని వితరణగా అందజేయనున్నట్లు రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ తెలిపారు. అమెరికాలో నివాసం ఉంటున్న ఫణిరాజకుమార్ 2008లో హరితఫౌండేషన్ స్థాపించి ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు విద్య, ఆరోగ్యము, సైన్సు, గేమ్స్ తదిత రంగాలలో సహాయం చేస్తున్నారు. ఇందులో భాగంగా గత ఏడాది రెడ్డికొట్టాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 60 వేల రూపాయల విలువ చేసే గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ వారంలో వంకమర్రి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైతం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు దాదా పీర్ తెలిపారు. ఈనెల 25వ తేదీ ఫణిరాజ కుమార్ వంకమర్రి కి స్వయంగా వచ్చి గ్రంథాలయాన్ని ప్రారంభిస్తారని దాదా పీర్ తెలిపారు. అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. కాశి నాయన మండలంలోని రెడ్డి కొట్టాల, వంకమర్రి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల లో పఠ నాసక్తిని పెంపొందించేందుకు హరిత ఫౌండేషన్ ద్వారా గ్రంథాలయాలు ఏర్పాటు చేయడంపై ఎంఈఓ లు మహమ్మద్ షఫీ,నిర్మల, హెచ్ఎం రవీంద్రబాబు,వాక చంద్రశేఖర్ ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య మహేష్ కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఒంటిమిట్టలో సీఐ నరసింహరాజుకు మర్యాదపూర్వక సత్కారం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్‌ను ఈరోజు ఒంటిమిట్ట మండలం నాయకులు మర్యాదపూర్వకంగా సందర్శించి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసింహరాజుని కలసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకట సుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ నామాల వెంకటయ్య, టిడిపి సీనియర్ నాయకులు గోసంగి ఐవారయ్య, ఒంటిమిట్ట మండలం క్లస్టర్ అధ్యక్షులు తుమ్మలగుంట ఈశ్వరయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మండలంలోని సమగ్ర పరిస్థితులు, గ్రామాల వారీగా ప్రజల సమస్యలు, చట్టవ్యవస్థ అమలు తీరు, భద్రతా చర్యలు గురించి సీఐతో చర్చించారు. గ్రామాల్లో ఇటీవల చోటుచేసుకున్న చిన్నతరహా వివాదాలు, రోడ్డు భద్రత, యువతలో పెరుగుతున్న అవగాహన, పల్లెల్లో శాంతి భద్రత పరిస్థితులపై వివరణాత్మకంగా తెలుసుకున్నారు. ప్రజలు పోలీసులపై చూపుతున్న విశ్వాసం, సమస్యల పరిష్కార ధోరణి, గ్రామస్థాయిలో పోలీస్–ప్రజల అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు సీఐ నరసింహరాజు నాయకులతో మాట్లాడుతూ, పోలీస్ శాఖ ప్రజల కోసం పనిచేసే వర్గమని, గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకొని తక్షణమే స్పందించే విధంగా పోలీసు వ్యవస్థ పనిచేస్తోందని, గ్రామాల్లో నేర నిరోధక చర్యలను మరింత బలోపేతం చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో ఘనసత్కారం నిర్వహించారు. స్థానిక పోలీసుల సేవలను అభినందిస్తూ, నాయకుల ఈ మర్యాదపూర్వక భేటీ మంచి సందేశాన్ని ఇస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## పట్టణంలోని పలు కాలనీల సమస్యలను ఇన్చార్జి బీటెక్ రవి దృష్టికి తీసుకువెళ్లిన తూగుట్ల మధు

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్య లను మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధు సూదన్ రెడ్డి శుక్రవారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ,రోడ్లు,నీటి సమస్యలపై ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆయనకు వివరించారు. వెంటనే బీటెక్ రవి స్పందిస్తూ అధికారులతో పట్టణంలో నెలకొన్న సమస్యలపై చరవాణిలో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్క రింపజేయాలని వారికి సూచించారు. పులివెందుల మున్సిపాలిటీలో నెలకొన్నసమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో అయ్యప్ప, శివ స్వాములకు భిక్ష ఏర్పాటు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని వైకాపా పట్టణ ఉపా ధ్యక్షుడు,4 వ వార్డ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ శివాలయంలో అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివ రుద్ర స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు భిక్షను సమర్పించారు. ఈ సందర్భంగా విష్ణు, భరత్, విద్యార్థి సంఘం నాయకులు పోరెడ్డి జస్వంత్ రెడ్డి,లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల కు భిక్షను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# అయ్యా ఒక్క సారి ఇటు చూడండి అయ్యా..

## శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్య వైఖరి- తలపా.దామోదరం రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి నందు వైద్యుల నిర్లక్ష్య వైఖరి పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్ కి తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి ఆసుపత్రి నందు జరుగుతున్నటువంటి అవకతవకల పై ఫిర్యాదు చేయడం జరిగినది. డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ..శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి నందు డయాలసిస్ సెంటర్ ను అభివృద్ధి పరచాలని ఆసుపత్రి నందు నిర్మించినటువంటి మరుగు దొడ్లను వాడుకలోకి తీసుకురావలసిందిగా తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి మాట్లాడుతూ.. సుమారుగా నాలుగు నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అత్యవసర వైద్యానికి చిరునామాగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేశారని కానీ వైద్యుల నిర్లక్ష్య ధోరణితో గర్భిణీ స్త్రీలను, అత్యవసర ఎమర్జెన్సీ వైద్య నిమిత్తం వచ్చిన వారిని సిఫారసు రెఫర్ల ద్వారా వేరే వైద్యశాలలకు పంపిస్తూ నిరుపేద రోగులకు ఆర్థిక భారం మోపుతున్నారని అట్టివాటి పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం.వెంకట నరసింహులు, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల.లోకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, కృష్ణమూర్తి, శోభరాజ్, తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులకు చైల్డ్ రైట్స్ పై ఎస్ఏ రైటింగ్, క్విజ్ పోటీలు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం గూడలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ కోట ప్రాజెక్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు చైల్డ్ రైట్స్ పై ఎస్ఏ రైటింగ్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వన్ స్టాప్ సెంటర్ మల్టీ పర్పస్ స్టాఫ్ నగ్మా, కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ముని కుమారి, సూపర్వైజర్ కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చైల్డ్ రైట్స్ కార్యక్రమాల ద్వారా 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఉండే ప్రాథమిక, మానవ హక్కులు గురించి వారికి వివరించడం జరుగుతుందన్నారు.. ఈ హక్కుల ద్వారా పిల్లలు ఆరోగ్యకరమైన జీవితం గడపడం, విద్యను పొందడం, వంటి వాటితో పాటు దుర్వినియోగం, దోపిడీ, హింస నుండి రక్షణ పొందడం వంటి వాటిని ఎదుర్కోగలుగుతారని ఆ దిశగా పిల్లలు అవగాహన కలిగి వుండాలని సూచించారు. అనంతరం చైల్డ్ రైట్స్ పై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, కోటేశ్వరి, రవణమ్మ, శ్రీలక్ష్మీ, మంజుల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# శ్రీసీతా సమేత కోదండ స్వామి దేవస్థానం నందు అయ్యప్ప స్వామి అభిషేకా..పూజలు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం చిట్టేడు గ్రామంలోని శ్రీసీతా సమేత కోదండ స్వామి వారి దేవస్థానం నందు శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం



అయ్యప్ప మాలధారణ చేస్తున్న అయ్యప్ప స్వాములు స్వామి వారికి అభిషేక అర్చనలు



నిర్వహించి అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారిని అలంకరించి బ్రహ్మోత్సవం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి పుష్పాలంకరణలతో బాణాసంచా కాలుస్తూ గ్రామం మొత్తం ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అయ్యప్ప స్వామి మాలాధారణ స్వాములు భక్తులు ప్రజలు ఘనంగా పాల్గొన్నారు...

# గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - కోట




తిరుపతి జిల్లా కోట మండలం కోట పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ఆయన అభిమానులుతో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఆయన అభిమానులు బాణా సంచా వేడుకలతో కేకుని కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. కోట పట్టణంలోని దుకాణదారులు అయనను శాలువాలు, పూల మాలలతో సత్కరించి ఆయనకు పుష్పగుచ్ఛాలు అందచేసి పుట్టిన రోజు శుభాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురం.హరీష్, సారంగం. ప్రసన్నకుమార్, రామారావు, చరణ్, మౌర్య, శివ, వంశీ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు...

# సంయుక్త ఆరోగ్య అవగాహనా సదస్సులు

**ఎంజీఎం హాస్పిటల్స్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో..**

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్




తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఆక్స్ఫర్డ్ డిగ్రీ కాలేజీ విద్యార్థినులకు ఎంజీఎం హాస్పిటల్స్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్త్రీ సంబంధిత ఆరోగ్య అవగాహనా సదస్సులను నిర్వహించారు. ఎంజీఎం హాస్పిటల్స్ స్త్రీ సంబంధిత వైద్య నిపుణురాలు డాక్టర్.లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ..విద్యార్థినులకు ఋతుక్రమ సమయంలో అవసరమగు జాగ్రతలు తీసుకోవలసిన శుభ్రతా విధానాలను గురించి వివరంగా తెలియజేశారు. ప్రతీ విషయంలోనూ అమ్మాయిలు తగు నియమాలను పాటిస్తూ ఆరోగ్యం గా ఉండాలని తెలిపారు. ఎంజీఎం హాస్పిటల్స్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్.ఉమా మహేశ్వర్ రావు మాట్లాడుతూ..క్యాన్సర్ సంబంధిత వాక్సిన్ లు తగు సమయంలో వేసుకుంటూ ఆరోగ్యం గా ఉండాలని తెలిపారు. అలాగే విద్యార్థినులు అడిగిన ప్రతీ సందేహాలకు వివరంగా విశదీకరించారు. ఈ సదస్సులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ మయూర్ మాట్లాడుతూ..రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ప్రతీ జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీలలో నిర్వహించి విద్యార్థినులకు అవగాహన కల్పించడమే ఎంజీఎం హాస్పిటల్స్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ కి, ఆక్సి ఫోర్డ్ డిగ్రీ కాలేజ్ కరెస్పాండంట్ మధుసూదనరెడ్డికి ధన్యవాదములు తెలిపారు...

# ఈదల కాలువలో కొట్టుకు పోయినా రైతు జయరామయ్య

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్



తిరుపతి జిల్లా నారాయణపురం గ్రామానికి చెందిన జయరామయ్య గ్రామ సమీపంలోని ఈదల కాలువలో ఆవులను తీసుకెళ్తూ



ప్రమాదవశాస్తూ కొట్టుకు వెళ్లిన రైతు జయరామయ్య. ఆవులు మాత్రం గట్టు పై ఉండడం మనిషి ఆచూకీ కనపడకపోతే గ్రామస్తులు కాలువ ఇరు వైపులా వెతుకుతున్న జాడ కనబడలేదు. బోరున వినిపిస్తున్న కుటుంబ సభ్యులు, జయరామయ్య కోసం కాలువలో గాలిస్తున్న ఇంకా కనపడని జయరామయ్య ఆచూకీ...

# దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా అమ్ముకునే సదుపాయం

## చేతి వృత్తులకు అండగా.. ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్






తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రాంతంలో చేతి వృత్తులకు నూతన ఉత్సాహాన్ని కలిగించేలా ఒక కీలక నిర్ణయాన్ని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రకటించారు. ఏపీ టూరిజం పరిధిలో నిర్మాణంలో ఉన్న భవనం నందు హస్తకళ కేంద్రంలో చేతి వృత్తులకు, చేనేత కళాకారులకు, కోయ బొమ్మలు తయారు చేసే వారికి దళారీ వ్యవస్థ పూర్తిగా లేకుండా స్వయంగా తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునే సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.

**చేతి వృత్తులకు లాభం - దళారీ వ్యవస్థకు ముగింపు**

చేతివృత్తులు ఇప్పటివరకు ఎదుర్కొంటున్న పెద్ద సమస్యల్లో ఒకటి దళారుల ఆధారపడటం. తమ శ్రమతో చేసిన వస్తువులు సరైన ధరకే అమ్మకాన్నీ పూర్తి లాభాన్నీ పొందలేకపోవటం. ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కొత్తగా నిర్మిస్తున్న హస్తకళ కేంద్రంలోనే 10 ప్రత్యేక గదులను నిర్మించి అవన్నీ పూర్తిగా కళాకారులకే కేటాయించనున్నట్లు ప్రకటించారు. ఈ గదుల్లో కళాకారులు, కోయ బొమ్మల, తయారీదారులు, చేనేత కార్మికులు, ఇతర చేతివృత్తులు చేసుకునే వారు ఏ విధమైన మధ్యవర్తులు లేకుండా..మీ ఉత్పత్తి మీరు అమ్ముకోండి, లాభం మీకే రావాలి అన్న లక్ష్యంతో పని చేయవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.

**చేతి వృత్తులకు ఎమ్మెల్యే హామీ :** కొత్త భవనంలో 10 రూములు నిర్మాణం పూర్తి చేసి కళాకారులకు అందుబాటులో ఉంచడం. ఏ మధ్యవర్తులూ లేకుండా డైరెక్ట్ సేల్స్ సిస్టమ్ ఏర్పాటు చేయడం. స్థానిక కళలు, హస్తకళలు మరింత అభివృద్ధి చెందేందుకు పూర్తి స్థాయి మద్దతు అందించడం. కళాకారులకు, చేతి వృత్తుల వారికి శాశ్వత వేదికని కల్పించడం. ఎవరైనా కళాకారులైనా..శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని వృత్తిదారులైనా..తమ ఉత్పత్తులు తీసుకుని వచ్చి అక్కడే అమ్ముకోవచ్చు. ఈ విధానం ద్వారా కళాకారులు పూర్ణ లాభం పొందే అవకాశాలు పెరుగుతాయి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**స్థానిక కళల ప్రోత్సాహానికి కొత్త దశ :** ఇది శ్రీకాళహస్తి పరిసరాల్లో సంప్రదాయ కళలను, చేతి వృత్తులను, కోయ బొమ్మలను, చేనేతను మరింత ప్రోత్సహించే గొప్ప అడుగుగా పలువురు స్వాగతిస్తున్నారు. కొత్త భవనం పూర్తయ్యే సరికి ఈ కేంద్రం కళాకారుల కోసం ఆర్థికంగా బలపడే వేదికగా మారుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చేతివృత్తుల పునరుజ్జీవనం కోసం ఎమ్మెల్యే ప్రకటించిన ఈ నిర్ణయం పై స్థానిక కళాకారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# గుండె ఆగినా... సీపీఆర్‌తో ప్రాణం పదిలం

**- విద్యార్థులు సిపిఆర్‌పై అవగాహన పెంచుకోవాలి : డా. ఆర్.వి.కుమార్ పిలుపు.**




ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి (తురక అమరనాథ్): తిరుపతి.



అత్యవసర సమయాల్లో గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు సిపిఆర్ (కార్డియోపల్మోనరీ రిససిటేషన్) ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని, విద్యార్థులు దీనిపై అవగాహన పెంచుకొని ఎదుటివారి ప్రాణాలను రక్షించాలని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి ఆర్.వి.కుమార్ తెలిపారు. శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) మెడిసిన్ విభాగం మరియు ఇండియన్ సొసైటి ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ క్యాంపస్ స్కూల్లో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్. అల్లాడి మోహన్ మాట్లాడుతూ






విద్యార్థులు ఇలాంటి నైపుణ్యాలను పెంచుకుని బాధ్యత గల పౌరులుగా సమాజానికి ఉపయోగపడాలన్నారు. ఆపదలో ఉన్న వారిని మనకు తెలిసిన పరిజ్ఞానం ద్వారా కాపాడగలిగితే అంతకంటే గొప్ప విషయం ఉండదన్నారు. విద్యార్థులకు ఉపయోగపడేలా ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఇండియన్ సొసైటి ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ ప్రతినిధులను అభినందించారు. స్విమ్స్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్. హరికృష్ణ మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరించాలి, ప్రమాదం లేకుండా పరిసరాలను ఎలా మార్చుకోవాలి, వైద్య సహాయం కోసం అంబులెన్సుకు ఫోన్ చేయడం, సమీపంలో ఉన్న ఇతర వ్యక్తుల సహాయం తీసుకోవడం, సిపిఆర్ ఎలా చేయాలి అనే అంశాలతో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అనస్థీషియా విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ అలోక్ సమంత రే, ఎస్వీయూ క్యాంపస్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి షాకిన, డాక్టర్.సాయితేజ, డాక్టర్ మనోజ్ రాజు.పి, డాక్టర్.శ్రీనివాస్ సూరి శెట్టి, డాక్టర్ .శ్రీకాంత్ , డాక్టర్ .సునీల్ ,మరియు ఎస్. వి.యు క్యాంపస్ స్కూల్ సిబ్బంది, స్విమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులు మందలించినందుకు వ్యక్తి ఆత్మహత్య

**రాయల చెరువులో మృతి చెందిన వ్యక్తి ఆచూకీ లభ్యం**

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం.





మద్యానికి బానిసైనందుకు కుటుంబ సభ్యులు మందులించడంతో తిరుపతిలోని కొర్లగుంట సమీపంలోని మారుతీ నగర్ కు చెందిన కే భాస్కర్ ( 45) రాయలచెరువులు దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొర్లగుంట సమీపంలోని మారుతి నగర్ లో నివాసముంటున్న కే భాస్కర్ ప్రైవేట్ మెడికల్ షాప్ . అతని భార్య కుమారి ప్రవేట్ టైలరింగ్ షాపులో పని చేసుకుని జీవనం సాగించే వారు. వీరికి ఒక కుమార్తె కలదు. కుమార్తె రమ్యశ్రీ 9వ తరగతి చదువుకుంటున్నది. ఈ నేపథ్యంలో గత కొంతకాలంగా కే భాస్కర్ మద్యానికి బానిసై.... తన ద్విచక్ర వాహనాన్ని పోగొట్టుకోవడంతో కుటుంబ సభ్యులు గురువారం సాయంత్రం ఎందుకు ఎక్కువగా మందు తాగి ఆరోగ్యాన్ని జరుపుకుంటాం..... నీకు కొనిచ్చిన ద్విచక్ర వాహనాన్ని ఎక్కడ పోగొట్టుకున్నావు అని గట్టిగా ప్రశ్నించగా భాస్కర్ మనస్థాపానికి గురై గురువారం సాయంత్రం 6 గంటలకు ఇంటిలో నుండి కలిగి వచ్చేసాడు. శుక్రవారం ఉదయం ఆరు గంటలకల్లా రాయలచెరువులో దూకి ఆత్మహత్య చేసుకొని శవమై తేలాడు. మత్స్యకారులు చెరువులో చేపల వలలు తీస్తుండగా మృతదేహాన్ని గుర్తించి ఆర్సిపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై భక్తవత్సలం తన సిబ్బంది అయిన సి రాజశేఖర్, సి మహేష్ లను సంఘటన స్థలానికి పంపించి పరిశీలించారు. పోలీస్ సిబ్బంది రాయలచెరువులో తేలుతున్న మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో గుర్తుతెలియని శవంగా పరిగణించి మృతుని ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టడంతో భాస్కర్ బంధువులు తెలుసుకొని పోలీసులకు మృతి చెందిన వ్యక్తి మాకు సంబంధించిన వ్యక్తిని తెలియజేసి.... భార్య కుమారి పోలీసులకు ఫిర్యాదు మేరకు ఆర్ సి పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, భాస్కర్ మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించారు.

# తాడిమేడు గ్రామంలో పొలం రహదారి వివాదం

**న్యాయంగా నిలబడిన రైతుపై అనుచిత వ్యాఖ్యలు**

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండల పరిధిలోని తాడిమేడు గ్రామంలో ఆర్ అండ్ బి రహదారి ఆక్రమణ వివాదం తీవ్రమైంది. ఆర్ అండ్ బి రహదారి వ్యవహారంలో, వీఆర్వో -సర్వేయర్ హద్దురాయి వేయడంతో సరిపోయింది అనుకుంటే, కొందరు దౌర్జన్యంగా పెట్టిన ఆ రాయిని మళ్లీ పీకేసిన ఘటన కలకలం రేపింది. 'పత్రికలో వచ్చినంత మాత్రాన ఎవరు ఏమి చేయగలరు?' అంటూ స్థానికంగా కొంతమంది ధైర్యంగా వ్యవహరిస్తుండటం రైతుల్లో ఆవేదనకు దారితీసింది. అధికారుల హస్తక్షేపం, వ్యవసాయ భూముల పరిరక్షణ కోసం వీఆర్వో, సర్వేయర్ చేసిన కృషిని అలాగే పరిగణించకుండా స్థానిక శక్తులు అడ్డుకుంటున్నారని గ్రామంలో చర్చ జరుగుతోంది. రహదారి ఎక్కడివరకు ఉందో చూపిస్తూ ఓ రైతు మాట్లాడుతుండగా, కౌలు రైతు అనుచిత వ్యాఖ్యలతో నోరు పారేసుకున్నాడు. మాటల తగాదా క్రమంగా పెద్ద వాగ్వాదముగా మారింది. పరిస్థితి మరింత విషమించడంతో కౌలు రైతు ప్రత్యర్థి రైతుపై ఎస్సీ ఎస్టీ కేసు, రేప్ కేసు వేస్తానని బెదిరించినట్టు తెలిసింది. సాక్షులుగా అక్కడున్న పత్రికా రిపోర్టర్, దారిన వెళ్లిన ప్రజలు మొత్తం ఘటనను విన్నారని తెలుస్తోంది. పక్క రైతులు 'అతను రహదారిని చూపడమే చేశాడు, దాంతో రెచ్చిపోవడం సరైంది కాదు' అని వ్యాఖ్యానించారు. దీని పై పక్క రైతు ముందుగానే తాసిల్దార్‌కు ఫిర్యాదు చేసినట్టు చెబుతూ, తాసిల్దార్ వీఆర్వో, సర్వేయర్‌లను పంపిస్తానని హామీ ఇచ్చారు. 'పేపర్‌లో వచ్చినంత మాత్రాన భయపడం, కానీ ఎప్పటికైనా న్యాయం గెలుస్తుంది,' అని రైతు ధైర్యంగా స్పందించారు. గ్రామస్తులు మాత్రం "ఇదేనా అతని సంస్కారం అంటూ చర్చించుకుంటున్నారు. అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# శోభాయమానంగా.. ఆధ్యాత్మిక మహా పాదయాత్ర..!

- తుమ్మలగుంట నుంచి తిరుచానూరు వరకు పాదయాత్ర
- అడుగడుగునా హారతులతో సాదర స్వాగతం పలికిన భక్తులు
- గజమాలలు, శాలువలతో సాదరంగా ఆహ్వానించిన సర్పంచ్లు
- శ్రీ పద్మావతి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చెవిరెడ్డి మోహిత్రెడ్డి









ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి:తిరుపతి.

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో అత్యంత విశిష్టత కలిగిన గజ వాహన సేవకు ప్రతి ఏటా తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఆ మేరకు శుక్రవారం తుడా మాజీ ఛైర్మన్, టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. గత 18ఏళ్లుగా చెవిరెడ్డి కుటుంబీకులు పల్లెల్లో పాదయాత్రగా సారె తీసుకువెళ్లి సమర్పించడం సంప్రదాయంగా వస్తోంది. ఎప్పటిలాగానే ఉదయం 6గంటలకు తుమ్మలగుంట ఆలయం నుంచి బయలుదేరిన అమ్మవారి సారె గాంధీపురం, అవిలాల, లింగేశ్వరనగర్, సాయినగర్, శ్రీనివాసపురం, పద్మావతీపురం పంచాయతీల మీదుగా తిరుచానూరుకు చేరుకుంది. తిరుచానూరు అమ్మవారి ఆలయం వరకు సాగిన ఆధ్యాత్మిక పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. వేద పాఠశాలల పిల్లలతో పాటు అత్యధిక సంఖ్యలో అమ్మవారి భక్తులు తరలివచ్చిన మహా పాదయాత్రలో చెవిరెడ్డి మోహిత్రెడ్డి వెంట నడిచారు. ప్రతి గ్రామంలో అమ్మవారి భక్తులు సారెకు కర్పూర హారతులు పట్టి సాదర స్వాగతం పలకగా ఆయా పంచాయతీల సర్పంచ్లు గజమాలలు, శాలువలతో సత్కరిస్తూ చెవిరెడ్డి కుటుంబంపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆధ్యాత్మిక పాదయాత్రలో పాల్గొన్న భక్తులు పెద్ద ఎత్తున గోవిందనామ స్మరణలు చేస్తూ ముందుకు కదలగా, వేద పాఠశాల పిల్లలు వేదపారాయణం చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఉదయం 6 గంటలకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చెవిరెడ్డి కుటుంబీకులు సారె తీసుకుని పాదయాత్రగా బయలు దేరారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు తిరుచానూరు ఆలయం వద్దకు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్రెడ్డి తన తల్లి చెవిరెడ్డి లక్ష్మీ, సోదరుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితో పాటు తన వెంట నడచి వచ్చిన భక్తులు అందరికీ ప్రత్యేక దర్శనం టిక్కెట్లను కొనుగోలు చేయించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అనంతరం అమ్మవారికి తెచ్చిన సారెను ఆలయ అధికా రులకు అప్పగించారు. ఈ ఆధ్యాత్మిక పాదయా త్రలో ముందుగా కోలాటాలు, చెక్క భజనలు, అమ్మవారి సంకీర్తనలు, మంగళ వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారికి సారె సమర్పించిన తరువాత అన్నదాన కేంద్రంకు చేరుకుని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

**ఆకట్టుకున్న చాక్లెట్ మాల..**

:అమ్మవారి ఆధ్యాత్మిక పాదయాత్రలో గాంధీపురం పంచాయతీ సర్పంచ్ లక్ష్మీ శివ తన అనుచరులతో కలసి అమ్మవారి సారె తీసుకువస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చాక్లెట్ మాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. ఖరీదైన రంగు రంగుల చాక్లెట్లతో గజమాలగా తయారు చేసి అమ్మవారి సారెకు సమర్పించడంతో భక్తులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం చాక్లెట్ మాలను పాదయాత్రలో నడిచే భక్తులకు పంచిపెట్టారు.

# యర్రావారిపాలెంలో రైతుల అవగాహన కార్యక్రమం

## -ముఖ్యఅధితిగా పాల్గొన్న డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు





ప్రజా భూమి:యర్రావారిపాలెం

యర్రావారిపాలెంమండలంలో శుక్రవారం వెలుగు కార్యాలయం లో మండలరైతు సంఘం అధ్యక్షులు దానాసి రమణయ్య ఆధ్వర్యంలో రైతులు ఆర్థికంగా ఎలాఎదగాలి అనేదాని పై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఆర్ డి ఏ పిడి టీ. శోభన్ బాబు హాజరయ్యారు. ఈ సమావేశం లో రైతులను ఉద్దేశించిపీడీ శోభన్ బాబు



మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదగడంకోసం ప్రభుత్వం అనేకరకాల సబ్సిడీ లు అందిస్తుందని తెలిపారు. మునగ సాగుచేసి ఆర్థికంగాఎదగాలని మునగ ఆకుపొడితయారు చేసి విదేశాలకు పంపిణి చేయడానికి యర్రావారిపాలెం లో పొడితయారు చేసే యూనిట్ఏర్పాటు చేస్తున్నామని రైతుల సద్వినియోగం చేసుకోవాలనితెలిపారు. ఏపి ఎమ్ తిరుమలరాజు మాట్లాడితూ కోరమీను చేపపిల్లలు పెంచుకోవడానికి ప్రభుత్వం రాయతీ కల్పిస్తోందని ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలనితెలిపారు. వేదరు పెంపకం తో కూడా ఆర్థికంగా ఎదగవచ్చు అని తెలిపారు. చంద్రగిరిఎమ్మెల్యే పులివర్తినాని సహకారంతో రైతులు ఆర్థికంగాస్థిరపడటానికి కావాల్సినవనరులు సమాకుర్చడం లో ముందుటారని ఎమ్మెల్యే కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పీడీ శోభన్ బాబు బోడేవాండ్లపల్లి శ్రీజడైరీ బి ఎమ్ సి ని సందర్శించి సిబ్బంది కి సూచనలు సలహాలు చేసారు. అనంతరం మునగసాగు చేసే పొలాలను సందర్శించారు. రైతులకు సలహాలు చేశారు. ఈ కార్యక్రమం లో డి సి ఎమ్ వెంకటేష్, మండలం టిడిపి ప్రధానకార్యదర్శి మహేష్ నాయుడు,రైతు సంఘం చైర్మన్ దానసి రమణయ్య,సి సి లు రైతులు పాల్గొన్నారు.

# దేశం వ్యాప్తంగా స్వయం చాలక వాతావరణ కేంద్రాల ఏర్పాటు చేస్తాం

## కేంద్ర జాయింట్ సెక్రెటరీ ముక్తానంద అగర్వాల్

### ఆర్ సి పురం లో స్వయం చాలక వాతావరణ కేంద్రాల పరిశీలన- ఏపీలో ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లో నిర్వహణ శభాష్.





ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

వాతావరణ సమాచారాన్ని స్వయంగా సేకరించి, ప్రసారం చేసే అధునాతన వ్యవస్థాయిన స్వయం చాలక వాతావరణ కేంద్రాలను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి ముక్తానంద అగర్వాల్ తెలిపారు. శుక్రవారం తిరుపతి జిల్లా, రామచంద్రపురం మండలంలోని నడవలూరు, రామచంద్రాపురం గ్రామాలలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ వెదర్ స్టేషన్, చేతితో కొలిచే వర్షపాత నమోదు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ ల ద్వారా వాతావరణ మార్పులను మారుమూల ప్రాంతాల నుండి డేటాను సేకరించి వాతావరణ సమాచారాన్ని ముందస్తుగా ప్రజలకు తెలియజేసి, అప్రమత్తంగా ఉండేటట్లు చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. వాతావరణములోని పీడనం, ఉష్ణోగ్రత, తేమ, గాలి వేగం, గాలి దిశ, వర్షపాతం, సౌర వికిరణం, తుఫాన్లు, వర్షాలు, నేలలో తేమ వంటి అంశాలను కొలుచే స్వయం చాలక వాతావరణ కేంద్రాల ద్వారా తెలుసుకుని విపత్తుల నుండి బయటపడవచ్చన్నారు. కుండపోత వర్షం కురుస్తున్నప్పటికీ వర్షాన్ని లెక్కచేయకుండా ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లను, చేతితో కొలిచే వర్షపాత కేంద్రాలను ఆయన స్వయంగా పరిశీలించి వాటి పనితీరు శభాష్ అని కితాబిచ్చారు. స్వయం చాలక వాతావరణ కేంద్రంలోని డేటా లాగర్,బ్యాటరీ, సెన్సార్లు, సోలార్ ప్యానెల్, విండ్ టర్బైన్తో కూడిన వెదర్ ప్రూఫ్ ఎన్క్లోజర్ పనితీరును వాతావరణ శాఖ టెక్నీషియన్స్ ( సాంకేతికులు ) ఆయనకు వివరించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కూడా స్వయం చాలక వాతావరణ కేంద్రాలను ఏర్పాట్లు లో భాగంగా ఆర్సీపురంలోని ఆటోమెటిక్ వెదర్ స్టేషన్లను పరిశీలించానని తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ డి. వేణుగోపాల్, తిరుపతి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రాజశేఖర్, రామచంద్రాపురం అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ చంద్రకళలతో సమావేశమై ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ల పనితీరు, నిర్వహణ ఎలా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి సుమలత, వీఆర్ఏ ఓరుగంటి మోహన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



ప్రజాభూమి ప్రతినిధి - కోట

వైసిపి నేత పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మేరిగా మురళీధర్ ఆదేశాల మేరకు కోట మండల పార్టీ కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి సూచనలతో కోట మండలం శ్యామ సుందరపురం కాలనీలో శుక్రవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, యూత్ సభ్యులు చేపట్టి ప్రజలచే సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 17 మెడికల్ కాలేజీలను అందులో ఏ 7 మెడికల్ కాలేజీలను పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదలకు లక్షల్లో ఖర్చయేటువంటి మెడికల్ విద్య వైద్యాన్ని కేవలం సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాలుగాను 75 వేల రూపాయలతో మెడికల్ విద్యను పూర్తి చేస్తుండగా..ఈ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పిపిపి పద్ధతి ద్వారా మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేదలకు అన్యాయం చేస్తున్నందుకు గాను పేర్నాటి.శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ శ్యామసుందరపురం కాలనీలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలకు క్షుణ్ణంగా జరుగుతున్నటువంటి అన్యాయాన్ని వివరించి వారి మద్దతు ద్వారా సంతకాలు సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోట మండల కో-ఆప్షన్ మెంబర్ షేక్ మొయిన్ బాషా, షేక్ అంజాద్, నీలి.గోపి, పఠాన్.షఫీ, పనబాక.శిరీష, శ్యామసుందరపురం కాలనీ వైసీపీ కార్యకర్తలు, పాల్గొన్నారు...

## వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు వెంకటేశ్వర్ల రెడ్డి అనారోగ్యంతో మృతి



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలం, కంపాళ్యం గ్రామానికి చెందిన వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు అంబటి వెంకటేశ్వర్లరెడ్డి, ఆకస్మిక మరణం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఆయన నాయకత్వం, సేవా తపన, ప్రజల పట్ల ఉన్న అంకిత భావం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా వైయస్ఆర్సీపీ సత్యవేడు ఇంచార్జ్ నూకతోటి రాజేష్, మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు వెంకటేశ్వర్ రెడ్డి మరణం పై తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని ఆ దేవుడిని ప్రార్థించారు. ఈ సంతాప సమావేశంలో వైస్సార్సీపీ నాయకులు ఆర్టిఐ విభాగ కార్యదర్శి రవి రెడ్డి, మాజీ సొసైటీ బ్యాంకు చైర్మన్ హరినాధ రెడ్డి, అజయ్ రెడ్డి, దేవదాసు రెడ్డి, రైతు విభాగ కార్యదర్శి జయచంద్ర నాయుడు, చంద్ర, కిరణ్ యాదవ్, కత్తి.శివ, దినకర్, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని సంతాపం తెలియచేసారు...

## స్కూల్ కమిటీ చైర్మన్ ఇన్నమాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ స్వాతి లకు ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం, కొత్తపట్నం పంచాయతీ గోవిందపల్లి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్నికల్లో చైర్మన్ గా ఇన్నమాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ గా స్వాతి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు, శాలువలతో సత్కరించారు. అనంతరం కోట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు.మురళి మాట్లాడుతూ..చైర్మన్, వైస్ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకైన ఇన్నమాల వెంకటేశ్వర్లు, స్వాతికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పారు..స్కూల్ ఎన్నికలు ఏకగ్రీవం చేయడానికి సజావుగా సాగడానికి సహకరించిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం.సునీల్ కుమార్, పెద్దలు దువ్వూరు.రామలింగారెడ్డి, చిల్లకూరు.దశరథ రామిరెడ్డి, మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, ఉప్పల.బాలకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఎలాంటి లోటు పాట్లు లేకుండా చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇనమాల అనోక్, ఇంగిలాల రామయ్య, ఆయకట్టు చైర్మన్ కుమారి.శ్రీకృష్ణ, జరుగుమల్లి కోటేశ్వరరావు, బీసీ నాయకులు చెన్నపట్నం.సీనయ్య, కోట మండల యువత అధ్యక్షులు చల్లా.సురేష్, కోట మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కావలి.చిరంజీవి, నెల్లిపూడి.వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు...

## స్టేట్ లెవెల్ వాలీబాల్ కి ఎంపికైన నెలవాయి విద్యార్థిని తులసి



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డిస్టిక్ లెవెల్ అండర్ 14 వాలీబాల్ విభాగంలో విశేష ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ హై స్కూల్ నెలవాయిలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని వి.తులసి స్టేట్ లెవెల్ వాలీబాల్ విభాగంలో పాల్గొనేందుకు ఎంపికైన సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కే.రవీంద్రనాథ్ ముని సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు, ఎస్ హరిప్రియ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులైన పి.జై.చంద్రారెడ్డి, డి.శ్రీనివాసులు, ఎన్.శేషగిరిరావు, డి.షర్మిల, బి.శైలజ కుమారి, ఎం.భాగ్యలక్ష్మి, ఇ.రమాదేవి, కే.షర్మిల, బి.ఈశ్వరమ్మ, వ్యాయామ దర్శకులైన మురళీమోహన్, తదితరులు అభినందనలు తెలియజేశారు...

## హెూటల్లులో పేపర్ పాలిథిన్ ప్లేట్లకు బదులుగా అరటి ఆకుల్ని ఉపయోగించండి






ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మెయిన్ రోడ్డులోని హెూటల్ల యందు భోజనాలుకు వచ్చిన వినియోగదారులకు అరటి ఆకులలో భోజనం ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ కార్యాలయం రిసోర్స్ ఇంచార్జ్ షణ్ముగం హెూటల్ యజమానులకు తెలియజేశారు. క్యాన్సర్ కారకాల్ని ఉత్పత్తి చేసి జబ్బులకు గురి చేసే పేపర్ ప్లేట్లను కొనడం మానేయాల్సిందిగా..ఎంపీడీవో వెంకటరత్నమ్మ తెలియజేశారు. అమెరికాలో ఉంటున్న స్థానిక వాసి వై.తులసీరామ్, ప్రతి హెూటల్ కి కొన్ని అరిటాకులను అందిస్తూ ఆరోగ్యంతో కూడిన ఆహారాన్ని వినియోగదారులకి అందించమని యజమానులను కోరారు. ప్లాస్టిక్ వాడడం వల్ల ప్రమాదానికి కారణం అవుతుందని ప్లాస్టిక్ ప్లేట్లను ప్లాస్టిక్ పేపర్లను పూర్తిగా నిషేధించాలని ప్లాస్టిక్ ని వినియోగించడం వల్ల క్యాన్సర్ కు కారణమవుతుందని కాబట్టి ప్రతి ఒక్క హెూటల్ యజమానులు ప్లేట్లు పెట్టి వాటిలో అరిటాకు కచ్చితంగా వేయాలని ఆమె తెలియజేశారు. అదే విధంగా టీ, కాఫీ, షాపుల్లో కూడా ప్లాస్టిక్ కప్పులు కాకుండా గాజు గ్లాసులో టీ, కాఫీలు ఇవ్వాలని ఆమె తెలియజేశారు. అనంతరం సహజ సంపద వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువత ఎం.జయచంద్ర, ఎస్.గోపి, హెూటల్ యజమానులు, వినియోగదారులుహాపాల్గొన్నారు...

## గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి నగరి:

గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని, ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 680 ప్రకారం రూ. 10 వేలు వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రన్ అధ్యక్షతన కార్మికులతో కలిసి ఎంపీడీవో వాణికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోదండయ్య మాట్లాడుతూ ఎన్నిసార్లు విన్నవించుకున్నా గ్రీన్ అంబాసిడర్ కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. పంచాయతీల్లో పారిశుద్ధ పనులు చేస్తూ గ్రామస్తులను ఆరోగ్య పరంగా కాపాడుకుంటున్న వారికి రూ. 6000 వేతనాన్ని కూడా పూర్తిస్థాయిలో చెల్లించడం లేదన్నారు. జీతాలు ఇవ్వకపోతే ఆ కుటుంబాలు ఏం తిని బతకాలని వాళ్ళ పిల్లల్ని ఏ విధంగా చదివించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించే గుర్తింపు కార్డు ఇచ్చి కార్మిక కుటుంబాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో వారితో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వేతనాలు సంబంధించి జిల్లా అధికారులతో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రీన్ అంబాసిడర్ మండల నాయకులు దేశప్ప, మురళి, కుమార్, నాగభూషణం, జ్ఞానమణి, కుమారి, దండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వంత జిల్లా మామిడి రైతులను మోసం చేస్తున్న చంద్రబాబు

- మోసం, చంద్రబాబు ప్రభుత్వం రెండూ కవలపిల్లలు
- ఇచ్చిన హామీ మేరకు మామిడి రైతులకు రూ.360 కోట్లు చెల్లించాలి - మాజీ మంత్రి ఆర్కే రోజా

ప్రజాభూమి ప్రతినిధి - నగరి :



మోసం, చంద్రబాబు ప్రభుత్వం రెండూ కవలపిల్లలని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. మామిడి రైతులకు ఇచ్చిన హామీని చంద్రబాబు తుంగలో తొక్కడంపై శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలోని 45 వేల మంది రైతులు పండించిన మామిడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మామిడి రైతులకు అండగా నిలబడ్డారన్నారు. వారికోసం బంగారుపాలెంకు ఆయన రావడంతో భయపడ్డ చంద్రబాబు రైతులను తప్పుదోవ పట్టించడానికి అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి 45 వేల మంది రైతులు పండించిన 4.50 లక్షల టన్నుల తోతాపురి మామిడిని ఫ్యాక్టరీలకు తోలారన్నారు. కిలో మామిడికి ప్రభుత్వం రూ.4 చెల్లించేలాగున, ఫ్యాక్టరీలు రూ.8 చెల్లించేలాగున మొత్తం రైతుకు కిలోకు రూ.12 చెల్లించే విధంగా హామీ ఇచ్చిందన్నారు. నెలలు గడిచినా ప్రభుత్వం ఇవ్వాల్సిన 180 కోట్లు, ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన 360 కోట్లు విడుదల చేయలేదన్నారు. రైతు సంఘాలు ఆందోళన చేయడంతో వారికి తాను కూడా అండగా నిలబడటం జరిగిందన్నారు. విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ వాటాగా ఇవ్వాల్సిన 180 కోట్లు విడుదల చేసారని అయితే ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన 360 కోట్లు ఇవ్వలేదన్నారు. తాజాగా ఫ్యాక్టరీ యాజమాన్యం రూ. 8 చెల్లించకుండా కొన్నిచోట్లు రూ.4 చొప్పున, కొన్ని చోట్ల రూ.3 చొప్పున ఇస్తోందన్నారు. మోసపోయిన రైతులు తమ బాధను చెబుతుంటే బాధకలుగుతోందన్నారు. అందరికీ అన్నం పెట్టే రైతులను కూడా మోసం చేయడం చంద్రబాబుకు మాత్రమే చెల్లుతుందన్నారు. 45 వేల మంది రైతులకు ఇవ్వాల్సిన రూ.360 కోట్లు తప్పనిసరిగా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ కోసం మామిడి రైతులు చేసే పోరాటానికి తన పూర్తిమద్దతు ఉంటుందన్నారు.

## టిడ్కో కో ఇళ్లను నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించండి- సిపిఎం వందవాసి నాగరాజ్

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి:తిరుపతి.



తిరుపతి జిల్లాలో అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో పదివేల టిడ్కో ఇల్లు అసంపూర్తిగా ఉన్నాయి. వీటి నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి ఏర్పడింది. జిల్లాలోని తిరుపతి, వెంకటగిరి, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి, పుత్తూరు పట్టణాలలో పదివేల ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే వైయస్సార్ పార్టీ వేసిన రంగులను మార్చి కిటికీలను, విద్యుత్తు, నీటి సౌకర్యాలను పూర్తి చేసి అందిస్తామని వాగ్దానం చేసి గొప్పగా ప్రకటనలు చేశారు. ఆచరణలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. డబ్బులు చెల్లించిన పేదలు ఒకవైపు బ్యాంకులకు వడ్డీలు చెల్లించలేక తాము నివాసం ఇళ్లకు బాడుగ చెల్లించలేక అప్పుల పాలవుతున్నారు. తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారు సంవత్సరం లోపు ఇళ్లను అందిస్తామని ప్రకటించినప్పటికీ దీనికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కొత్తగా మూడు సెంట్లు, రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చే పరిస్థితి లేదు. కనీసం నిర్మాణం పూర్తయి ప్రజలు నివసించడానికి చిన్న చిన్న పనులు పూర్తిచేస్తే ఉపయోగించుకునే పరిస్థితి ఉంటుంది. దీనికి భిన్నంగా నేడు పాలకులు వ్యవహరిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు కూడా పట్టి పట్టనట్టు వ్యవహరించడం సరైంది కాదని సిపిఎం భావిస్తున్నది. వెంటనే పేదలకు ఇళ్లను అందించాలని దీనిపై జరిగే పోరాటానికి అన్ని పక్షాలు కలిసి రావాలని సిపిఎం కోరుతున్నది.

## పిడుగు పడటంతో మొబైల్ ఫోన్ బ్లాస్ట్ అయ్యి యువకుడికి రక్త గాయాలు

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం కొత్త కండ్రిగ గ్రామానికి చెందిన టి.నరసింహారెడ్డి, కొత్త కండ్రిగ పెట్రోల్ బంకుకి ఎదురుగా ఉన్న తన పొలాలలో వరి నాట్లు వేస్తుండగా వర్షం కారణంగా గొడుగు పట్టుకుని ఉండడంతో పక్కనే పిడుగు పడడంతో తన వద్ద ఉన్న మొబైల్ ఫోన్ బ్లాస్ట్ అవ్వడం తన తొడ దగ్గర రక్తస్రావం జరిగింది. శ్రీకాళహస్తి దగ్గరలో ఉన్న ఎంజీఎం హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళినా ఫలితం లేకుండా వేలూరు హాస్పిటల్ కి తరలించడం జరిగింది. అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు...

## ఎం ఎస్ ఎం ఇ డైరెక్టర్ చినబాబు కు శుభాకాంక్షలు తెలియజేసిన ఉపాధ్యాయ మిత్ర బృందం

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం



సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తూ రాష్ట్ర అగ్రగామి ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో కీలక పాత్ర పోషించనున్న చినబాబు ఏమురళీ మోహన్ నియామకం పట్ల ఉపాధ్యాయ మిత్ర బృందం గర్వంగా భావిస్తోందని ఈ పదవి కి ఆయనను ఎంపిక చేయడం, ఆయన నాయకత్వ నైపుణ్యం, ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమని ఎమ్మెస్ ఎం ఈ రంగ పురోగతి, యువతకు ఉపాధి అవకాశాల విస్తరణ, గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధి వంటి అంశాల్లో ఆయన నూతన ఆవిష్కరణలు మరింత వేగం పొందను న్నాయని మా బృందం విశ్వసిస్తోందని చినబాబు తన కొత్త బాధ్యతల్లో విజయాలు సాధించి రాష్ట్ర అభివృద్ధికి మరింత సేవ చేయాలని మనఃపూర్వకంగా కోరుకుంటున్నామని అన్నారు.. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రిమేకల దేవరాజులు, డాక్టర్ సుధాకర్ నాయుడు, బట్టా భాస్కర్, సాంబి రెడ్డి,శేషాద్రి, వేణు,శేఖర్ తదితరులు ఉన్నారు..

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

### ఉడిపి పీఠాధిపతి ఈషాప్రియ తీర్థ స్వామీజీ నగరికి ఆధ్యాత్మిక యాత్ర

ప్రజా భూమి ప్రతినిధి నగరి :



ధర్మ పరిరక్షణలో భాగంగా గోసంరక్షణ, రైతులు సంక్షేమం, జానపద కళల అభివృద్ధి, ప్రకృతి వ్యవసాయం కొరకు ఆధ్యాత్మిక యాత్ర చేస్తున్నట్లు ఉడిపి ఆడమూరు శ్రీకృష్ణ మఠం పీఠాధిపతి ఈషాప్రియ తీర్థ స్వామీజీ తెలిపారు. తమిళనాడు శోలింఘర్‌లోని నరసింహస్వామి ఆలయం నుండి ఇంద్రకీలాద్రి కనకదుర్గ ఆలయం వరకు చేపట్టిన ఆధ్యాత్మికం యాత్రలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం నగరి కన్నికా పరమేశ్వరి ఆలయం, కామాక్షీ సమేత కరకంఠేశ్వరాలయాలకు విచ్చేసి పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. స్థానికులు పలువురు విచ్చేసి స్వామి ఆశీర్వచనాలు పొందారు. అక్కడ విచ్చేసిన భక్తులకు స్వామీజీ ప్రవచనాలు బోధించారు. సమాజంలో శాంతీయుత వాతావరణం రావాలని ప్రజలు సనాతన ధర్మాన్ని పాటించాలని సూచించారు. ధ్యాన మంత్రాలను ఉపదేశించారు. గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బోధనల అనంతరం ఆలయం వద్ద నుంచి ఆధ్యాత్మికయాత్రను ప్రారంభించారు. మరికొన్ని క్షేత్రాలు సందర్శించి ఉడిపి మఠానికి చేరుకుంటారని ఆధ్యాత్మిక యాత్ర నిర్వహణా బృందం వారు తెలిపారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండి సేన్యార్ తుఫాను ఎదుర్కోవాలి -సత్యవేడు తహసీల్దార్ రాజశేఖర్

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు :

రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు బంగాళాఖాతంలో ఏర్పడిన సేన్యార్ తుఫాను ప్రభావంతో కురియనున్న భారీ వర్షాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సత్యవేడు మండల తహసీల్దార్ రాజశేఖర్ అధికారులను అప్రమత్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ సర్క్యులర్ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. తుఫాను తీరందాటే వరకు ప్రతి అధికారి మండల హెడ్ క్వార్టర్ లో ఉండాలని సూచించారు. వరద ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ తుఫాను షెల్టర్ ఏర్పాటు చేయడానికి అయినా ముందస్తు జాగ్రత్త ఉండాలన్నారు. సచివాలయ సిబ్బంది ఆయా సచివాలయంలో అందుబాటులో ఉండాలి అన్నారు. తుఫాను సమయంలో బలమైన గాలులు వీచే ప్రమాదం వున్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలి అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రవత్తంగా ఉండాలి అన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది

## -ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమి ప్రతినిధి - నగరి:







ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌జీఎస్ బాలికల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 లబ్ధిదారుల ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగరి మున్సిపాలిటీ పరిధిలో 445 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళా స్వంత ఇంటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వ కట్టుబడి ఉందన్నారు. ఇళ్ల నిర్మాణాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి లబ్ధిదారుని అకౌంట్లో రూ.2 లక్షల 50 వేల నగదు జమ చేస్తామని పేర్కొన్నారు. ఈ ఇండ్లకు సుమారు రు. 12 కోట్లు ప్రభుత్వం అందిస్తోందన్నారు. కుటుంబాన్ని నడిపేది మహిళలే అని అందుకే వారికి కూటమి ప్రభుత్వంలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. అవ్వతాతలు, వితంతువులు, వృద్ధులకు పెంచిన పెన్షన్‌ను క్రమం తప్పకుండా అందజేస్తున్నామన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం పథకం కింద నగదు జమ చేస్తున్నామన్నారు. ఎన్నికల హామీలను అమలు చేస్తూ, ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**వీధి వ్యాపారులకు పీఎం స్వానిధి సంకల్ప్ అభియాన్ చెక్కు అందజేత :** వీధి వ్యాపారుల ఉన్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి వీధివ్యాపారుల ఆత్మ నిబ్బర్ నిధి -పీఎం స్వానిధికి సంబందిత చెక్కును ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అందజేశారు. ఈ నెలాఖరు లోగా పూర్తిగా లోన్స్ మంజూరు చేయాలని, అలాగే మెప్మా సిబ్బంది కూడా 100 శాతం దరఖాస్తులు బ్యాంకులకు సబ్మిట్ చేయాలని అర్హతా కలవారు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. 1996 మంది వీధి వ్యాపారులకు సంబంధించి రూ.3.56 కోట్లు మెగా చెక్ ను లబ్ధిదారులకు అందించారు. అనంతరం నగరి, నిండ్ర, విజయపురం మండలాలకు చెందిన మినీ అంగన్వాడీ కార్యకర్తలు 35మందికి మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతి ఆర్డర్ కాపీలను అందించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, సీడీపీవో ఇందిరాప్రియదర్శిని, టీడీపీ కార్యదర్శి శ్రీనివా సన్, మొదలియార్ సంఘం డైరెక్టర్ కరుణ,నా యకులు కృష్ణారెడ్డి, జ్యోతినాయుడు, శ్రీధర్, అల్లిముత్తు, సలీం, అశోక్. టిడిపి నాయకులు కార్యకర్తలు. మహిళలు. అధికారులు. హాజరయ్యారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడానికే ప్రజా దర్బార్

- మంత్రి నారా లోకేష్ ఆలోచనకు ప్రతిరూపం ఈ ప్రజా దర్బార్ - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- నారాయణవనం లో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కు విశేష స్పందన

నారాయణవనం ప్రజాభూమి ప్రతినిధి



ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ పరిష్కరించడానికే యువనేత రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నారాయణవనం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుండి యువ మంత్రి నారా లోకేష్ ప్రజా దర్బార్ పేరిట ప్రజా సమస్యలు పరిష్కరించడానికి పెద్ద పీట వేశారన్నారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం ప్రతి మండల కేంద్రంలోనూ స్థానిక ఎమ్మెల్యేలు ద్వారా నిర్వహించి ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే ఆయుధంలా మారిందన్నారు. ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్న ఈ ప్రజా దర్బార్ ఏర్పాటు ఘనత మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందని ఎమ్మెల్యే ఆదిమూలం కొనియాడారు. అనంతరం ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కు అందించారు. అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ఆదిమూలం చిన్న సమస్యలను అక్కడే ఉన్న అధికారుల ద్వారా తక్షణ పరిష్కార మార్గం చూపగా.. పెద్ద సమస్యలను జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి వారం లోపల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, అందులో భాగంగానే భారీ సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు అందించడం గమనార్హం.

**బాలికల ఉన్నత పాఠశాలలో నూతన ఆడిటోరియం ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన నూతన ఆడిటోరియన్ని ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బావి పౌరుల ఉన్నత స్థాయికి తీసుకెళ్లి మంచి భవిష్యత్తును విరాసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి ఆడిటోరియంను ప్రారంభించారు. జడ్పిటిసి సుమన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతి సహాయ సహకారాలను విద్యార్థుల కోసం, పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, మండలానికి చెందిన ప్రజలు, అన్నీ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


# క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

## ఎల్లసిరి గ్రామంలో గ్రీన్ అంబాసిడర్ గార్డ్‌లకు పర్యావరణ శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



లిఫీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు , డిప్యూటీ ఎంపీడీవో కాశీనాయక్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం ఎల్లసిరి గ్రామ పంచాయతీ ఎగువ గిరిజన కాలనీ మరియు ఇతర హాబిటేషన్‌లలో గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్లకు పర్యావరణ పరిరక్షణ, హరిత విలేజ్ అభివృద్ధి అంశాలపై సుదీర్ఘ శిక్షణ నిర్వహించారు.



క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యాచరణా లక్ష్యాలను గ్రామస్థాయిలో విజయవంతం చేయించడానికి ఇది కీలక దశ. ప్రజలకు స్వచ్ఛత, చెట్లు నాటడం, పర్యావరణాన్ని కాపాడుకోవడం వంటి అంశాలపై అవగాహన పెంచటం, గ్రామ ప్రగతికి దోహదపడుతుంది. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, కాలనీలు సహా ఇతర హాబిటేషన్‌లలో కూడా ఈ శిక్షణ కార్యక్రమం తీసుకురావడం వల్ల సమస్త గ్రామాల పర్యావరణ నిర్వహణలో బలం పెరుగుతుందన్నారు. ఇంటర్-అక్టివ్ పద్ధతిలో జరిగిన ఈ శిక్షణలో గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు తమ బాధ్యతలను సమర్ధంగా నిర్వర్తించేందుకు సిద్ధమయ్యారు. దీనివల్ల చిట్టమూరు మండలం గ్రామాలు మెరుగైన హరిత మండలాలుగా అభివృద్ధి చెందడం సులభం అవుతుంది. ఈ కార్యక్రమం ద్వారా ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో కాశీనాయక్ పర్యావరణ పరిరక్షణకు తమ అంకిత భావాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో పల్లె భివృద్ధి కోసం ఈ చర్యలు నిరంతరం కొనసాగుతాయని హామీ ఇచ్చారు. చిట్టమూరు మండలానికి గ్రీన్ విలేజ్, క్లీన్ విలేజ్ గమ్యాలను చేరువ చేసే ఈ శిక్షణ కార్యక్రమం ప్రశంసనీయంగా నిలిచిన విషయం ప్రత్యేకం. గ్రామస్థాయి గ్రీన్ అంబాసిడర్, గ్రీన్ గార్డుల శక్తివంతమైన నెట్‌వర్క్ నిర్మాణానికి ఇది మెట్టుకు వేసిన అడుగు. ఈ యత్నం గ్రామాల శుభ్రత, పచ్చదనం, ఆరోగ్యకరమైన పర్యావరణం వైపు మరో అడుగు కదిలించిందని చెప్పాలి. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు , డిప్యూటీ ఎంపీడీవో కాశీనాయక్ తమ సమగ్ర శిక్షణతో గ్రామాలు అచ్చటి పచ్చదనానికి దారితీస్తున్నారని ప్రగతి దిశగా చేపట్టిన ఈ చర్యల్ని ప్రభుత్వస్తాయి ప్రయాణంలో గొప్ప అవతారం ఆవరణం చేసిందని పేర్కొనాలి అని తెలియజేసారు.

## స్వచ్ఛ గ్రామంగా పాకాల పంచాయతీ ఎన్నిక..!

ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:



నియోజకవర్గం పరిధి, పాకాల మండలంలోని పాకాల పంచాయతీని స్వచ్ఛ గ్రామంగా ఎన్నుకోవడం జరిగిందని పాకాల ఎంపీడీఓ వాసుదేవరావు శుక్రవారం పేర్కొన్నారు. ఈఓ పి ఆర్ డి శశిరేఖ,పాకాల పంచాయతీ సెక్రటరీ లావణ్య,టి.శ్రీలేఖ, మండలంలోని పంచాయతీ కార్యదర్శిలు,గ్రీన్ అంబాసిడర్లతో కలిసి స్వచ్ఛత సేవా కార్యక్రమాలునిర్వహించారు. స్వచ్ఛ విలేజ్ లో భాగంగా గ్రీన్ అంబాసిడర్లు,ప్రజా ప్రతినిధులు,సర్పంచ్ కస్తూరి,పంచాయతీ కార్యదర్శులతో కలిసి క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అటు బడి ఇటు పందుల కుక్కల విడిది

- అంటు అంటురోగాలకు నిలయంగా మారుతున్న ప్రభుత్వ కళాశాల ఆవరణం
- 900 నుంచి 1000 మంది పేద విద్యార్థులు ( బాల, బాలికలు) చదువుకునే స్కూల్ కాంపౌండ్ లో పందులు,కుక్కలు వీరవిహారం

ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటటౌన్

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట హై స్కూల్, జూనియర్ కళాశాల, బాలికోన్నత పాఠశాల కాంపౌండ్ లో పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది. పేద విద్యార్థులు చదువు కోసం పాఠశాలకు వస్తే అనారోగ్యాలను మూట కట్టుకొని పోతున్నారు. వీటికి ప్రధాన కారణం ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన బాత్ రూములు గాలికి వదిలివేయడం అని విద్యార్థుల తల్లి తండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రతి సంవత్సరం హై స్కూల్ గ్రౌండ్ లో ఫ్లెమింగో ఫెస్టివల్ రాష్ట్రీయ పండుగను అట్టహాసంగా జరుపుతుంటారు, సూళ్లూరుపేట సమీపంలో ఉన్న పులికాట్ సరస్సు విదేశీ విహంగాలు వచ్చి ఇక్కడ సందడి చేస్తూ చూపర్లకు కనువిందు చేస్తాయి. ఈ ఫ్లెమింగో పక్షులకు గుర్తుగా ప్రతి సంవత్సరం సూళ్లూరుపేటలోని హై స్కూల్ గ్రౌండ్ నందు పక్షుల పండగ ఆహ్లాదంగా రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజులు జరిపిస్తుంది. మూడు రోజులు జరిగే ఈ పండుగకు అధికారులు హడావుడి చేస్తూ పండును వీక్షించడానికి వచ్చే ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు జరుగుతాయి. వాటిల్లో ముఖ్యమైనవి మరుగుదొడ్లు ఈ మరుగుదొడ్లను హైస్కూల్ కు లోపలకి పోయే దారి దగ్గర నిర్మించి ఉంటాయి. ఫ్లెమింగో ఫెస్టివల్ అప్పుడు మాత్రమే ఈ మరుగుదొడ్లను శుభ్రం చేసి తలుపులు నీటి సరపర వేల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేస్తారు. ఫ్లెమింగో ఫెస్టివల్ పూర్తి అయిన అనంతరం వాటిని గాలికి వదిలేస్తున్న అధికారులు వీటి బాగోగులు ఎవరు పట్టించుకోకపోవడంతో దుర్గంధ భరితమైన వాసన వెదజల్లుతూ ఉంటాయి. పారిశుద్ధ్యం కరువడంతో పందులు కుక్కలకు నివాసయోగ్యంగా మరుగుదొడ్లు మారుతాయి. వేల రూపాయలు వెచ్చించి తయారైన ఈ మరుగుదొడ్లు తిరిగి సంవత్సరం ఫ్లెమింగో ఫెస్టివల్ నాటికి ఎందుకు పనికి రాకుండా పోవడమే







కాకుండా విద్యార్థులకు అంటు రోగాలకు నిలయంగా మారుతున్నాయి. విపరీతమైన దోమలు ఈగలు ఎక్కువగా ఉంటాయని తరగతి గదుల్లో దోమల బెడద ఎక్కువగా ఉంటుందని అంతేకాక ఆ మరుగుదొడ్ల ప్రాంతంలోనే మధ్యాహ్నం భోజన పథకం ద్వారా పిల్లలకు భోజనాలు తయారవుతుంటాయి. వర్షాకాలం వస్తే ఈ మరుగుదొడ్డులో నుంచి దుర్వాసనలు ఇబ్బందికరంగా పాఠశాల పిల్లలు ఇబ్బంది పడుతుంటారు. అదే రీతిలో అంటూ రోగాలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో విద్యార్థులు ఇబ్బంది పడుతుంటారు. ఫ్లెమింగో ఫెస్టివల్ కోసం హడావిడి చేసే అధికారులు పేద విద్యార్థులు చదువుకునే విద్యా నిలయాలని మర్చిపోతారేమో కాని ఫ్లెమింగో ఫెస్టివల్ లో పై అధికారుల కోసం హడావిడి చేసే అధికారులు ఫెస్టివల్ అయిన అనంతరం మరుగుదొడ్ల శుభ్రతను గాలికి వదిలేస్తారు. తిరిగి సంవత్సరం తర్వాత ఫ్లెమింగో ఫెస్టివల్ అప్పుడు కళాశాల మైదానం అధికారులు గుర్తొస్తుందేమో? ఇకనైనా సంబంధిత అధికారులు హైస్కూల్లో ఉన్నటువంటి ఫ్లెమింగో ఫెస్టివల్ కు ఏర్పాటు చేసే మరుగుదొడ్లను శుభ్రం చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటారని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు.

# వైసిపి పార్టీకి అండగా నిలుదాం

## -సంతకాల సేకరణలో వైసిపి సత్యవేడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మస్తానీ



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు :

వైసిపి పాలన లేకుండా రాష్ట్రము అభివృద్ధి లేకుండా పోతుంది అని వైసిపి సత్యవేడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మస్తానీ అన్నారు. శుక్రవారం పిపిపి మోడల్ కు వెతిరేకంగా కోటి సంతకాల సేకరణలో మస్తానీ ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యాక్రమాన్ని నిర్వహిచడం జరిగినది. ఈ సందర్భంగా మస్తానీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి వైద్య విద్యను ప్రవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తుందన్నారు. కావున ప్రజలు అవగాహన కలిగి కూటమి ప్రభుత్వానికి వెతిరేకంగా పోరాటాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వమే మెడికల్ కళాశాలలు అభివృద్ధి చేయాలన్నారు. దేశంలో ఎక్కడ లేని విధానంను పీపీపీ రూపంలో కూటమి ప్రభుత్వం వైద్య విద్యను బహిరంగంగా దోపిడీ చేసుకోడానికి దారులు తెరవడమన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, బలహీన వర్గాలకు వైద్య విద్యను, వైద్యంను దూరం చేయడం ఆందోళనకరమన్నారు. రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలలు ప్రభుత్వమే అభివృద్ధి చేస్తే విద్యార్థులకు వైద్య విద్యా చదవటానికి గొప్ప అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలందరికి వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. అని ఒక్కో కళాశాలకు కేవలం 500-600 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. మహా అయితే 6000 వేల కోట్లు ఖర్చు అవుతుంది అని రాష్ట్రములో అనేక మంది పేదలకు వారి సంపదలో సగ భాగం మిగిలించినట్టు ఉంటుందన్నారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాల నిర్వహణ చేయడం అంటే కార్పొరేట్ సంస్థలకు అప్పజేప్పడమన్నారు, ఇప్పటికే విద్యా కార్పొరేట్ లో సరుకుగా మారి అందరికీ అందుబాటులో లేకుండ కొంత మందికే దక్కడం చేత పేద విద్యార్థులకు వైద్య విద్యా అందని ద్రాక్షలాగా మిగిలిపోతుందన్నారు.



# థీమ్ -5 క్లీన్ అండ్ గ్రీన్ పై శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం కొండూరు గ్రామంలోని శుక్రవారం ఎంపీడీవో సాయిప్రసాద్ ఆధ్వర్యంలో థీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిడిపి మండల పార్టీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజల వద్దకి తీసుకెళ్లాలని సూచించారు, ఎంపికైన గ్రామాలలో పచ్చదనంతో గ్రామాలు అభివృద్ధికి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన క్లీన్ అండ్ గ్రీన్ పై ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని తెలిపారు,పచ్చదనం తో గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ గ్రామాలలో వీధులలో కాలవలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు రావు అన్నారు, అదేవిధంగా పచ్చదనంతో గ్రామాలు ఉంటే అభివృద్ధి ఉంటుందన్నారు. కొండూరు గ్రామంలోని చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా తూపిలి చెరువు సాగినీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి చేతుల మీదగా చెత్త సేకరణ బకెట్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రామయ్య,పంచాయతీ కార్యదర్శి శివకుమారి,సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు శిక్షణా తరగతులు పాల్గొన్నారు.



# వీరస్వామి పార్థివ దేహానికి నివాళులర్పించిన గాలి మురళి నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు



తిరుపతి జిల్లా తొట్టంబేడు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, ప్రస్తుత డీలర్ గత 30 సంవత్సరాలుగా పార్టీలో ఉంటూ దివంగత నేత మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్ పోతు గుంట గురవయ్య నాయుడుల అనుచరునిగా ఇప్పటి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో పార్టీ కార్యక్రమాలలో వారి కుటుంబ సభ్యులు అందరూ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ పార్టీకి ఎనలేని సేవలు చేస్తూ వారి సోదరులు చిల్లకూరు బాలసుబ్రమణ్యం బూత్ ఇంచార్జిగా వ్యవహరిస్తూ పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు. వీరాస్వామి గత నెల రోజులుగా తిరుపతిలోని హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఇబ్బందే లేదన్న తరుణంలో స్వగ్రామమైన తొట్టంబేడుకు తీసుకొని రావడం ఒక్కసారిగా శ్వాస పీల్చుకోలేక తుది శ్వాస విడవడం జరిగింది. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి.మురళి నాయుడు, తొట్టంబేడు సింగిల్ విండో అధ్యక్షులు భాస్కర్ ముదిరాజ్, మాజీ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ వెంకటేష్, వారి భౌతిక కాయానికి తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడులు చరవాణి ద్వారా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.ఉమేష్ రావు, మిన్నల్ రవి, ముని రాజా నాయుడు, మనోహర్, వజ్రం కిషోర్ తదితరులు పాల్గొన్నారు...

# 'సెన్యార్ 'తుఫాన్ ప్రభావంతో పాకాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహశీల్దార్ సంతోష్ సాయి..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:



నియోజకవర్గం పరిధిలోనిపాకాల మండలంలో'సెన్యార్'తుపాను రాబోయే ఐదు రోజులు పాకాల మండలం పై ప్రభావం చూపుతుందని వాతావరణ శాఖ సూచించారని పాకాల తహశీల్దార్ సంతోష్ సాయి శుక్రవారం తెలియజేసారు. ఈ నేపథ్యంలో సెన్యార్ తుఫాను పట్ల వీఆర్వోలు,వీఆర్ఏ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కాలువల్లో చెత్త పేరుకు పోకూడదు,వర్షపు నీరు నిలిచిపోకూడదు,సిబ్బంది 24 గంటలు గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఇరిగేషన్ అదికారులు మేజర్,మైనర్ చెరువులు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.రైతులకు ముందస్తు హెచ్చరికగా నీటమునిగే పంటలను వెంటనే గుర్తించాలని చెప్పారు. అలాంటి ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ రైతులకు మార్గనిర్దేశం చేయాలని తహసీల్దార్ ఆదేశించారు.పశువులను కూడా నిర్లక్ష్యం చేయొద్దు,పిడుగుపాటు ప్రమాదం ఉన్నందున పాడిరైతులు తక్షణ రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.చెరువులు-కుంటల దగ్గరకు వెళ్లడం ప్రాణాలతో చలగాటమే అని చెప్పారు.ఇలాంటి విపత్తు పరిస్థితుల్లో ఈత,చేపల వేట చేస్తే అది ప్రాణాలతో ఆడుకోవడమేఅని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.ఎక్కడైనా ప్రజలకు సమస్య వస్తే వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 9492712100కి తెలియజే యాలని అన్నారు.గ్రామాల్లో అప్రమత్తత పెంచేందుకు టాంటాం ప్రచారం తప్పనిసరి అని రెవెన్యూ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉంటారని ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన స్పష్టంచేశారు.

# సునీల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి – చిట్టమూరు

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మల్లాం గ్రామంలోని పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న కామిరెడ్డి సునీల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కిషోర్ నాయుడు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే తన ప్రజా సేవా పయనాన్ని మొదలుపెట్టిన కామిరెడ్డి సునీల్ రెడ్డి 27 ఏళ్లలోనే టీడీపీ సర్పంచ్ గా విజయవంతమైన ఎన్నికలను సాధించి, తాజాగా 38వ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నారు. ఆయన తన నిరంతర కృషి, నిజాయితీ, ప్రజల పట్ల అపార అభిమానంతో మండలంలో తన ప్రత్యేక గుర్తింపును సంతరించుకున్నారు.మండలంలోని పలు కీలక పదవులను పొంది, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గా, టీడీపీ మండల యూనిట్ ఇన్‌చార్జి గా కామిరెడ్డి సునీల్ రెడ్డి తన నాయకత్వంలో పార్టీ బలోపేతానికి తన సర్వశక్తివంతమైన పాత్రను నిర్వర్తిస్తున్నారు. ప్రజల సమస్యలకు పరిష్కారాలు లభించేలా నిరంతరం పని చేస్తూ, తనకంటూ చుట్టూ కూడా సానుకూలతని సృష్టించారు. ఇదేవిధంగా ఇంకా ఎన్నో పదవులకి ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు.



# తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద ప్రజా దర్బార్

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి,
(తురక అమరనాథ్): తిరుపతి



. ప్రజలు భారీగా తరలివచ్చి వారి సమస్య లు అర్జీ రూపంలో తెలపడం జరిగినది. మొత్తం 32 అర్జీలు రాగ వాటిలో ఇంటి స్థలాల కొరకు 06 అర్జీలు, పెన్షన్ కొరకు 18 ,రేషన్ కార్డ్స్ కొరకు 1 అర్జీలు, జాబ్ కొరకు 1, ట్రాఫిక్ సమస్యలు కొరకు 1, ఎమ్మార్వో సమస్య కొరకు 1 అర్జీలు,ఎలక్ట్రికల్మ సమస్య 01 జబ్బర్ లేఔట్ నుండి హెడ్ పోస్ట్ ఆఫీస్ రోడ్డు నందు రోడ్డుపై పాత కరెంటు స్తంభములో తొలగించవలనని అర్జీ రాగా (ఏపీ.డి సి.ఎల్),(ఏ.ఈ)కి ఫోన్ చేసి ఈ సమస్యను పరిష్కరించవలెనని తెలపడంతో వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని తెలపడం జరిగింది. ఏమిగో అపార్ట్మెంట్ రోడ్డు నందు డ్రైనేజ్ వర్కు మరియు రోడ్డు రాకపోకులకు చాలా ఇబ్బందికరంగా ఉండడం వలన అర్జీ రావడంతో మున్సిపల్ ఎస్సీ కి తెలపడం జరిగింది. ఏ దేవరాజు అనే అతను తిరుమలలో బూత్ ఇంచార్జిగా ఉంటూన్నారు. మీరు తిరుమల-తిరుపతి దేవస్థానం వారికి విన్నవించుకోవడం జరిగింది. రెడ్డి గొంతు నందు రోడ్డు గుంతల మైంగా ఉండడం వలన రోడ్డును బాగు చేయాలని కోరడం జరిగింది. కార్యక్రమానికి నగర పార్టీ ప్రెసిడెంట్ చినబాబు, రుద్రకోటి సధాశివమ్, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణా, దంపూరి భాస్కర్ యాదవ్, మన్యం శ్రీనివాసులు, బిజీ కృష్ణ యాదవ్ ,రజని కాంత్ నాయుడు,ఆముదాల తులసి ,ఆనంద్ యాదవ్,నాగరాజు,మూర్తీ రాయల్ ,బ్యాంక్ శాంతమ్మ, రేవతి , హేమావతి,సూర్య కుమారి, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# తూపిలిపాలెంలో మత్స్యకారుల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం తూపిలి పాలెం గ్రామంలోని శుక్రవారం టిడిపి నాయకుడు జైపాల్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు, మత్స్యకారులందరూ తమ కృషితో అభివృద్ధి చెందుతున్నారన్నారు మత్స్యకారులకు ప్రభుత్వం పరంగా వచ్చే సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాల మత్స్యకారులకు భరోసా కల్పిస్తుందన్నారు. మత్స్యకారులు దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి జైపాల్ పలువురికి పంచిపెట్టారు,అనంతరం సముద్రం తీరంలో మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారు కాపులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగలాపురంలో ప్రజా దర్బార్ కు అనూహ్యస్పందన

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి



నాగలాపురం మండల కేంద్రంలోని వర్తక సంఘం కళ్యాణమండపంలో శుక్రవారం ఉదయం ప్రజా దర్బార్ కార్యక్ర మం జరిగింది. సత్తి వేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా దర్బారులతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు భారీ సంఖ్యలో వచ్చి వినతులు సమర్పించారు. ప్రతి ఒక్క అర్జీని ఆన్లైన్లో పొందుపరిచి సమస్యను అధికారుల ద్వారా పరిష్కరిస్తామని కూరపాటి శంకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ నాయుడు, పల్లి కొండేశ్వరాలయ చైర్మన్ పద్మనాభ రాజు, పిచ్చాటూరు సింగిల్ విండో చైర్మన్ జై చంద్ర నాయుడు, తిరుమలరెడ్డి, టీ జే బాలాజీ రెడ్డి, టిజె ప్రణీత్ రెడ్డి, మండల టిడిపి కార్యదర్శి పార్తిభన్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ నమశ్శివాయం, మాజీ సర్పంచ్ విజయకుమార్, ఆర్ భాస్కర్ శెట్టి, సింగిల్ విండో డైరెక్టర్లు రాజశేఖర్, సుగ్రీవ రెడ్డి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పిచ్చాటూరు తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూం ప్రారంభం



ప్రజాభూమిప్రతినిధి – పిచ్చాటూరు

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను 'సెన్యార్' ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పిచ్చాటూరు తహసీల్దార్ కార్యాలయంలో నవంబర్ 21 నుంచి 25 వరకు ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. ఈ మేరకు తహసీల్దార్ టి.వి. సుబ్రహ్మణ్యం సిబ్బంది కోసం డ్యూటీ రోస్టర్ విడుదల చేశారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తక్షణ సమాచార సేకరణ,వర్షాల పరిస్థితిని బట్టి ఉన్నతాధికారులకు నిరంతరం సమాచారం చేరవేయాలని, నిర్ణీత సమయానికి సిబ్బంది విధుల్లో హాజరు కావాలని తహసీల్దార్ స్పష్టమైన సూచనలు జారీ చేశారు. అత్యవసర సమయంలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ఈ కంట్రోల్ రూం కీలకంగా పనిచేయనుంది. అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 94910 77052 తెలిపాలని తహసీల్దార్ మండల ప్రజలను కోరారు.

# శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వేడుకగా వసంతోత్సవం

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి(తిరుచానూరు)



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో శుక్రవారం సాయంత్రం వసంతోత్సవం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం, సాయంత్రం వాహనసేవల్లో పాల్గొని అలసిపోయిన అమ్మవారికి ఉపశమనం కల్పించేందుకు వసంతోత్సవం నిర్వహించారు. దీనిని ఉపశమనోత్సవం అని కూడా అంటారు. వసంతోత్సవంలో భాగంగా చందనంతోపాటు పలురకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో అమ్మవారికి విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం చల్లదనం కోసం చందనం జలాన్ని మాడ వీధుల్లో భక్తులు ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, అర్చకులు ఉత్సాహంగా భక్తులపై వసంతాలు చల్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్ , ఆలయ అర్చకులు బాబు స్వామి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు



- ఆకస్మిక తనిఖీలను ముమ్మరం చేయాలి
- క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ-పీఎన్‌డీటీ) చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవని.. సమన్వయ శాఖల అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్లను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో గర్భస్థ పిండలింగ నిర్ధారణ నిషేధ చట్టం, ఏఆర్‌టీ-సరోగసీ చట్టాల అమలుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది.

కమిటీ సభ్యులు, సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కమ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ ఎ.సత్యానంద్ హాజరైన సమావేశంలో కమిటీ ఛైర్మన్, కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ....జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఫిర్యాదులు వస్తే వాటిని త్వరితగతిన విచారించి, తగు చర్యలు తీసుకోవాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని.. చట్టంలోని నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమం, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రస్తుతమున్న స్కానింగ్ కేంద్రాలకు అదనంగా కొత్త రిజిస్ట్రేషన్లకు సంబంధించిన పన్నెండు దరఖాస్తులను, పదమూడు రెన్యువల్ దరఖాస్తులను, పందొమ్మిది మార్పుచేర్పుల (మోడిఫికేషన్) దరఖాస్తులను కమిటీ పరిశీలించి, చర్చించి, ఆమోదం తెలిపింది.

అదేవిధంగా సరోగసీ కి సంబంధించిన నాలుగు దరఖాస్తులకు కమిటీ ఆమోదం తెలిపింది. కొత్తగా స్కానింగ్ కేంద్రాల ఏర్పాటుకు, రెన్యువల్‌కు, మార్పులు, చేర్పులకు వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే కమిటీకి నివేదించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.సుఖప్రసవ సాధనం -- యోగాసనం సుఖ ప్రసవానికి యోగాసనాలు దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. గర్భిణులకు ఉపయోగపడే యోగాసనాల పోస్టర్ ను కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ఆడపిల్లలను రక్షించాలని తెలిపే పోస్టర్లను కూడా కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, వాసవ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జి.రేష్మీ, ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా. పద్మజ, ఎన్‌హెచ్‌ఎం డీపీఎంవో డా. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధాన కార్యదర్శి పి. రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు,సిఆర్టిలు,పిజిటిలు మరియు బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్రఅదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం కలసపాడులో రమణారెడ్డి మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన కేజీబీవీలలో పనిచేసే సిబ్బంది అందరూ అహర్నిశలు కష్టపడి మంచి ఫలితాలను సాధిస్తున్నారన్నారు. కానీ ఇంతలా కష్టపడుతున్న వారి సమస్యల పరిష్కారంలో మాత్రం ప్రభుత్వం మొండి వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు. ఆర్థిక పరమైన విషయాలలో కానీ,ఆర్థికేతర సమస్యల పరిష్కారంలో కానీ ప్రభుత్వం దృష్టి సారించకపోవడం శోచనీయమన్నారు.ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న మినిమం టైం స్కేల్(ఎమ్ టీ ఎస్) వర్తింపు సమస్యను పరిష్కరించే విషయంలో ప్రస్తుత ప్రభుత్వమైనా చొరవ తీసుకోవాలన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. పగలు,రాత్రులు అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తున్నప్పటికి ప్రభుత్వం వారిపై సవతితల్లి ప్రేమ కనబరుస్తుందన్నారు.వెంటనే మినిమం టైమ్ స్కేలు అమలు చేయడంతో పాటు మిగిలిన సమస్యల పరిష్కారంలో కూడా చొరవ తీసుకోవాలన్నారు. చివరకు సెలవుల మంజూరు విషయంలో కూడా జిల్లాస్థాయి అధికారులు వివక్ష కనపరుస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ తరగతులలో తెలుగు,ఇంగ్లీషు సబ్జెక్టులను సిఆర్టి లనే బోధించమనడం సరికాదన్నారు.వెంటనే కేజీబీవీ లలోని ఖాళీలను భర్తీ చేయాలన్నారు.వార్డెన్ మరియు నైట్ వాచ్మెన్ పోస్టులను మంజూరు చేసి సిఆర్టిలను రాత్రి విధుల నుండి మినహాయించాలన్నారు.

## తొండూరులో దోమల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

### జిల్లా మలేరియా అధికారిణి మనోరమ సూచనలు

ప్రజాభూమి తొండూరు:
తొండూరు మండలం సంతకొవ్వూరు పీహెచ్‌సీ పరిధిలోని ఆగుడూరులో జరుగుతున్న ఫ్రైడే-డ్రైడే శుభ్రత కార్యక్రమం మరియు వైద్య శిబిరాన్ని జిల్లా మలేరియా అధికారిణి మనోరమ ఆకస్మికంగా సందర్శించారు. దోమల నియంత్రణ చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఆరోగ్య సిబ్బందికి పలు మార్గదర్శకాలు ఇచ్చారు.బ్రిడ్జి నిర్మాణ పనుల నిమిత్తం ప్రాంతంలో తాత్కాలికంగా ఉన్న పశ్చిమ బంగాల్ కార్మికులకు





దోమకాటుతో కలిగే ప్రమాదాలు, మలేరియా నివారణ, ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో జ్వరగ్రస్తుల రక్తపుతల సేకరణ, లార్వా సర్వే, ఫీవర్ సర్వే వంటి కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు. మలేరియా కేసు గుర్తించిన వెంటనే తక్షణ చికిత్స అందించడం అత్యవసరమని పేర్కొన్నారు.ప్రతి ఇంటిలో దోమతెరలు తప్పనిసరిగా ఉపయోగించాలని, ఇంటి చుట్టుపక్కల నిల్వనీరు లేకుండా చూసుకోవాలని సూచించారు. శుక్రవారం ఫ్రైడే-డ్రైడే నిర్వహణ ద్వారా గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచితే దోమల వ్యాప్తి గణనీయంగా తగ్గుముఖం పడుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్ రాధా, సి.హెచ్.ఓ. నందిశ్వర రెడ్డి, ఆరోగ్య-ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీటెక్ రవి రెచ్చగొట్టే రాజకీయాలు మానుకొని అభివృద్ధి పై దృష్టి పెట్టు



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల వాళ్ళను పిల్లుల తో పోల్చే ఆదినారా యణ రెడ్డిని బీటెక్ రవి దైవంతో పోల్చుకుంటే సేవాగుణం ఉన్న భారతమ్మను మదర్ థెరిస్సా అంటే నీకు ఉలుకు ఎందుకు ఆదినారాయణ రెడ్డి ని విమర్శించితే సొంత కుటుంబం నుంచి ప్రతి స్పందన ఉండదు కానీ బిటెక్ రవికి మాత్రం స్పందించకుంటే నిద్ర పట్టదు ఇంతకు బీటెక్ రవి తెలుగుదేశం లో ఉన్నాడా లేక బీజేపీ లో ఉన్నాడో ప్రజలకు అర్థం అవ్వడం లేదు ఆదినారాయణ రెడ్డి పై అంత ప్రేమ ఉంటే నువ్వు కూడా జమ్మలమడు గు వెళ్లి మీ అన్న తో కలిసి దందాలు చేసుకో 4 పార్టీలు మారి 4 సార్లు గెలిచిన ఆదినారాయణ రెడ్డి కంటే ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్న జగనన్న కు తోడుగా చిత్తశుద్ధి తో ఉన్న సతీష్ రెడ్డి ని విమర్శించడం హాస్యాస్పదం వివేకానంద రెడ్డి కేసు గురించి మాట్లాడకపోతే నీకు రాజకీయ భవిష్యత్ ఉండదు అన్నట్లు ప్రతీ ప్రెస్ మీట్ లో నీకు టాపిక్ ఉండాల్సిందే చంద్రబాబు కేసులు వాదించే సిద్ధార్థ లుద్రా నే సునీత తరుపున వాదిం చడం వెనుక తెలుగుదేశం పార్టీ కి వివేకానంద కేసు కు మధ్య ఉన్న సంబంధం ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదు.అధికారం, పోలీసుల అండ దండలతో నోటికి వచ్చినట్లు మాట్లాడటం రెచ్చగొట్టి గొడవలు సృష్టిం చడం గొప్ప విషయం కాదు,ప్రజా సమస్యలపై చంద్రబాబు ను ప్రశ్నించి నిధులు తెచ్చే ప్రయ త్నం చేస్తే బాగుంటుంది.జెడ్పిటిసి ఎన్నికల ముందు నువ్వు మీ శ్రేణులను రెచ్చగొట్టి వైసిపి నాయకుల పైన చేయించిన దాడులు , అక్రమ కేసు లు గురించి మర్చిపోయి నువ్వు తాడిపత్రి వివాదం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. పులివెం దుల ఉప ఎన్నికల్లో నువ్వు చంద్రబాబు కలిసి రెచ్చగొట్టే వ్యాక్యలు చేయడం తోనే గ్రామాల్లో ప్రజలు రాళ్ళూ రువ్వడం జరిగింది,ఆ సమయం లో జగన్ మోహన్ రెడ్డి కాదు, కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నది. రాబోయే స్థానిక సంస్థల్లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం ఉందా , గత జెడ్పీఎన్నికల్లో మా ఎంపి అవినాష్ రెడ్డి గారు ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలకు వచ్చే దమ్ము ఉందా అని సవాలు విసిరితే అసలు ప్రజాస్వామ్యం కాదు ప్రజలే లేకుండా ఓటింగ్ జరిపిన నీకు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదు.



## అవినాష్ పేరుకు సౌమ్యుడు.. అతని ఆలోచనలు అత్యంత క్రూరం

### ఆది నారాయణరెడ్డి ని విమర్శించే స్థాయి వైసీపీకి లేదు

### బిజెపి నాయకులు వంగల శశిభూషణ్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
ఎంపీ అవినాష్ రెడ్డి పేరుకు సౌమ్యుడు అని అతని ఆలోచనలు అత్యంత క్రూరం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశి భూషణ్ రెడ్డి విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన బిజెపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి ఎక్కువ మంది కార్యకర్తలు ఉన్నటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ ఆ పార్టీని విమర్శించే స్థాయి వైసీపీలో ఉన్న ఏ స్థాయి నాయకుడికి లేదని, ప్రపంచంలో మోడీ కి ఉన్న ఆదరణ ఏ దేశా ధినేతకు లేదనేది మీ నాయకులు కూడా నమ్మిన టువంటి సత్యం అన్నారు .అలాగే ఈవీఎంల టాంపరింగ్ గురించి మీరు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అలా ఈవీఎంల ట్యాంపరింగ్ చేసే అవకాశం ఉన్నట్లే అయితే మీరు కూడా అదే ట్యాంపరింగ్ పద్ధతిలోనే గత ఎన్నికలలో 151 సీట్లు సంపాదించారా బుద్ధి ఉండి మాట్లాడాలా అని తెలిపారు. ట్యాంపరింగ్ గురించి మాట్లాడడం అనేది దానిలో ఉన్న శాస్త్రీయత గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. బిజెపికి ఉన్న ప్రజాధరణ దేశంలో ఒక ప్రాంతానికి పరిమితం కాలేదు దేశమం తా భారతీయ జనతా పార్టీ పరిపాలన యొక్క అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాయి కాబట్టి ఈరోజు భారతదేశానికి ప్రపంచంలోనే అత్యంత గుర్తింపు లభించిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదు అసలు జిల్లాలో ఉన్న ఎంపీటీసీ జడ్పిటిసి కార్పొ రేటర్ ల ను అందర్నీ కూడా మీరు ఏకగ్రీవం చేసుకున్నారని, దీన్ని ప్రజాస్వామ్యం అంటారా? ఇదే ప్రజాస్వామ్యం ఆరోజు మీరు చూపించారా? వేల్పుల రామలింగారెడ్డి ముందు పెట్టి టిఫిన్ బైరెటిస్ గనిలో మీరు చేసిన అక్రమాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని తెలిపా రు .జమ్మలమడుగు ఆదినారాయణ రెడ్డి ని ఇంటికి పోయే అంత ధైర్యం మీకుందా? మొన్నటి జెడ్పిటిసి ఎన్నికలలో కూడా పులివెందులకు వచ్చి ఇక్కడి భవిష్యత్తు అవసరాలకు సంబంధించినటు వంటి పనులకు భరోసా ఇచ్చి ముందుకు సాగిన ప్పుడు ఆయన ఎదిరించే దమ్ము ధైర్యం లేక తోక ముడిచారన్నారు. గతంలో ఎన్నికలలో మీరు ప్రజలను బెదిరించి కనీసం నామినేషన్ వేసే పరిస్థి తి లేకుండా చేశారన్నారు. పులివెందుల రాజకీయా లకు కూడా సరిపోని వ్యక్తి గా భావించే వ్యక్తి పులివెందులలో ఉన్న పాడా నిధులను దుర్వినియోగం చేసినప్పుడు ప్రజాస్వామ్యం గురించి తెలిసి రాలేదా.. ఆర్టీసీ బస్టాండ్ నిర్వహణ ఇక్కడ ఉన్నటువంటి వివిధ అభివృద్ధి పనుల పేరుతో మీరు దోచుకున్నటువంటి తీరును ప్రజలు గమని స్తూనే ఉన్నారు. పులివెందుల ప్రజలు పిల్లులు కాదు వైయస్ ఫ్యామిలీ ఉన్నవారు పిల్లలు అని మాత్రమే సంబోధించిన ఆదినారాయణ రెడ్డి గారి పట్ల మీరు కారు కూతలు మాట్లాడవద్దని తెలిపా రు ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిరస్కరించి ప్రతిపక్ష హోదా లేని పరిస్థితిలో కూర్చోబెట్టిన తరుణంలో మీరు ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడడం అభివృద్ధి గురించి మాట్లాడటం విచారకరమని తెలిపారు.గతంలో ఆదినారాయణ రెడ్డి కుటుంబం యొక్క త్వరలోనే మీ వైఎస్ కుటుంబానికి జమ్మల మడుగు నియోజకవర్గంలో స్థానం దొరికింది కాబట్టి ఆదినారాయణ రెడ్డి ని విమర్శించే స్థాయిలేని మీరు అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వర రెడ్డి,మండలాధ్యక్షుడు,కిసాన్ మోర్చాఉపాధ్యక్షుడు రాజశేఖర్,ఉపేంద్ర,ఎస్సీ మోర్చాజిల్లా అధ్యక్షులు శ్రీరాములు, నవీన్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ట్రిబుల్ ఐటీ విద్యార్థులు

### - ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

ప్రజాభూమి, వేంపల్లె
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ట్రిబుల్ ఐటీ విద్యార్థులు ఎంపికైనట్లు ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. ట్రిపుల్ ఐటీ(ఆర్కే వ్యాలీ) స్కూల్ గేమ్స్ లో భాగంగా యోగా అండర్ 17-19 విభాగంలో యోగసన




పోటీలను కడపలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి దాదాపు 350 మంది బాల, బాలికలు ఈ పోటీలకు హాజరయ్యారు. వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారు నవంబర్ 23 నిండి 25 వరకు బాపట్లలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి పియుసి మొదటి సంవత్సరానికి చెందిన 10 మంది విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే అవకాశాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, రిజిస్ట్రార్ అమరేంద్ర విద్యార్థులకు తమ అభినందనలు తెలియజేసి, రాష్ట్రస్థాయి పోటిలకు ఎంతో ప్రోత్సాహన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏవో రవికుమార్, డీన్ రమేష్ కైలాష్, సీఓఈ అరుణ్ కుమార్, ఫైనాన్స్ ఆఫీసర్ రమేష్, జి.వెంకటేష్, యోగా అధ్యాపకులు వి.లక్ష్మి భారతి, అశోక్, శ్రీదేవి తదితరులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేసి ఇలాంటి పతకాలు మరెన్నో సాధించాలని ప్రోత్సహించారు.



## గండి క్షేత్రంలో అంజన్న హుండీ లెక్కింపు

### - గండి ఆలయ సహాయ కమీషనర్ వెంకట సుబ్బయ్య

ప్రజాభూమి, చక్రాయపేట
రాయలసీమ జిల్లాలలో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామివారి హుండీల లెక్కింపు (పరకామణి) కార్యక్రమం ఆలయ సహాయ కమీషనర్ వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో 84 రోజులకు గాను స్వామివారి 7 శాశ్వత హుండీలు లెక్కించగా రూ.25,07,015/-లు నగదు, 000.007మిల్లీ గ్రాముల బంగారు, 000.800 గ్రాముల వెండి వస్తువులు, అన్నదానం హుండీ ద్వారా రూ.66,247/-లు భక్తులు సమర్పించారని తెలిపారు. అధికారులు, దేవస్థానం ఉద్యోగులు, స్వామివారి సేవకులు రాష్ట్ర ఉన్నతాధికారుల సూచన మేరకు సాంప్రదాయ వస్త్రధారణతో పరకామణి నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ సూపరింటెండెంట్ రమణమ్మ, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, చక్రాయపేట ఏపీజీ బ్యాంక్ సిబ్బంది, బందోబస్తు నిమిత్తం ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ పోలీస్ సిబ్బంది మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం

### - పంచాయతీ ఈఓ ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి


ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు పంచాయతీ ఈఓ ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి తెలిపారు. గత కొన్ని నెలలుగా పేరుకు పోయిన పెద్దపెద్ద చెత్త దిబ్బలను పరిశుభ్రం చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ సిబ్బందికి కావల్సిన పనిముట్లు జర్కిన్లు, టోపీలు, బ్లౌజులు,




మాస్కులు అందజేశారు. భరత్ నగర్, బాలుర ఉన్నత పాఠశాల, శ్రీ కృష్ణ దేవాలయము, అర్ధ కేజీ సందు, చింతమడుగు పల్లె, మౌని బాబా దేవాలయం, షాది ఖానా, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, జీవాల మార్కెట్ యందు నెలకు పైగా అపరిశుభ్రత పేరుకుపోవడంతో ఆ ప్రదేశాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమానికి శ్రీ కాళహస్తి ఈటిసి సీనియర్ ఫ్యాకల్టీ సరళ దేవి, ఎంపీడీవో కులాయమ్మ మరియు డిపిఆర్ సి ప్రాజెక్ట్ కో - ఆర్డినేటర్ రమణా రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి బాబా శతవర్ణ జన్మదిన మహోత్సవ వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పాత మార్కెట్లో ఉన్న శ్రీ సత్య సాయి బాబా మందిరంలో 23వ తేదీ వరకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతవర్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకట నలో తెలియజేశారు. నేటి ఉదయం 8 గంటలకు సత్యసాయిబాబా వ్రతం నిర్వహిస్తున్నామని వ్రతానికి సంబంధించిన పూజా ద్రవ్యములు ఉచితంగా ఇస్తున్నామని వారు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్ర మం ,23వ తేదీ శ్రీ సత్య సాయి బాబా వారి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని సాయి సేవా సమితి సభ్యులు కోరారు.

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా చంద్ర నాయక్

జాభూమి, హిందూపురం టౌన్
రైతులకు సంబంధించిన విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించనున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్ర నాయక్ పేర్కొన్నారు. హిందూపురం డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా శుక్రవారం చంద్ర నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏడిలు, ఏఈలతో పాటు ఉద్యోగులు ఆయన్ను కలిసి పుష్ప గుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం చంద్ర నాయక్ మాట్లాడుతూ, రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీ కరించనున్నట్లు తెలిపారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. యావత్ సిబ్బందిని ఏకతాటిపై తీసుకొచ్చి విద్యుత్ శాఖ రెవె న్యూ అభివృద్ధికి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ శాఖ పరిధిలో విద్యుత్ పరంగా ఎవరికి ఏసమస్య వచ్చినా నేరుగా తమ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలని తెలిపారు.




Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

# సానా సతీష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు కంటి పరీక్షలు





ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

సానా సతీష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏలూరు అమీనా పేటలో ఉన్నటు వంటి శ్రీ సురేష్ చంద్ర బహుగుణ పోలీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు నేత్ర సంరక్షణ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్,ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అడ్మిన్ మాట్లాడుతూ అన్ని అవయవల కెల్లా కంటి చూపుకు ప్రాధాన్యత ఉందని, విద్యార్థి దశ నుంచే కంటి చూపు పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ కార్యక్రమంలో తెలియ చేసినారు.అతిథి గా పాల్గొన్న ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ కంటి సంరక్షణ కార్యక్రమాన్ని స్థాన సతీష్ ఫౌండేషన్ వారు పోలీస్ స్కూల్లో నిర్వహించడం చాలా సంతోషదాయకమని, ప్రతి ఒక్కరికి కంటి చూపు ఎంతో అవసరమని, కంటి చూపు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ జిల్లా ఎస్పీ 8వ తరగతి లోనే చదువుతూ ఉండగానే తన యొక్క కంటి చూపుకు చూపించు కోవడం వలన కంటి అద్దాలు వేసుకోవడం వలన చదువులో ప్రాముఖ్యతను కలిగినానని పోలీస్ స్కూల్లో చదువుతున్నటువంటి విద్యార్థిని, విద్యార్థులు పేద మధ్య తరగతి వారు అని గ్రహించినటు వంటి సానా సతీష్ ఫౌండేషన్ ఈ కంటి చూపు విద్యార్థి విద్యార్థులలో చూపించడం హర్షించదగినటు వంటిదని విద్యార్థిని విద్యార్థులు ముఖ్యంగా సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించాలని, మనిషి యొక్క ఆస్తి అంటేనే శరీర భాగాలని, కోట్లు సంపాదించిన శరీర భాగాలు పోతే అవి తిరిగిన పొందలేమని కంటి చూపు వలన చాలా విలువ అయినాది అని, కంటిని సంరక్షించు కోవాలని కంటికి సంబంధించినటు వంటి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, మీరు తీసుకొనడమే కాకుండా మీ కుటుంబ సభ్యులకు చుట్టు ప్రక్కల వారికి కూడా కంటి చూపు పట్ల అవగాహనను కల్పించాలని, పోలీస్ స్కూల్ అంటేనే డిసిప్లేన్ కి మారు పేరు అని విద్యార్థిని విద్యార్థులు కంటిచూపు పట్ల తగిన జాగ్రత్తలను తీసుకోవాలని, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యార్థిని విద్యార్థులకు తెలియ చేసినారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ మాట్లాడుతూ సర్వేంద్రి యానం నయనం ప్రధానం అని కంటి చూపును కోల్పోతే ప్రపంచాన్ని ఏమీ చూడలేమని, ప్రపంచంలో ఉండేటటువంటి విశేషాలను గ్రహించలేరని ప్రపంచంలో ఏమి జరుగుతుందో అని కూడా చూడలేరని, విద్యార్థి దశ నుంచి విద్యార్థిని విద్యార్థులు కంటి చూపు పై దృష్టి పెడితే ఎటువంటి వ్యాధులురావని తల్లి దండ్రులు వారి యొక్క పిల్లలకు ముందుగా కంటి విషయంలో తగిన జాగ్రత్తలను వహిం చాలని సానా సతీష్ ఫౌండేషన్ వారు ఇటు వంటి కార్యక్రమాన్ని జిల్లా లోని అన్ని విద్యా సంస్థలలో నిర్వహించడం అంటే ఎంతో అభి నందించదగిన విషయమని ఈ సందర్భంగా తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఆర్ ఐ ఏ ఆర్ సతీష్ ఏలూరు త్రి టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు, సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడి యం స్కూల్ ప్రిన్సిపల్ స్రవంతి ఆర్ఎస్ఐ నరేంద్ర ప్రసాద్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయు లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దెందులూరులో ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

స్వామియే శరణమయ్యప్ప అంటూ 45 రోజులు పాటు కటోర దీక్ష నిర్వహించి శబరిమల యాత్రకు దెందులూరు మండలం దెందులూరు గ్రామానికి చెందిన అయ్యప్ప మాలదారులు శుక్రవారం ఇరుముడి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహిం చారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వాములు భక్తులు నామస్మరణతో ఆలయ ప్రాంగణం శరణు ఘోషతో మార్మోగిపోయింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పించి వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

## అమలాపురం టూరిజం అభివృద్ధికి బాటలు వేద్దాం
### ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

టూరిజానికి కోనసీమ ఆయువపట్టు. అందులో అమలాపురం నియోజకవర్గం అన్ని విధాల అనుకూలం అని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ ని విజయవాడ ,ఆటో నగర్ లో ఉన్న టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయం లో శుక్రవారం కలిసిన ఆయన అంబేద్కర్ కోనసీమ లో వున్న టూరిజంపై వివరించారు. ఎస్.యానాం సంక్రాంతి బీచ్ ఫెస్టివల్ కు నిధులు మంజూరు చేయాలనీ, అలాగే అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం లో రివర్ టూరిజం ,బీచ్ టూరిజం ల అభివృద్ధి కి నిధులు మంజూరు చేసి ప్రాజెక్ట్ లు నిర్మించాలని ఎమ్మెల్యే ఆనందరావు కోరారు. ఈ నెల 25 వ తేదీన అమలాపురం సందర్శించి అన్ని విధాలా టూరిజం అభివృద్ధికి సహకరిస్తాను అని శాసనసభ్యులకు ఆయన హామీ ఇచ్చారు.

## జాతర సందర్భంగా ఏలూరు తూర్పువీది గంగానమ్మ ఆలయాన్ని దర్శించుకున్న స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు తూర్పు వీధిలోని శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర సందర్భంగా రాష్ట్ర స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏలూరు చాటపర్రు లోని శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరుగుతున్న అమ్మవారి జాతర ఏర్పాట్లు పై ఆలయ కమిటీ నిర్వాహకులతో చర్చించారు.. ఈ నెల 23వ తేదీన అమ్మవారిని భూమ్మీద పాదం మోపటం, అదేవిధంగా 26వ తేదీన అమ్మవారిని మేడల్లో ప్రవేశపెట్టే కార్యక్రమం అత్యంత ఘనంగా జరగబోతుందని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ శతాబ్ద కాలం పైగా చరిత్ర కలిగిన ఏలూరు తూర్పు వీధి శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, అమ్మవారి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు.. ఇటీవల జరిగిన అమ్మవారి ముడుపు కట్టుట కార్యక్రమం కూడా అత్యంత ఘనంగా నిర్వహించడం, అదేవిధంగా శ్రీ మానోత్సవం కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఇదే విధంగా రాబోయే రోజుల్లో కూడా జాతరను అత్యంత ఘనంగా నిర్వహించేలా కమిటీ నిర్వాహకులుపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి కి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి ఏలూరు తూర్పువీది గంగానమ్మ జాతర కమిటీ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అంబేద్కర్ గురుకుల విద్యార్థి సూసైడ్

జంగారెడ్డిగూడెం అంబేద్కర్ గురుకుల విద్యార్థి సూసైడ్ చేసుకున్న క్లాస్ రూమ్ లో సీసీ టీవీ ఫుటేజ్ పరిశీలించిన జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాష్



ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

విద్యార్థి పదవ తరగతి పొడపాటి కావ్య మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థులు అందరూ బయటికి వెళ్లిన సమయంలో వారితో పాటుగా బయటకు వెళ్లి భోజనం చేసే ప్లేటు మర్చిపోయాను తీసుకుని వస్తాను అని మరల క్లాస్ రూమ్ లోకి వచ్చి క్లాస్ రూమ్ లో ఎవరూ లేని సమయంలో వెనక భాగంలో ఉన్న టేబుల్ పైకి ఎక్కి తన మెడలో ఉన్న యూనిఫామ్ సున్నితో అదే క్లాస్ రూమ్ లో ఉన్న ఫ్యానుకు ముడి వేసుకుని సీసీటీవీ ఆధారంగా హ్యాంగింగ్ చేసుకోవడం జరిగింది తల్లి డయల్సిస్ పేషెంట్ తండ్రి సెల్ఫ్ డ్రైవర్ గా పని చేస్తాడు

## ఘనంగా శివపార్వతుల శాంతి కళ్యాణ మహోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు

మండల కేంద్రమైన కుక్కునూరు శివాలయంలో కార్తీక మాసం ముగియడంతో శుక్రవారం నాడు ఘనంగా శివపార్వతుల శాంతి కళ్యాణ మహోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి మండలంలోని వందలాది మంది భక్తులు శివాలయం చేరుకొని ఈ కళ్యాణ మహోత్స వాన్ని తిలకించారు ఈ కళ్యాణ మహోత్స వం అనంతరం భారీగా తరలి వచ్చిన స్వాములకు మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు విరాళాలు తమ వంతు సహాయంగా అన్నదాన కార్యక్రమానికి అందించడంతో ఈ కార్యక్రమం అందరిని సంతృప్తి పరిచే విధంగా అన్నదాన కార్యక్రమం జరిగినది

## బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

సీఎం సహాయ నిధి పేదల ఆరోగ్య సంరక్షణకు పెద్ద తోడ్పాటుగా నిలుస్తోందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు . ఏ విషమమైన పరిస్థితుల్లోనైనా ప్రజలకు అండగా నిలుస్తూ, వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటోందని తెలిపారు.శుక్రవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 7,33,000/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న కుటుంబాలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యం అంటే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని. ఆర్థిక ఇబ్బందులు వైద్యం పొందడంలో అడ్డంకిగా మారకూడదన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం అని . ఈ నిధి ద్వారా మరెంతో మంది బాధితులు మెరుగుపడాలని ఆశిస్తున్నాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా భద్రత ఏర్పాట్లును పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ద్వారకాతిరుమల మండలం, జగన్నాధపురం గ్రామంలో పర్యటన నేపథ్యంలో, ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్,అధికారులతో కలిసి జగన్నాధపురం గ్రామంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి, భద్రతా అంశాలను సమీక్షించారు.ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు ఉప ముఖ్యమంత్రి పర్యటించే మార్గాలు, సభ స్థలాలు మరియు వాహనాల పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు.ఎలాంటి అవాంతరాలు, ఇబ్బందులు లేకుండా ఉప ముఖ్యమంత్రి పర్యటన తాపీగా సాగేలా పటిష్టమైన బందోబస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు. ప్రజలకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపులు, నియంత్రణ చర్యలను స్పష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లా సివిల్, ఏఆర్, ట్రాఫిక్ విభాగాల,డ్రోన్ కెమెరాల సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రతి చెక్ పాయింట్ వద్ద నిఘా కట్టుదిట్టంగా ఉండాలని ఎస్పీ అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే ప్రజలు, అభిమానులు పోలీసులకు సహకరించాలని, భద్రతా నియమాలను పాటించాలని జిల్లా ఎస్పీకోరారు.జిల్లా ఎస్పీ తో పాటుగా ఏలూరు డీఎస్పీడి శ్రావణ్ కుమార్, పోలవరం డీఎస్పీ ఎం వెంకటేశ్వరరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, భీమడోలు ఇన్స్పెక్టర్ యు జే విల్సన్, పోలవరం ఇన్స్పెక్టర్ బాల సురేష్ బాబు, ఎస్ఐ లు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## విహారయాత్రికుల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదు



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన పర్యాటక ప్రాంతాల్లో ఒకటి పాపికొండల పర్యాటకం ఒకటి, ఈ పాపికొండల విహారయాత్రకు బోట్లు మీద విహరించటానికి రోజు వందలాది మంది పర్యాటకులు వస్తుంటారు, పర్యాటకుల భద్రత విషయానికి వచ్చేసరికి, బోటు ఓనర్లు సిబ్బంది విహార యాత్రికుల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని, పూర్తిస్థాయి సేఫ్టీ ప్రికాషన్స్ పాటించాల్సిందేనని యటపాక సిఐ కన్నంరాజులు అన్నారు. శుక్రవారం రేకపల్లి తహసిల్దార్ కార్యాలయం నందు మండల తాసిల్దార్ వై సరస్వతి సమక్షంలో బోటు ఓనర్లు మరియు సిబ్బంది, టూరిజం డిపార్ట్మెంట్, సీఐ ఎటపాక, ఎస్సై విఆర్ పురం, ఫైర్ డిపార్ట్మెంట్ లతో సమన్వ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా బోటు యజమానులు అందరికీ, వారి సిబ్బందికి అధికారులు తగిన సూచనలు అందించారు. బోటు ఓనర్లు అన్ని రకాల లైసెన్సులు కలిగి ఉండాలని, బోటులో సిబ్బంది గానీ మరియు బోట్లో ప్రయాణించు టూరిస్టులు గాని ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించరాదని తెలియజేశారు. అత్యవసర సమయంలో అన్ని డిపార్ట్మెంట్లు కలిసి తగిన విధంగా స్పందించ వలసిందిగా సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్ కుమార్, అటవిఅధికారు, ఫైర్ అధికారులు, ఇరిగేషన్ ఏఈ, బోటు ఓనర్లు, వాళ్ల రంగారెడ్డి, వాళ్ల వెంకటేశ్వరరెడ్డి, కొత్త రాజ, ఏడవెల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు మండలాల్లో ప్రతి మంగళవారం జనవాణి కార్యక్రమం ప్రారంభం
### -పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

పోలవరం నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను మరింత సమీపంగా తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రతి మంగళవారం "జనవాణి కార్యక్రమం"ను ఏడు మండలాల్లో నిర్వహించనున్నట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు విలేకరుల సమావేశంలో చెప్పారు.శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజల సమ స్యలు ప్రత్యక్షంగా వినేందుకు, వెంటనే స్పందించే విధంగా జనవాణి కార్యక్రమాన్ని ప్రతి మం డల కేంద్రంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజలకు సంబంధించి చిన్నా పెద్దా ఎలాంటి సమస్య లేదా పిర్యాదు అయినా కూడా ఈ కార్యక్రమంలో స్వేచ్ఛగా ఇవ్వవచ్చని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు.

## నిత్యవసరకుల పైన ఆందోళన "కోట " తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన

ప్రజాభూమి ప్రతినిధి-కామవరపు కోట



అధిక ధరలను తగ్గించాలని పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు అన్నిటినీ తగ్గించాలని కూరగాయలు ఉప్పు పప్పు రేటులు నూనె రేటులు తగ్గించాలని సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు టీ ప్రకాష్ అన్నారు. మార్కెట్లో పేదలు కూలీలు కార్మికులు కర్షకులు నిత్యవసర సరుకులు ధర లు రోజు రోజుకు పెరుగుతా ఉంటే సరుకులు కొనలేక పేదలు అల్లాడిపోతున్నారు. మార్కెట్లో ఏమి కొనేటట్టు లేక అల్లాడిపోతున్నారు. అందుకనే పెరిగిన రేటులను తగ్గించాలి అధిక ధరలను తగ్గించాలి అంటూ డిమాండ్ చేస్తూ కామవరపుకోట చచ్చేవలయం ముందు ధర్నా చేసినా ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో తలారి ప్రకాష్ బోడ ఏసుపదం, సముద్రాల సుందర్రావు పోలిమెట్ల రమేష్,తాళం సత్యనారా యణ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

## దోమల నిర్మూలన సామాజిక బాధ్యతగా భావించాలి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



కీటకాలన్నిటిలో దోమ అత్యంత ప్రమాదకరమైన కీటకమని అది మన రక్తాన్నే తాగి, మనకు ప్రాణాంతకమైన అంటువ్యాధులను మలేరియా, డెంగ్యూ మొదలుగు జ్వరాలను సంక్రమింపచేసే చిన్న కీటకమని దోమల నిర్మూలన ప్రజలు సామాజిక బాధ్యతగా భావించాలని జ్వాలా పరమేశ్వర కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నీలిమ, అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు అన్నారు.ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో స్థానిక ఏలూరు జ్వల పరమేశ్వర కాలనీ, జేపీ కాలనీలలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ, మనకు ఎక్కువగా హాని చేసే మలేరియా దోమ డెంగ్యూ దోమలు మన గృహాల్లో ఉండే మంచినీటి నిల్వ ప్రాంతాలైన తొట్టెలు, డ్రమ్ములు, వాడేసిన టైర్లు వాడేసిన కొబ్బరి బొండాలు, రుబ్బురోలు, పూల కుండీలు, ఫ్లవర్ వాజ్ లు మొదలు స్థలాల్లో పెరుగుతాయి కాబట్టి వారానికి ఒకసారి కడిగి ఆరబెట్టుకోవాలని వర్షం నీరు నిల్వ లేకుండా చదును చేసుకోవాలని, దోమకాటు నుండి సంరక్షించుకోవాలి,జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా పట్టణ ప్రాథమిక ఆరోగ్యంద్రాలో 63 రకాల రక్త మూత్ర పరీక్షలు నిర్వహిస్తారు కాబట్టి ప్రతి ఒక్కరు ప్రభుత్వ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి, శీతాకాలంలో సంభవించే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెల్త్అసిస్టెంట్స్ మేకా శ్రీనివాసరావు, హనుమంతు ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 14
శనివారం 22, నవంబర్ 2025

## గ్రంథాలయ వారోత్సవాలకు అనూహ్య స్పందన

### -సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ




ప్రజా భూమి ప్రతినిధి-ముదినేపల్లి

గ్రంథాలయ వారోత్సవాలకు అనూహ్య స్పందన లభించిందని సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ అన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాలు ముదినేపల్లి గ్రేడ్-3 శాఖ గ్రంథాలయంలో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారం రోజులపాటు పాఠశాల విద్యార్థులు , మహిళలు వివిధ కార్యక్రమాల ద్వారా పోటీల్లో పాల్గొనడం , వివిధ రంగాలకు చెందిన వ్యక్తుల సందేశాలు ఉత్తేజానిచ్చాయన్నారు. క్రమం తప్పకుండా వారోత్సవాల్లో పాల్గొని పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు , బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎం శ్రీదేవి , బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ , గణిత ఉపాధ్యాయులు కొత్తూరు సుబ్బయ్య , ఉపసర్పంచ్ ఈడే సుధాకర్ , బిజెపి మండలపార్టీ అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి , మీసాల సత్యనారాయణ , మొవ్వ ఫణి , జడ్పీ ఉన్నత పాఠశాల , గౌతమ్ , ఇండోసాక్సన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తలారి వెంకటస్వామిని పరామర్శించిన జయమంగళ

ప్రజా భూమి ప్రతినిధి- మండవల్లి



ఏలూరు జిల్లా. కైకలూరు నియోజకవర్గం. మండవల్లి మండలం. చావలపాడు గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తలారి వెంకటస్వామి ఉదయం యాక్సిడెంట్ అయింది. ఏలూరు ఆంధ్ర హాస్పిటల్‌కు వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మరియు మైకాపుల రామాంజనేయులు ఖాదర్ భాషా, తలారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు వంగ నరసింహారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా తాసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్, ఎంఈఓ వీరస్వామి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతరైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, జనసేన నాయకుడు తులా రామలింగేశ్వర రావు, గోపాలకృష్ణ గోకలే ఎంఎంవి సాంబశివరావు, లైబ్రేరియన్ వర్ధన్నపు శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు..



ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం

పోలవరం నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులు సజ్జ తేజస్వికి,రెడ్డి సూర్య ప్రతాప్, కొండ అన్నవరం, కోటం సోమరాజు,అను నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందుతుందని తెలిపారు. వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, జనసేన పార్టీ పోలవరం మండలం ఉపాధ్యక్షులు తెలగం శెట్టి రాంప్రసాద్, ఎల్ ఎన్ డి పేట జనసేన నాయకులు కొల్లూరి శ్రీనివాస్, జనసేన సీనియర్ నాయకులు సిద్ధన రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జేగురుపాడులో క్లీన్ అండ్ గ్రీన్ శిక్షణ

ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం రూరల్



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా కడియం మండలానికి సంబంధించి జేగురుపాడులో శుక్రవారం ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండలంలో అందరు పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్ర, షెడ్డు మిత్ర లతో ఈ శిక్షణ జరిగింది.గ్రామాన్ని ఎలా శుభ్రపరచడం అనేదానిపై ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించింది. అందుకనే మండలంలో క్లాప్ మిత్రాలు, షెడ్డు మిత్రాలు అందరూ కలిసి జేగురుపాడు విచ్చేశారు. అందరూ కలిసి పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర వద్ద శిక్షణ నిర్వహించారు. ఇంటింట చెత్త సేకరణ,గ్రామ శివార్లలో అధికంగా ఉండే చెత్తపోగులు తొలగించడం వంటి వాటిపై తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివొ నల్లం శ్రీనివాస్, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులు అయినవిల్లి శ్రీనివాసరావు, రూప్ చంద్, శ్రీనివాస్ రెడ్డి,రావిపాటి సత్యనారాయణ,తాతారావు తదితర కార్యదర్శులు పాల్గొన్నారు.

## నైట్ స్టడీ, నైట్ హాల్ట్ విధుల పేరుతో ఉపాధ్యాయులను వేధించడం తగదు

### ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు




ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

ఉపాధ్యాయులను నైట్ స్టడీ నైట్ హాల్ట్ విధుల పేరుతో వేధించడం తగదని ఆదివాసి టీచర్ అసోసియేషన్ (ఎ టి ఎ ) రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు అన్నారు. బుట్టాయగూడెంలో శుక్రవారం ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సరియం నాగేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ వసతి గృహాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడం పేరుతో గిరిజన సంక్షేమ డైరెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులు అసంబద్ధంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. వసతి గృహాల, పాఠశాలల విధులు వేరువేరుగా ఉంటాయని, వసతి గృహాల విధులను కూడా ఉపాధ్యాయులకు కేటాయించడం తగదని అన్నారు. రాత్రిపూట స్టడీ అవర్స్ విధులు నిర్వహించి, వసతి గృహాలలోనే బస చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించడం వారిని మానసికంగా వేధించడమే అవుతుందని వాపోయారు. వసతి గృహాల నిర్వహణలో లోపాలు ఉంటే ప్రభుత్వం, అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి తప్ప అసంబద్ధమైన ఉత్తర్వులు జారీ చేసి ఉపాధ్యాయులను వేధించడం సరికాదన్నారు. గురుకుల పాఠశాలల విధానాన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు వర్తింప చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వెంటనే గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు స్టడీ అవర్స్ నైట్ హాల్ట్ కొరకు జారీ చేసిన ఉత్తర్వులు జీవో నెంబర్ 46 వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఉత్తరవులను ఉపసంహరించుకోకుంటే ఎంతటి న్యాయపోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెల్లం రాములు, ఏలూరు జిల్లాగౌరవ ఉపాధ్యక్షుడు సోదెం రాజు, ప్రధాన కార్యదర్శి కుంజా రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు తెల్లం గంగరాజు, ఉపాధ్యాయులు పైదా సురేష్, ధర్మల బాబురావు, నూపా పార్వతి, వంకా శ్రావణ సంధ్య ,తదితరులు పాల్గొన్నారు.

## 29న పాలకొల్లులో ఎల్ఐసి ఉద్యోగుల మహాసభ గోడ పత్రిక ఆవిష్కరణ




పజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

నవంబరు నెల 29 వ తారీఖున పాలకొల్లులో జరగబోయే , రాజమండ్రి ఎల్ఐసి ఉద్యోగుల మహాసభ గోడ పత్రిక ఆవిష్కరణలిఈ నెల 29 వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లులో జరగబోయే రాజమండ్రి డివిజన్ 28వ మహాసభ లో, ఎల్ఐసి క్లాస్ 3 మరియు 4 ఉద్యోగులు 350 మంది భాగస్వామ్యం అవుతున్నారని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ రాజమండ్రి డివిజన్ ప్రధాన కార్యదర్శి కా యమ్ కోదండరామ్ తెలిపారు. ఈ మహాసభ కి సంభందించిన గోడ పత్రిక ను ఎల్ఐసి పాలకొల్లు బ్రాంచ్ ఆఫీస్ లో, లంచ్ టైంలో, ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు. ఈ మహాసభ లో హైదరాబాద్ నుంచి జోనల్ ఫెడరేషన్ నాయకులు కా.రవీంద్రనాథ్, పి.సతీష్ మరియు కిషోర్ కుమార్ లు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశం లో ఇన్సూరెన్స్ రంగం కి సంభందించిన ముఖ్యమైన అంశాలు చర్చకు వస్తాయి అని చెప్పారు. ఎల్ఐసి లో చాలా కాలం గా ఖాళీ గా ఉన్న క్లాస్ 3 మరియు 4 ఉద్యోగాలు భర్తీ , నూతన పెన్షన్ పథకం రద్దు చేసి, ఎల్ఐసి లో ఉద్యోగులు అందరికీ 1995 పెన్షన్ పథకం అమలు , ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కు గుర్తింపు మొదలగు అంశాలు పై చర్చించి తగు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా , బీమా రంగం లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు శాతం 100కిపెంచడాన్ని వ్యతిరేకిస్తున్నామని, బీమా చట్ట సవరణలు వ్యతిరేకిస్తున్నామని, బీమా రంగం లో ప్రభుత్వ వాటా తగ్గింపువ్యతిరేకిస్తున్నామని, ఉద్యోగాల ఔటసొర్సింగ్ ను వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తున్నామని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ ఈ సమావేశం లో తీర్మానాలు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ లోఇన్స్యూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ రాజమండ్రి డివిజన్ అద్యక్షులు మాథ్యూస్, ప్రధాన కార్యదర్శి యమ్. కోదండరామ్, ఉపాధ్యక్షులు సత్యదేవా,ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి సమ్మతం గనెయ్యా, ఓబీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, పాలకొల్లు బ్రాంచ్ యూనిట్ అద్యక్షులు సియెచ్. మురళీకృష్ణ , కార్యదర్శి కె. సురేంద్రన్, బ్రాంచ్ ఇతర నాయకులు, జగదీష్ ,నగేష్, డి వి ఆర్ కె మూర్తి, విజయకుమార్, ఏ ఆర్ కె ప్రసాద్, నాగరాజు, మహిళా ఉద్యోగులు కనకదుర్గ, సుశీల,దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవం




ప్రజాభూమి ప్రతినిధి-నరసాపురం

నరసాపురంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో భారీ ప్రజాసభ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖామాత్యులు భూపతిరాజు శ్రీనివాస వర్మ, నీటి పారుదల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, రాష్ట్ర మైనారిటీ ప్రభుత్వ సలహాదారు ఎం.ఏ. షరీఫ్, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధ కృష్ణ, నరసాపురం టిడిపి ఇన్చార్జ్ పోత్తూరు రామరాజు, జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు , మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర వడ్డీలు కార్పొరేషన్ చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు బండారు మాధవ నాయుడు, కొత్తపల్లి జానకిరామ్, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి సునీల్ నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఎన్ ఎఫ్ ఏ వర్కింగ్ చైర్మన్ ఎస్ ప్రభాకర్, వాతాడి కనకరాజు, ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ శ్రీవేద, ఫిషరీస్ ఓఎస్డి సుగుణ తదితరులు పాల్గొన్నారు. ప్రజాసభలో మాట్లాడుతూ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మత్స్యకారుల శ్రేయస్సు కోసం ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ చర్యలను వివరించారు. 50 ఏళ్లు పైబడిన మత్స్యకారులకు ప్రతి నెలా రూ.4,000 పింఛన్ అందజేస్తున్నట్లు, మొంథా తుఫాన్ కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం 50 కేజీల బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే మత్స్యకారులకు 1.70 కోట్లు విలువైన పరికరాలను కేంద్ర ప్రభుత్వం 40 శాతం రాయితీతో అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకర్ గారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

### తూర్పు వీధి గంగారమ్మ సన్నిధిలో

## స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జాతర సందర్భంగా ఏలూరు తూర్పువీధి గంగానమ్మ ఆలయాన్ని దర్శించుకున్న స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.. ఏలూరు తూర్పు వీధిలోని శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర సందర్భంగా రాష్ట్ర స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి , దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏలూరు చాటపర్రు లోని శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరుగుతున్న అమ్మవారి జాతర ఏర్పాట్లు పై ఆలయ కమిటీ నిర్వాహకులతో చర్చించారు.. ఈ నెల 23వ తేదీన అమ్మవారిని భూమ్మీద పాదం మోపటం, అదేవిధంగా 26వ తేదీన అమ్మవారిని మేడల్లో ప్రవేశపెట్టే కార్యక్రమం అత్యంత ఘనంగా జరగబోతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ శతాబ్ద కాలం పైగా చరిత్ర కలిగిన ఏలూరు తూర్పు వీధి శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, అమ్మవారి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు.. ఇటీవల జరిగిన అమ్మవారి ముడుపు కట్టుట కార్యక్రమం కూడా అత్యంత ఘనంగా నిర్వహించడం , అదేవిధంగా శ్రీ మానోత్సవం కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఇదే విధంగా రాబోయే రోజుల్లో కూడా జాతరను అత్యంత ఘనంగా నిర్వహించేలా కమిటీ నిర్వాహకులుపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి కి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి ఏలూరు తూర్పువీధి గంగానమ్మ జాతర కమిటీ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు..

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన రామిశెట్టి



ప్రజా భూమి ప్రతినిధి-ముదినేపల్లి

ముదినేపల్లి గ్రామానికి చెందిన గంధపూడి చిన్ని గృహం కరెంటు షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో ఉన్న వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి. విషయం తెలుసుకున్న ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని.. బాధితులకు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమం లో...రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, జిల్లా అధికార ప్రతినిధి మొత్రు ఏసుబాబు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ,, కలిదిండి మాజీ వైస్ చైర్మన్ బత్తిన కిషోర్, ముదినేపల్లి-1ఎంపీటీసీ సభ్యులు జంపాన కోటయ్య, రాచురి కుమార్, ముదినేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు రామణ నాగరాజు, మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 27వ సారి రక్తదానం చేసిన సిపిఎం నేత కారం భాస్కర్.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

రక్తదానం చేయండి ప్రాణాన్ని కాపాడండి అనే నినాదాన్ని నమ్మిన సిపిఎం నేత కారం భాస్కర్ 27వ సారి రక్తదానం చేసి పలువురి అభినందనలను అందుకున్నారు. జీలుగుమిల్లి మండలం కనకాపురం కు చెందిన కారం భాస్కర్ విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలతో విద్యార్థి నాయకునిగా ఎదిగి, ప్రస్తుతం పోలవరం మండలం సిపిఎం పార్టీ కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో, ప్రాణాపాయంలో ఉన్న రోగులకు రక్తం అవసరం అనగానే ఈ ప్రాంతంలో గుర్తుకు వచ్చే ఒకే ఒక వ్యక్తి కారం భాస్కర్ అని పలువురు ప్రశంసించారు. తాజాగా బుట్టాయగూడెం మండలం గుళ్లపూడికి చెందిన ఒక గిరిజన మహిళకు శుక్రవారం రక్తం అవసరం అనే సమాచారం తెలుసుకున్న భాస్కర్ జంగారెడ్డిగూడెం సన్ రైజ్ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేశారు.

## ఈ నెల 24 న చింతూరు లో జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి సిపిఎం..



ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

ఈ నెల 24 వ తేదీన సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ పిలుపునిచ్చారు,ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం ముందు ఉన్న పాయం సీతక్క స్థూపానికి రంగులు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమర వీరుల వారోత్సవాలు 24 వ తేదీన చింతూరులో జరగనున్న సభకు మండలంలోని ప్రజలు జయప్రదం చేయాలని అమర వీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివి అని అన్నారు.వారి వల్లేనే మన్యంలో వారి త్యాగాల ఫలితమే ఈ ప్రాంతం అభివృద్ధి కి నోచుకోందని అన్నారు,గిరిజన హక్కులు వారి చట్టాల గురించి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడారు అని గుర్తు చేసారు,గతంలో సీపీఎం పార్టీ నుండి గెలిచిన గిరిజన ఎమ్మెల్యే ల వల్లే భద్రాచల నియోజక వర్గం అభివృద్ధి చెందిందని వారి సేవలు చిరస్మరనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు,పాయం సీతారామయ్య,బాబు బొర్రయ్య,మడకం నాగమణి తాళ్లూరి శ్రీనివాసరావు,తెల్లం తమ్మయ్య, మడెం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభివృద్ధి సంక్షేమం చూసి ఓర్వలేక వైసీపీ విమర్శలు



- రాజకీయాల్లో స్థాయిలు ఉండవు విలువలు మాత్రమే
- ప్రభుత్వ భాగస్వామ్యంతోనే పి పి పి అమలు
- వైసిపి తీరుపై మండిపడ్డ కూటమి పార్టీ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

కూటమి ప్రభుత్వంవైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నారంటూ వైఎస్ఆర్సిపి చేస్తున్న ఆరోపణలుపై రామచంద్రపురం కూటమి పార్టీ నాయకులు మరోసారి విరుచుకుపడ్డారు. శుక్రవారం సాయంత్రం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, కాటే సుబ్రహ్మణ్యం, కంచుమర్తి బాబురావు, కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, దంగేటి గౌరీ శంకర్ తదితరులు మీడియాతో మాట్లాడారు. కూటమి పార్టీ నాయకులు కాటే సుబ్రమణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం చూడలేక వైసిపి విమర్శలు చేస్తుందని విమర్శించారు. విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. మెడికల్ కళాశాలలు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ ప్రభుత్వ భాగస్వామ్యంతో నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్య విద్య అందేలా కృషి చేస్తుంటే, వైసీపీ అవగాహన లేకుండా విష ప్రచారం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో 750 సీట్లుకు గాను కేవలం 375 సీట్లు మాత్రమే ఇచ్చారనీ, మిగిలిన సీట్లు అమ్మేసుకున్నారని ఆరోపించారు. బీసీలకు 44 సీట్లు గాను 22 సీట్లు, ఎస్సీలకు 22 సీట్లకు గాను కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కంచుమర్తి బాబురావు మాట్లాడుతూ రాజకీయాలలో కేవలం విలువలు తప్ప స్థాయిలు ఉండవని, కానీ కొంతమంది వైసీపీ నాయకులు విలువలు మరచి కుల రాజకీయాలు చేస్తున్నారని ఏద్దేవా చేశారు. పిపిపి విధానానికి చట్టబద్ధత ఉందని, చట్టబద్ధత లేదని నిరూపించగలరా అంటూ సవాల్ విసిరారు. మంచి మాటలు చెప్పడానికి స్థాయి, పదవులు అవసరం లేదన్నారు. మంత్రి సుభాష్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి కుల రాజకీయాలకు తెర తీయడం హాస్యాస్పదమన్నారు. మంత్రి సుభాష్ ప్రజలచే అత్యధిక మెజార్టీతో ఎన్నుకోబడిన ప్రజానాయకుడని, ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరి కాదన్నారు. పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ మాట్లాడుతూ దేవాలయం లాంటి విద్యాసంస్థల వద్ద రాజకీయాలు వద్దని మాత్రమే తాము చెప్పామని, ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించలేదన్నారు. పి పిపి విధానం ఇప్పుడు కొత్త కాదని, గతం నుంచి ఉందన్నారు. ఎయిర్ పోర్ట్ లు, మెట్రో స్టేషన్లు, జాతీయ రహదారులు కూడా గతం నుంచి ఈ విధానంలో అభివృద్ధి చేస్తున్నారన్నారు. వనుం వీరబ్రహ్మం మాట్లాడుతూ కూటమి అభివృద్ధి, సంక్షేమం పై ప్రశ్నించే అవకాశం లేక ప్రజలకు మేలు జరిగే పబ్లిక్, ప్రైవేట్ పార్ట్నర్షిప్ విధానాలపై మాట్లాడడం సరికాదన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో అన్ని అమలు చేసామన్నారు. దంగేటి గౌరీ శంకర్ మాట్లాడుతూ మిగిలిన రాష్ట్రాల్లో కూడా పి పి పి విధానం అమల్లో ఉందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంశాన్ని సరి చేస్తూ, పేదలకు త్వరితగతిన వైద్య విద్య అందేలా కృషి చేస్తున్న ప్రభుత్వంపై బురద చల్లడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనా రాయణ, కూటమి పార్టీ నాయకులు కవల నానాజీ, కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, టేకు మూడి సత్యనారాయణ, గుబ్బల వెంకట రమణ, కట్ట నాగేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో స్త్రీ శిశు సంక్షేమంపై దృష్టి చారించండి

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ**



ప్రజాభూమి ప్రతినిధి – ప్రత్తిపాడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్త్రీ, శిశు సంక్షేమం వికలాంగులు వృద్ధుల సంక్షేమ కమిటీ సమావేశం వెలగపూడిలో రాష్ట్ర సచివాలయం హాల్ నెంబర్‌వన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కమిటీ చైర్పర్సన్ గౌరు చరితా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కమిటీ సభ్యురాలైన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో పాటు ఇతర ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలిసి సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మహిళలు పిల్లలు వికలాంగులు వృద్ధుల సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలు అమలు చేయవలసిన చర్యలతో పాటుగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ఈ నాలుగు వర్గాల అభివృద్ధి భద్రత సంరక్షణ సామాజిక ప్రగతి కోసం మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన సమస్యలను పరిష్కరించడం ద్వారా లక్ష్యాలు సాధ్యమవుతాయని ఆమె అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ పథకాలు ఆయా వర్గాల వారికి అందుతున్న వివిధ పథకాలపై సమగ్రంగా వివరించారు.

## మత్స్య సహకార సంఘం సభ్యులకు 2,54,000 చెక్కులు పంపిణీ



ప్రజాభూమిప్రతినిధి – రాజమహేంద్రవరం

ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని కోటి లంగాలపేట మత్స్య సహకార సంఘం సభ్యులకు పిఎంఎంఎస్వై పథకం కింద మంజూరైన రూ. 2,54,000 చెక్కును రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గారి చేతుల మీదుగా అందచేయడం జరిగింది. తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 41వడివిజన్ ఇన్చార్జ్ దినేష్ కుమార్, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఒక అబల ఆపరేషన్‌కి ఆపద్బాంధవుడైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజాభూమి ప్రతినిధి – జగ్గంపేట

కాకినాడ జిల్లాజగ్గం పేట నియోజకవర్గం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన మారోజు బుల్లి రాజు భార్య సూర్య కుమారికి కడుపులోని క్లోమగ్రంధిలో రాళ్లు ఉండడంతో శుక్రవారం రాజమండ్రి సాయి హాస్పిటల్ లో ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి అత్యవసరంగా 2 లక్షల రూపాయలు ఎల్ఓసి తీసుకుని విజయవాడ నుంచి సరాసరి తాళ్లూరు చేరుకుని పేషంట్ సూర్యకుమారి ఇంటికి వెళ్లి ఎల్ వో సి అందించారు. ఈ సందర్భంగా పేషంట్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఆపరేషన్ ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాయం అందించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కోరడం ఆయన వెంటనే స్పందించి తిరుపతి నుండి విజయవాడ వచ్చి విజయవాడలో ఎల్వోసీ తీసుకుని తాళ్లూరు వారిం టికి చేరుకుని అందించడం ఆయన పనిచేసే నిబద్ధతకు నిదర్శనమని ఆపరేషన్ చేయించుకోవడానికి ఈ రెండు లక్షలు ఎంతో ఉపయోగపడుతున్నాయని వారు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలచర్ల సత్యనారాయణ, పి వెంకటేశ్వరరావు, కోంద్రు అప్పలరాజు, ముంద్రు వాసు, నూనె అమ్మన్న, పాలచర్ల గోపాలకృష్ణ, తాళ్లూరు గ్రామటిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**పార్టీ కండువా వేసి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.**



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

ఆలమూరు – డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం, ఆలమూరు గ్రామం నుండి శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వాసంశెట్టి సత్యనారాయణ, నక్క రాజు, తాడిబట్టి యేసు, ఆర్ బాలు, ఎస్ మధు, సిహెచ్ రాజు లు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రతిపక్షంలో ఉండి ప్రజల తరపున పోరాడుతున్న వై యస్ జగన్ మోహన్ రెడ్డి, చిర్ల జగ్గిరెడ్డి ల నాయకత్వం నచ్చి పార్టీలో జాయిన్ అయ్యామని వాళ్లు తెలిపారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఈ చేరికతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరుస్తుందని, పార్టీ కార్యకలాపాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. కొత్తగా చేరిన వారికి పార్టీ తరఫున హృదయపూర్వక స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల పరిశుభ్రత లో గ్రీన్ అంబాసిడర్సదే కీలకపాత్ర



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

గ్రీన్ అంబాసిడర్లంతా మరింత చైతన్యవంతంగా పనిచేసి, గ్రామాలను పరిశుభ్రతతో ఉండేలా తయారు చేయాలని, దానికి అవసరమైన వసతులు సమకూర్చు తామని తాళ్లపూడి ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అన్నదేవరపేటలో గ్రామ పంచాయతీలోగ్రామపంచాయతీ కార్యదర్శి డి. ఎస్. సి శ్రీనివాస్ ఆధ్వర్యం లో జరిగిన పచ్చదనం– పరిశుభ్రత గ్రామాలు పై ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రాం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ ఎస్. వేణుగోపాల్ రెడ్డి, ఇంచార్జి ఈ.ఓ.పి. ఆర్డీకె ఎస్. వీరన్న 15 సచివాలయాల గ్రామ కార్యదర్శులు, 15 సచివాలయాల గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్‌గార్డ్స్, ఎం.ఆర్.సి రవి ప్రకాష్ పాల్గొన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ అన్నదేవరపేట గ్రామాన్ని సూపర్ శానిటేషన్ లో భాగంగా గ్రామంలో ఉన్న చెత్త కుప్పలను గుర్తించి వాటిని తొలగించారని, అలాగే గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి మహిళలకు తడి చెత్త మరియు పొడి చెత్త వేరుచేసి గ్రీన్ అంబాసిడర్స్‌కి ఎలా ఇవ్వాలో అవగాహన కల్పించారన్నారు. పరిశుభ్రత, పచ్చదనంపై అవగాహన కల్పించారు. ముందుగా గాంధీజీ, అంబేద్కర్ చిత్ర పటాలకు నివాళులు అర్పించి అంబాసిడర్లకు శిక్షణ ప్రారంభించారు.

## పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇవ్వండి

**పుస్తకాలను ఇష్టంతో చదవడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్న కొత్తపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పి. శ్రీకర్**



ప్రజా భూమి ప్రతినిధి – కొత్తపేట

కొత్తపేట శాఖా గ్రంథాలయం నందు శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ గ్రంథ పాలకురాలు కుంచే సునీత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్డిఓ శ్రీకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.వి, సెల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించి పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తన బాల్యంలో ఎక్కువగా ఆటలకు ప్రాధాన్యత ఇస్తుండేవాడినని, అయితే తన తల్లి ఆటలతో పాటు పుస్తకాలను కూడా చదవాలని సూచిస్తూ బారిష్టర్ పార్వతీశం పుస్తకాన్ని ఇస్తే ఆ పుస్తకాన్ని చదివేవాడినని గుర్తు చేసుకున్నారు. ఆ పుస్తకం ద్వారా ఎన్నో మంచి విషయాలను తెలుసు కున్నానని ఆయన అన్నారు. గ్రంథ పఠనం విద్యార్థుల మనో వికాసానికి దోహదపడుతుందని, కాబట్టి విద్యార్థులంతా చదవడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం చిత్రలేఖనం, వ్యాసరచన, పాటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. అనంతరం గ్రంథ పాలకురాలు సునీత నేతృత్వంలో కొత్తపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎస్. వీరన్న, రోటరీ క్లబ్ జాయింట్ సెక్రెటరీ కూచి మంచి సుధాకర్, రిటైర్డ్ లైబ్రేరియన్ చామకూర నాగేశ్వరరావు తదితరులు ఆర్డీవో శ్రీకర్ ను దుస్సాలువా, పూలమాలల వేసి జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట తహసిల్దారు వై. రాంబాబు, వీఆర్వోలు వీరేంద్ర, వి.సుభాషిణి ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, కె. శ్రీనివాస్, కుసుమ అనూష, లలిత పాల్గొన్నారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజాదర్బార్

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రావులపాలెం – ప్రజా దర్బార్ వేదికగా ప్రజల సమస్యలను తెలుసుకుని, సత్వరమే వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ వినతులను అందజేశారు. తక్షణమే వాటిని పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 312 వినతులు ప్రజల నుంచి అందగా పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించిన బీమనపల్లి పాఠశాల విద్యార్థులు



ప్రజాభూమి ప్రతినిధి – ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో బీమనపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుల శ్రేణి సత్యనారాయణ పీడీలు కామన్ మధుసూదనరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ఇన్చార్జ్ నడింపల్లి పద్మనాభం ఆధ్వర్యంలో ఎస్ఎంసి చైర్మన్ గుర్లింక చిన్న, ఎంపీటీసీ దేశంశెట్టి నాగరత్నకుమారి, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం వెల్ఫేర్ డైరెక్టర్ కంకటాల రామం, బీసీ సెల్ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరరావు గ్రామ పెద్దలు సేలం భాస్కరరావు .పేయ్యల తిరుమలరావు, 84 కేజీల విభా గంలో వాసంశెట్టి మేఘన బంగారు పతకం, 45 కేజీల విభాగంలో కాటంరెడ్డి లక్ష్మి కీర్తన బంగారు పతకం, 54 కేజీల విభాగంలో ధర్నాల అనిల్ బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను గ్రామ పెద్దలు అభినందించి నారు. ఉపాధ్యాయులు కొండల రావు, వేటూరి వెంకటేశ్వరరావు, సుబ్బారావు, కృష్ణ, అనుపమ, నిర్మలాకుమారి. రాజేశ్వరి, అనంతలక్ష్మి,శ్రావణి, జయలక్ష్మి, పాల్గొన్నారు.

## 400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

తాళ్లపూడి పోలీస్ స్టేషన్ పరిధి లో సారా తయారీకి సంబంధించిన సమాచారం అందటం తో తాళ్లపూడి పోలీస్ లు దాడి చేశారు. సూరయ్య పేట మరియు బీమోలు సరిహద్దు ప్రాంతాలలో ఉందనే విశ్వసనీయ సమాచారం మేరకు తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ అద్వర్యంలో పోలీస్ సిబ్బంది దాడిలో 400 లీటర్ల బెల్లపు ఊట ను, బెల్లపు ఊటను నిల్వ చేయడానికి ఉపయోగించే దీపాలను సారా తయారికి వాడే గిన్నెలను ధ్వంసం చేసినట్లు తెలిపారు.



## పిఠాపురంలో ఘనంగా పురోహిత సమారాధన



ప్రజాభూమి ప్రతినిధి – పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో నిత్యం వేదమంత్రోచ్చారణతో బిజీగా ఉండే వేద పండితులు రుత్వికులు కార్తీక మాసం ముగింపు సందర్భంగా స్థానిక బైపాస్ రోడ్ లో ఇంద్రగంటి నారాయణస్వామి యాజులు నివాసములో పురోహిత సమారాధన శుక్రవారం నాడు అత్యంత విశేషంగా జరిగినది ఈ సందర్భంగా పురోహితులందరూ వేదమంత్రోచ్చారణ కావించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ శ్రీ ఇంద్రగంటి నారాయణ సోమయాజులు బ్రహ్మశ్రీ చాడ రామకృష్ణయ్య మరియు బ్రహ్మశ్రీ పొక్కులూరి నారాయణ సోమయాజులు రాజా ఇతర పురోహితులందరూ కూడా పాల్గొని తరించారు.

## ఎర్రవరం గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

- చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్దకు పొడి చెత్త తడి చెత్త సేకరించిన అధికారులు
- ఎంపీడీవో సిహెచ్ రవి వర్మ డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్
- ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి)




ప్రజాభూమి ప్రతినిధి – ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు పంచాయతీ కార్యదర్శి డిప్యూటీ ఎంపీడీఓ రామరాజు వర్మ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కార్యక్రమం లో భాగంగా థీమ్5 క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి) ఏలేశ్వరం మండలాభివృద్ధి అధికారి సి. హెచ్. రవికుమార్ వర్మ ముఖ్య అధితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు క్లాప్ మిత్రాలు వి ఓ లు పలువురు నాయకులు ముందుగా వందేమాతర గీతం ఆలపించారు. అనంతరం మండల వ్యాప్తంగా వచ్చిన గ్రీన్ అంబాసిడర్ లతో గ్రామం లో పలు ప్రాంతాలలో జీరో వేస్ట్ సేకరణ కార్యక్రమం చేపట్టారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద ఎంపీడీఓ సిహెచ్ రవి వర్మ డిప్యూటీ ఎంపీడీఓ రామరాజు వర్మ ఆధ్వర్యంలో పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఏలేశ్వరం వెలుగు కార్యాలయంలో గ్రీన్ అంబాసిడర్ (పారిశుధ్య కార్మికులు)కు శిక్షణా తరగతులను నిర్వహించనున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బస్సా ప్రసాద్ మైరాల కనకారావు గంగిరెడ్ల మణికంఠ బండారు సూరిబాబు పంచాయతీ అభివృద్ధి అధికారులు ఆర్. వీరబాబు వివోలు పారిశుధ్య కార్మికులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభూమి




## యాదవ సంఘానికి శ్రీకారం చుడదాం



ప్రజాభూమిప్రతినిధి – పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోఐక్యత, సేవ, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా, పిఠాపురం పట్టణంలో యాదవ సంఘానికి శ్రీకారం చుట్టేందుకు ముందుకు వెళ్దామని, యాదవ సామాజిక వర్గానికి చెందిన పలువురు ప్రముకులు కొనియాడారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక రాజా రామ్మోహన్ రాయ్ పార్క్ లో సమన్వయ కర్తలు సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా సమన్వయ కర్తలు మాట్లాడుతూ పట్టణంలో యాదవ సంఘానికి శ్రీకారం చుట్టి, యాదవ సామాజిక వర్గానికి సేవాభావంతో ముందుకు వెళ్ళాలనే సంకల్పంతో వచ్చే నెల డిసెంబర్ 14వ తేదీన ఆదివారం పట్టణ యాదవ సంఘం నూతన కమిటీని ఎన్నుకొనుటకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని, సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాదవ సామాజిక వర్గం సమన్వయకర్తలు కౌన్సిలర్ మఠం లోవరాజు, గింజాల రామకృష్ణ, మొల్లి శివ శంకర్ ప్రసాద్, మొల్లి సతీష్, జోగా లోవరాజు, కుండల నాగ సురేష్, మొల్లి కిషోర్, మొల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలో నీటి వసతి కల్పించిన సర్పంచ్



ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం

మండలంలోని చిన్నర్కూర్ పంచాయతీ జిన్నెలగూడెంలో గ్రామంలో గ్రామపంచాయతీ నిధుల నుండి కుంజా సత్యం ఇంటి ముందు చేతి పంపు పెట్టించడం జరిగింది అలాగే సైకం రాజు ఇంటి పక్కన కొత్త బోర్ ద్వారా పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సున్నం అభిరామ్ పంచాయతీ సెక్రెటరీ రోజా గారు,వార్డు మెంబర్ తెల్లం సురేష్ ,టీచర్ తుష్టి. సుబ్బారావు,తుష్టి ఝాన్సీ, కుంజా రాములమ్మ,కట్టం భద్రయ్య,ఇరకం రాముడు, ఇరకం జోగయ్య కూర సింగయ్య కుంజా వీరభద్రం గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రావులపాలెం – రాష్ట్రంలోని అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణతో పాటు సిడిపిఓ ఎ గజలక్ష్మి ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను టీచర్లుగా అప్ గ్రేడ్ చేస్తూ 20 మందికి ప్రభుత్వం ఇచ్చిన నియామక పత్రాలను ఆయన అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మారుస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుని వందలాది కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. అంగన్వాడీ కార్యకర్తల జీతాన్ని రూ. 7,000 నుండి రూ.11,500లకు పెంచడం ద్వారా వారి సేవలకు గౌరవం లభించిందని పేర్కొన్నారు. ఇందుకు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తపేట మండలంలో 10, రావులపాలెం మండలంలో 8, ఆత్రేయపురం మండలంలో 2 మొత్తం 20 మందిని టీచర్లుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. ఇంకా నలుగురు తగిన సమయంలో సర్టిఫికెట్లు అందచేయని కారణంగా వారు అప్ గ్రేడ్ అవ్వలేదని వారిని కూడా వెరిఫికేషన్ అనంతరం అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి జరుగుతోందని, అవసరమైతే ఖాళీగా ఉన్న పాఠశాల భవనాలను గుర్తించి, మరమ్మతులు చేసి అంగన్వాడీ కేంద్రాలుగా ఐసీడీఎస్‌కు అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు ఇప్పటి వరకు చిన్నారులకు చేసిన సేవలకు లభించిన న్యాయమైన గౌరవమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు, గుత్తుల రాంబాబు, కొప్పిశెట్టి ప్రసాద్, సూపర్ వైజర్లు నాగసత్యవేణి, హిమశ్రీ, ఫాతిమా బేగం, పద్మావతి, నాగమణి, అరుంధతి, బేగం, చంద్రకళ, కూటమి నాయకులు అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం సభ్యులకు2,54,000 చెక్కులు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం

ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని కోటిలింగాలపేట మత్స్య సహకార సంఘం సభ్యులకు పిఎంఎంఎస్వై పథకం కింద మంజూరైన రూ. 2,54,000 చెక్కును రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా అందచేయడం జరిగింది. తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ ఇన్చార్జ్ దినేష్ కుమార్, మత్స్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసిన వర్మ

పంజాబీ ప్రతినిధి – పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో శుక్రవారం రాజావారి కోట ఆవరణలో గల తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు మంచి ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎల్ వర్మ మత్స్యకారుల సమక్షంలో నేడు ప్రప్రంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కేకు కట్టింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గానికి వచ్చేసరికి 2014–19 సమయంలో కొత్తపల్లి మండల మత్స్యకారులకు 1150 ఆయిల్ సబ్సిడీ కార్డులు అందజేయడం జరిగినదని, అదే విధంగా మత్స్యకార గ్రామాలలో 85 శాతం రోడ్లు పూర్తీ చేయడం జరిగిందని, 330కోట్ల రూ.లతో హార్బర్ తీసుకురావడం జరిగింది అని అన్నారు. మత్స్యకార గ్రామాల్లో ప్రతి ఇంటికి బాత్ రూమ్స్ నిర్మాణం చేపట్టారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు కె ఎస్సీ జడ్ లో కాలుష్య రహిత కంపెనీల కోసం





ప్రోత్సహించారనీ అన్నారు. ఉప్పాడ, కోనపాపపేట లో గట్టు పూర్తీ చేస్తే భాద్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది అని, మత్స్యకారులకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం అని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వలన మత్స్యకారుల దశ మారిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి.. విడుదల చేశామని, దీనివల్ల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరిందని వివరించారు. ప్రజలందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని వివరిస్తూ.. మత్స్యకార గ్రామాలకు టీడీపీకి అండగా నిలబడ్డాయి. వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం ధ్యేయం. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం' అని వివరించారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశపెట్టింది. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్‌బాక్సులు అదనంగా ఇచ్చామని, మత్స్యకారుల పిల్లలకు ప్రత్యేకంగా 6 రెసిడెన్షియల్ పాఠశాలు ఏర్పాటు చేశారని, మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో కూటమి ప్రభుత్వం చెల్లిస్తున్నాదని, వేటకు వెళ్ళే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేసారు. గత వైసీపీ పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ.300 కోట్లు ఖర్చు పెట్టామనీ మోసపూరిత మాటలు చెప్పింది, ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడ్డారా ? గత 5 ఏళ్ళు కాలుష్య పరిశ్రమలు వైసీపీ వాలు తీసుకువచ్చి వాలు జీవన విధానంపై దెబ్బకొట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరాడ రాజు, కొర్ని రమణ, మేరుగు సూరిబాబు, రాచపల్లి సనపయ్య, కంబాల వెంకటరమణ, చోడిపల్లి ప్రసాద్, మెరుగు భూషణం, సురాడ శ్రీను తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇళ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్.. ఎమ్మెల్సీ సోము వీర్రాజు... కమిషనర్ రాహుల్ మీనా
- – 409 మంది లబ్ధిదారులకు గృహ రుణ మంజూరు పత్రాల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం

పేదలందరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్.. ఎమ్మెల్సీ సోము వీర్రాజు... కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. శుక్రవారం ఆనం కళా కేంద్రం నందు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) – 2.0 కింద 409 మంది లబ్ధిదారులకు రూ. 10.22 కోట్ల విలువైన గృహ రుణ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. నగర కమిషనర్ రాహుల్ మీనా సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ 2.0 పథకంలో భాగంగా 409 మంది లబ్ధిదారులకు గృహ రుణ మంజూరు పత్రాలను అందజేయడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో నగరంలో రూ.15 కోట్ల వ్యయంతో 3,097 ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం అరకొరగా రూ. లక్షా 80 వేలు ఇచ్చేదని.. ఇందులో రూ. లక్షా 50 వేలు కేంద్ర సాయం కాగా, రూ. 30 వేలు నుంచి మ్యాచింగ్ చేసి ఇచ్చేవారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి నుంచి ఇచ్చిన దాఖలాలు లేవని.. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ. 2.50 లక్షల సాయాన్ని అందజేస్తున్నట్లు వివరించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర వాటాగా రూ. లక్ష సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. పునాది స్థాయిలో రూ. 60 వేలు., రూఫ్ లెవెల్ లో రూ. 60 వేలు., స్లాబ్ లెవెల్ లో మరో రూ. 60 వేలు., కంప్లీషన్ స్టేజిలో రూ. 70 వేలు విడుదల చేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు లబ్ధిదారులకు ఉచిత ఇసుక పథకం కింద ఒక్కో ఇంటికి సుమారు 20 టన్నుల ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతిఒక్క హామీని ఈ ప్రభుత్వం నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతోందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరక్టర్ దాసరి ప్రియ సౌజన్య, పీడీ(హౌసింగ్) బుజ్జి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ యానాపు యేసు, అదనపు కమిషనర్ పి.వి.రామ లింగేశ్వర్, ఈఈ(ఇంజనీరింగ్) అలీ, ఈఈ(హౌసింగ్) రాజ్ కుమార్, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సమగ్ర విద్యా విభాగ సిబ్బంది మాస్ క్యాజువల్ లీవ్ కై దరఖాస్తు

### మాస్ క్యాజువల్ లీవ్ దరఖాస్తును మండల విద్యాశాఖాధికారి–1 అందజేసిన సిబ్బంది



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రావులపాలెం – వచ్చే సోమవారం మండలంలో పనిచేస్తున్న సమగ్ర విద్యా విభాగ సిబ్బంది మాస్ క్యాజువల్ లీవ్‌పై వెళ్లనున్నట్లు సమాచారం. తమ సిఆర్ఎంటి (క్లస్టర్ రిసోర్స్ మ్యాపింగ్ ట్రైనింగ్) సంబందించిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సిబ్బంది వెల్లడించారు. ఈ సందర్భంగా, సమగ్ర సిబ్బంది తమ మాస్ క్యాజువల్ లీవ్ దరఖాస్తును మండల విద్యాశాఖాధికారి–1 (ఎంఈఓ–1) వారికి అధికారికంగా అందజేశారు. అందజేసిన దరఖాస్తులో సిఆర్ఎంటి వ్యవస్థలో తలెత్తుతున్న ఇబ్బందులు, పరిష్కారానికి అవసరమైన చర్యలు, అలాగే జిల్లా స్థాయిలో సమగ్ర నివేదిక సమర్పించాలనే అభ్యర్థనలు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా సమగ్ర సిబ్బంది ప్రతినిధులు మాట్లాడుతూ సిఆర్ఎంటి విధానంలో కొనసాగుతున్న సమస్యలు ఉపాధ్యాయులకు, పాఠశాలలకు, అకాడెమిక్ పనితీరుకు ప్రభావం చూపుతున్నాయని, మాసమస్యలను కలెక్టర్ కి సమగ్రంగా వివరించేందుకు మాస్ క్యాజువల్ లీవ్ తప్ప మరే మార్గం లేదని భావించినట్లు తెలిపారు.

## వృద్ధులకు, విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ





ప్రజాభూమి ప్రతినిధి – యు.కొత్తపల్లి

మంగయ్యమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు,విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. శుక్రవారం పాత ఇసుకపల్లి ఎస్సీ పేటలో ఉన్న మండల పరిషత్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు చారిటబుల్ ట్రస్ట్ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సమస్త చైర్మన్ గొర్ల పెద్దిరాజు, సునీత దంపతుల చేతుల మీదుగా 50 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటినుండి విద్యార్థులను ప్రోత్సహించేందుకు వివిధ రూపంలో నగదు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పౌర సేవల మెరుగుదల కీలకం

- ఎంఎల్ఎస్ పాయింట్, రైతు సేవా కేంద్రాల తనిఖీ
- రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణ నాయక్

ప్రజా భూమి ప్రతినిధి – కోరుకొండ



రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణ నాయక్ శుక్రవారం కోరుకొండ గ్రామంలోని ఎంఎల్ఎస్ పాయింట్ను పరిశీలించారు. లబ్ధిదారులకు నిత్యావసర సరుకుల పంపిణీ పారదర్శకంగా జరుగుతున్నదని నిర్ధారించేందుకు స్టాక్ లభ్యత, పంపిణీ విధానాలు, స్టాక్ రిజిస్టర్ ఆధారంగా కేంద్రం మొత్తం నిర్వహణను ఖచ్చితంగా పరిశీలించినట్లు తెలిపారు. తదుపరి గాడల గ్రామంలో ఉన్న లిరైతు సేవా కేంద్రంను సందర్శించి మాయిశ్చర్ మీటర్ పనితీరు, ట్రక్–షీట్ తయారీ విధానాలు, కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు. రైతులకు సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవం తంగా అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి. సుస్వాగతం, ఆర్ఎస్కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల ఆకస్మికతనికి ఐటీడీఏ పీవో



ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం

మండలంలోని ప్రాజెక్ట్ అధికారి పిఓ ఐటిడిఎ చింతూరు వారు ఈ రోజు ఏ జి హెచ్ ఎస్ నరసింగపేట పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు,పర్యటన సందర్భంగా మొత్తం 20 మంది సిబ్బందిలో 15 మంది హాజరు కాగా, 325 మంది విద్యార్థుల్లో 301 మంది హాజరు ఉన్నట్లు ఆయన పరిశీలించారు. పాఠశాల నిర్వహణపై పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించిన రిజిస్టర్లు, తరగతి గదులు, వంటశాల, స్టోర్ రూమ్, టాయిలెట్ బ్లాక్ పారిశుధ్యం సిక్ రూమ్ ను పరిశీలించారు,విద్యార్థులకు ఇవ్వబడుతున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, విద్యా ప్రమాణాలపై వివరాలు తీసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో శుభ్రత, పరిశుభ్ర పారిశుధ్య వాతావరణం, హైజీన్ మరింత మెరుగుపరచాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు, పాఠశాలలో శుద్ధ మంచినీటి (ఆర్ ఓ ప్లాంట్) యంత్రం పనిచేయక పోవడంతో, విద్యార్థులకు మరిగించి త్రాగు నీరు అందించాలని నిర్దేశించారు. సిక్ రూమ్ ను ఎల్లప్పుడూ శుభ్రంగా అవసరమైన సదుపాయాలతో ఉంచాలని సూచించారు. విద్యార్థుల శ్రేయస్సు, శుభ్రత, పోషణ, చదువు ప్రమాణాలు పట్ల అధికారులు ఎల్లప్పుడూ కృషి చేయాలని ప్రాజెక్ట్ అధికారి పివో తెలియచేశారు.

## మత్స్యకారులు అభివృద్ధి చెందాలి



ప్రజాభూమి ప్రతినిధి – యు.కొత్తపల్లి

మత్స్యకారులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా అమీనాబాద్ ఫిషింగ్ హార్బర్ వద్ద మత్స్యశాఖ అధికారులు, జనసేన నాయకులతో పండుగొప్ప చేప పిల్లలను సముద్రంలోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు అన్ని విధాలుగా రాణించాలని అన్నారు. చేప పిల్లలను సముద్రంలోకి విడుదల చేయడం ద్వారా చేప ఉత్పత్తి పెరుగుతుందని దానిద్వారా మత్స్య సంపద వృద్ధి చెందేందుకు తోడ్పడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్, బాపనా దొర, మత్స్యశాఖ అధికారి రామకృష్ణ తదిత అధికారులు నాయకులు పాల్గొన్నారు